# IC – 38

# భీమా మార్కెటింగ్ సంస్థ

# కంపోజిట్

**అంగీకారము**

**ఈ కోర్సు ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐ.ఆర్.డి.ఎ.ఐ.) సూచించిన సవరించిన సిలబస్‌పై ఆధారపడి ఉంటుంది మరియు ఇన్సూరెన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా, ముంబై ద్వారా తయారు చేయబడింది.**

**రచయితలు/ రివ్యూయర్స్ (అక్షర క్రమంలో)**


**డా. ఆర్. కె. దుగ్గల్**

**డా. శశిధరస్ కె. కుట్టి**

**సి ఎ పి.కోటేశ్వరరావు**

**డా. ప్రదీప్ సర్కార్**

**ప్రొ.మాధురీ శర్మ**

**డా. జార్జ్ ఇ. థామస్**

**ప్రొ. అర్చన విజె**



**ఈ కోర్సు వీరి సహాయంతో తెలుగులోకి అనువదించబడినది మరియు సమీక్షించబడినది**

**C-DAC, పూణే.**

**శ్రీమతి ఉషా కళ్యాణి మల్లాది**

**శ్రీ పి. నాగేశ్వరరావు**



भारतीय बीमा संस्थान
INSURANCE INSTITUTE OF INDIA

G- బ్లాక్, ప్లాట్ C-46, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (E) ముంబై - 400 051

# భీమా మార్కెటింగ్ సంస్థ

# కంపోజిట్

# IC – 38

**ప్రచురణ సంవత్సరం – 2023**

అన్ని హక్కులు రిజర్వ్ చేయబడ్డాయి

ఈ కోర్సు మెటీరియల్ ఇన్సూరెన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా (III) యొక్క కాపీరైట్. ఈ కోర్సు ఇన్సూరెన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు అకడమిక్ ఇన్‌పుట్‌లను అందించడానికి రూపొందించబడింది. ఈ కోర్సు మెటీరియల్‌ని ఇన్‌స్టిట్యూట్ యొక్క ముందస్తు సమ్మతి మరియు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, పాక్షికంగా లేదా మొత్తంగా వాణిజ్య ప్రయోజనం కోసం ఉపయోగించకూడదు.

కంటెంట్‌లు అమలులోఉన్న ఉత్తమమైన పద్ధతులపై ఆధారపడి ఉంటాయి. ఇవి చట్టపరమైన లేదా ఇతర వివాదాల విషయంలో వివరణలు లేదా పరిష్కారాలను ఇవ్వడానికి ఉద్దేశించబడలేదు.

ఇది సూచనాత్మక స్టడీ మెటీరియల్ మాత్రమే. పరీక్షలోని ప్రశ్నలు కేవలం ఈ స్టడీ మెటీరియల్ నుండి మాత్రమే వస్తాయని అనుకోవద్దు.

ఈ స్టడీ మెటీరియల్‌కు సంబంధించినది ఏదైనా కమ్యూనికేషన్ కవర్ పేజీలో పేర్కొన్న సబ్జెక్ట్ టైటిల్ మరియు ఏకైక ప్రచురణ సంఖ్యను ప్రస్తావిస్తూ ctd@iii.org.in చిరునామాకు పంపవచ్చు.

ప్రచురించినది: సెక్రటరీ జనరల్, ఇన్సూరెన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా, G- బ్లాక్, ప్లాట్ C-46, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (E) ముంబై – 400 051

# ముందుమాట

ఇన్సూరెన్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియా, (ఇన్స్టిట్యూట్) ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా **(ఐ.ఆర్.డి.ఎ.ఐ.)** సూచించిన సిలబస్ ఆధారంగా బీమా ఏజెంట్ల కోసం ఈ కోర్సు మెటీరియల్‌ని అభివృద్ధి చేసింది. కోర్సు మెటీరియల్‌ను తయారు చేయడంలో ఇండస్ట్రీ నిపుణులు పాల్గొన్నారు.

ఈ కోర్సు లైఫ్, జనరల్ మరియు హెల్త్ ఇన్సూరెన్స్‌కు సంబంధించిన ప్రాథమిక పరిజ్ఞానాన్ని అందిస్తుంది, సంబంధిత వ్యాపార రంగంలోని ఏజెంట్‌లు వారి వృత్తిని సరైన కోణంలో అర్థం చేసుకోవడానికి వీలు కల్పిస్తుంది.

కోర్సు నాలుగు విభాగాలుగా నిర్మితమైంది. ఏజెంట్లు కావాలని కోరుకునే వారికి ప్రత్యేక విభాగాలు అందించబడ్డాయి. (1) అవలోకనం - బీమా ఏజెంట్లు తెలుసుకోవలసిన బీమా సూత్రాలు, చట్టపరమైన సూత్రాలు మరియు రెగ్యులేటరీ విషయాలను కవర్ చేసే ఒక సాధారణ విభాగం. (2) లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్లు, (3) జనరల్ ఇన్సూరెన్స్ ఏజెంట్లు మరియు (4) హెల్త్ ఇన్సూరెన్స్ ఏజెంట్లు కావాలని ఆకాక్షించేవారికి అందించారు.

విద్యార్థులకు పరీక్షపత్రం ఆకృతి మరియు అడిగే ఆబ్జెక్టివ్ ప్రశ్నల రకాల గురించి ఒక అవగాహన ఇవ్వడానికి కోర్సులో మోడల్ ప్రశ్నల ఉదాహరణ చేర్చబడింది. మోడల్ ప్రశ్నలు వారు నేర్చుకున్న వాటిని మెరుగుపరచడంలో కూడా సహాయపడతాయి.

భీమా గతిశీల వాతావరణంలో పనిచేస్తుంది. మార్కెట్‌లో జరిగే మార్పుల విషయంలో ఏజెంట్లు అప్‌డేట్‌గా ఉండాలి. వారు వ్యక్తిగత అధ్యయనం మరియు సంబంధిత బీమా సంస్థలు ఏర్పాటు చేసిన అంతర్గత శిక్షణా కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా జ్ఞానాన్ని పెంపొందించుకోవాలి.

ఈ పనిని ఇన్‌స్టిట్యూట్‌కి అందించినందుకు **ఐ.ఆర్.డి.ఎ.ఐ.**కి ధన్యవాదాలు. మెటీరియల్‌ని అధ్యయనం చేయడానికి ఆసక్తి ఉన్న వారందరికీ బీమా మార్కెటింగ్‌లో విజయం చేకూరాలని ఇన్స్టిట్యూట్ కోరుకుంటోంది.

# విషయ పట్టిక


| అధ్యాయం సం. | పేరు | పేజీ సం. |
|---|---|---|
| **విభాగం** | **అందరికీ సంబంధించిన అధ్యాయాలు** | |
| C-01 | బీమా యొక్క పరిచయం | 2 |
| C-02 | బీమా యొక్క ప్రధాన అంశాలు | 24 |
| C-03 | బీమా యొక్క సూత్రాలు | 36 |
| C-04 | బీమా ఒప్పందాల లక్షణాలు | 52 |
| C-05 | అండర్ రైటింగ్ మరియు రేటింగ్ | 62 |
| C-06 | దావాల ప్రక్రియ | 72 |
| C-07 | డాక్యుమెంటేషన్ | 81 |
| C-08 | వినియోగదారుల సేవ | 92 |
| C-09 | ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగం | 112 |
| C-10 | ఇన్సూరెన్స్ మార్కెటింగ్ సంస్థ కోసం రెగ్యులేటరీ అంశాలు | 123 |
| **విభాగం** | **జీవిత భీమా** | |
| L-01 | జీవిత బీమాలో ఏమి ఇమిడిఉన్నది | 139 |
| L-02 | ఆర్థిక ప్రణాళిక | 147 |
| L-03 | జీవిత బీమా ఉత్పత్తులు: సాంప్రదాయకంగా | 165 |
| L-04 | జీవిత బీమా ఉత్పత్తులు: సాంప్రదాయేతర | 179 |
| L-05 | జీవిత బీమా అనువర్తనాలు | 186 |
| L-06 | జీవిత బీమాలో ధర మరియు మదింపు | 191 |
| L-07 | లైఫ్ ఇన్సూరెన్స్ డాక్యుమెంటేషన్ | 203 |
| L-08 | లైఫ్ ఇన్సూరెన్స్ అండర్‌రైటింగ్ | 223 |
| L-09 | లైఫ్ ఇన్సూరెన్స్ క్లెయిమ్‌లు | 241 |
| **విభాగం** | **ఆరోగ్య భీమా** | |
| H-01 | హెల్త్ ఇన్సూరెన్స్ పరిచయం | 252 |
| H-02 | హెల్త్ ఇన్సూరెన్స్ డాక్యుమెంటేషన్ | 262 |
| H-03 | ఆరోగ్య బీమా ఉత్పత్తులు | 273 |
| H-04 | హెల్త్ ఇన్సూరెన్స్ అండర్ రైటింగ్ | 312 |
| H-05 | ఆరోగ్య బీమా క్లెయిమ్‌లు | 333 |
| **విభాగం** | **జనరల్ ఇన్సూరెన్స్** | |
| G-01 | సాధారణ బీమా డాక్యుమెంటేషన్ | 356 |
| G-02 | అండర్‌రైటింగ్ మరియు రేట్ మేకింగ్ | 378 |
| G-03 | వ్యక్తిగత మరియు రిటైల్ బీమా | 391 |
| G-04 | కమర్షియల్ ఇన్సూరెన్స్ | 405 |
| G-05 | సాధారణ బీమా క్లెయిమ్‌లు | 440 |
| **విభాగం** | **అనుబంధాలు** | |
| A-01 | అనుబంధాలు - నమూనా ప్రతిపాదన ఫారమ్‌లు మరియు క్లెయిమ్‌ల ఫారమ్‌లు | 452 |

# విభాగం

# ఒక అవలోకనం

# అధ్యాయం C-01

# బీమా యొక్క పరిచయం

**అధ్యాయం పరిచయం**

ఈ అధ్యాయం బీమా యొక్క ప్రాథమిక అంశాలను పరిచయం చేస్తుంది, దాని పరిణామం మరియు అది ఎలా పనిచేస్తుందో తెలుసుకోవడం లక్ష్యం. ఊహించని సంఘటనల ఫలితంగా ఉత్పన్నమయ్యే ఆర్థిక నష్టాల నుండి బీమా ఎలా రక్షణ కల్పిస్తుందో మరియు ప్రమాదాలు సంభవించినపుడు సహాయ సాధనంగా ఎలా పనిచేస్తుందో బోధించడానికి ఇది తయారుచేయబడింది.

**అభ్యాస ఫలితాలు**

A. బీమా చరిత్ర మరియు పరిణామం

B. రిస్క్ పూలింగ్ యొక్క సూత్రం

C. రిస్క్ మేనేజమెంట్ పద్ధతులు

D. రిస్క్ నిర్వహణకు ఒక సాధనంగా బీమా

E. బీమాను ఎంచుకునే ముందు పరిగణలోకి తీసుకోవలసినవి

F. ఇన్సూరెన్సుమార్కెటుప్లేయర్లు

G. సమాజంలో బీమా యొక్క పాత్ర

## A. బీమా-చరిత్ర మరియు పరిణామక్రమం

మనం అనిశ్చితి ప్రపంచంలో జీవిస్తున్నాం. వీటి గురించి వింటున్నాము:

- ✓ రైళ్లు ఢీకొనడం
- ✓ మొత్తం పరిసరాలను నాశనం చేస్తున్న వరదలు
- ✓ భవనాలను ధ్వంసం చేస్తున్న భూకంపాలు
- ✓ యువకులు ఊహించని విధంగా మరణిస్తున్నారు

**రేఖాచిత్రం 1:** మన చుట్టూ జరుగుతున్న సంఘటనలు




ఈ సంఘటనలు ప్రజలను ఆందోళనకు మరియు భయానికి ఎందుకు గురి చేస్తాయి?

కారణం చాలా

i. మొదటిది, **ఈ సంఘటనలు అనూహ్యమైనవి.** ఒక సంఘటనను ఊహించి, అంచనా వేయగలిగితే, దానికి సన్నద్ధంగా ఉంటాము.

ii. రెండవది, ఇటువంటి అనూహ్యమైన మరియు అవాంఛనీయ సంఘటనలు తరచుగా **ఆర్థిక నష్టానికి మరియు దుఃఖానికి కారణం అవుతాయి.**

భాగస్వామ్యం మరియు పరస్పర మద్దతు వ్యవస్థను కలిగి ఉండటం ద్వారా ఇలాంటి సంఘటనల ద్వారా ప్రభావితమైన వ్యక్తులకు చుట్టుపక్కల వ్యక్తులు సహాయం చేయవచ్చు. బీమా విధానం వేల సంవత్సరాల నాటిది. ప్రస్తుత బీమా రూపం కేవలం రెండు లేదా మూడు శతాబ్దాల పాతది.

## 1. బీమా చరిత్ర

3000 BC నుండి బీమా ఏదో ఒక రూపంలో ఉంది. అనేక నాగరికతలు, సమాజంలోని కొందరు సభ్యులు అనుభవించిన నష్టాలన్నింటినీ పూలింగ్ మరియు షేరింగ్ అనే విధానాన్ని పాటించారు. ఇందిలో అన్వయించిన కొన్ని మార్గాలను పరిశీలిద్దాం.

## 2. పూర్వకాలం నుండి బీమా - కొన్ని ఉదాహరణలు

| | |
|---|---|
| **బాటమ్రీ లోన్స్** | రవాణాలో సరుకులు పోగొట్టుకున్నా లేదా దొంగిలించబడినా వారి రుణాలను మాఫీ చేయడానికి **బాబిలోన్ వ్యాపారులు** తమ రుణదాతలకు అదనపు డబ్బు చెల్లించేవారు.<br>భరూచ్ మరియు **సూరత్ వ్యాపారులు** కూడా ఇలాంటి విధానాలను కలిగి ఉండేవారు. |
| **దయగల సంఘాలు/ స్నేహపూర్వక సంఘాలు** | 7వ శతాబ్దానికి చెందిన గ్రీకులు, మరణించిన సభ్యుల కుటుంబాన్ని చూసుకోవడానికి మరియు సభ్యుని అంత్యక్రియల ఖర్చులను కూడా ముందుగానే చెల్లించేవారు.<br>ఇంగ్లండ్‌లో కూడా ఇలాంటి పద్ధతులనే అనుసరించేవారు. |
| **రోడెస్** | సముద్రం ద్వారా సరుకులు పంపుతున్న రోడెస్ గ్రీకు వ్యాపారులు, నౌకకు బరువు తగ్గించే విధానం కారణంగా తమ సరుకులను నీళ్ళల్లోకి తోసివేసి పరిస్థితుల నష్టాన్ని పంచుకునేవారు. |
| **చైనీస్ వ్యాపారులు** | పురాతన కాలంలో చైనా వ్యాపారులు తమ వస్తువులను వేర్వేరు నౌకల్లో పంపేవారు, ఒకవేళ కొన్ని పడవలు మునిగిపోయినా వాటి నష్టం పాక్షికంగానే ఉంటుంది. |

## 3. బీమాలో ఆధునిక భావనలు

భారతదేశంలో జీవిత బీమా సూత్రం ఉమ్మడి-కుటుంబ వ్యవస్థలో ప్రతిబింబిస్తుంది. సభ్యుని మరణం నుండి ఉత్పన్నమయ్యే నష్టాలను వివిధ కుటుంబ సభ్యులు పంచుకుంటారు, తద్వారా కుటుంబంలోని ప్రతి సభ్యుడు సురక్షితమైన అనుభూతిని పొందుతారు.

ఆధునిక యుగంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నమై చిన్న కుటుంబాలు ఆవిర్భవించడం, రోజువారీ జీవితంలో ఒత్తిడితో పాటు భద్రత కోసం ప్రత్యామ్నాయ వ్యవస్థలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఏర్పడింది. ఇది ఒక వ్యక్తికి జీవిత బీమా యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తుంది.

i. **లాయిడ్స్:** ఆధునిక వాణిజ్య బీమా యొక్క మూలాలు లండన్‌లోని లాయిడ్స్ కాఫీ హౌస్‌లో ప్రారంభమయ్యాయి, ఇక్కడ వ్యాపారులు సముద్రంలో వివిధ ప్రమాదాల కారణంగా వారు ఎదుర్కొన్న నష్టాలను పంచుకోవడానికి బీమాను అంగీకరించేవారు.

ii. లండన్‌లో 1706లో స్థాపించబడిన పర్ పెక్చువల్ ఎస్యూరెన్స్ **అమికేబుల్ సొసైటీ** ప్రపంచంలోనే మొదటి జీవిత బీమా సంస్థగా పరిగణించబడుతుంది.

## 4. భారతదేశంలో బీమా చరిత్ర

a) **భారతదేశం:** భారతదేశంలో ఆధునిక బీమా దాదాపు 1800 లేదా సుమారు ఆ మధ్య కాలంలో లో విదేశీ బీమా సంస్థలతో ఏజెన్సీలు మెరైన్ ఇన్సూరెన్స్ బీమా మొదలుపెట్టడం ప్రారంభమైంది.

| | |
|---|---|
| **ది ఓరియంటల్ లైఫ్ ఇన్సూరెన్స్ కో. లిమిటెడ్** | భారతదేశంలో ఒక ఇంగ్లీష్ కంపెనీ మొదటి జీవిత బీమా సంస్థగా స్థాపించబడినది. |
| **ట్రిటన్ ఇన్సూరెన్స్ కో. లిమిటెడ్.** | భారతదేశంలో స్థాపించబడిన మొదటి నాన్-లైఫ్ బీమా సంస్థ |
| **బాంబే మ్యూచువల్ ఎష్యురెన్స్ సొసైటీ లిమిటెడ్.** | మొదటి భారతీయ బీమా సంస్థ. ఇది 1870లో ముంబైలో ఏర్పడింది |
| **నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్** | భారతదేశంలోని పురాతన బీమా సంస్థ. ఇది 1906లో స్థాపించబడింది |

శతాబ్దం ప్రారంభంలో స్వదేశీ ఉద్యమం ఫలితంగా అనేక ఇతర భారతీయ సంస్థలు స్థాపించబడ్డాయి.

[1]'జెట్టిసన్/జెట్టిసోనింగ్' అనేది సముద్రంలో ఉన్నప్పుడు ఓడ బరువును తగ్గించడానికి కొంత సరుకును విసిరేయడాన్ని సూచిస్తుంది.

**ముఖ్యమైనది**

a) **బీమా చట్టం 1938** భారతదేశంలో బీమా కంపెనీల ప్రవర్తనను నియంత్రించే మొదటి చట్టం. కాలానుగుణంగా సవరించబడిన ఈ చట్టం అమలులో కొనసాగుతోంది.

b) జీవిత బీమా వ్యాపారం 1 సెప్టెంబర్ 1956న జాతీయం చేయబడింది మరియు **లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్.ఐ.సి.)** ఏర్పాటు చేయబడింది. 1956 నుండి 1999 వరకు, ఎల్ఐసి భారతదేశంలో జీవిత బీమా వ్యాపారం చేయడానికి ప్రత్యేక హక్కులను కలిగి ఉంది.

c) 1972లో, జీవితేతర బీమా (నాన్-లైఫ్) వ్యాపారం కూడా జాతీయం చేయబడింది మరియు **జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (జి.ఐ.సి.)** ఇంకా దాని నాలుగు అనుబంధ సంస్థలు స్థాపించబడ్డాయి.

d) **మల్హోత్రా కమిటీ, 1994లో సమర్పించిన తన నివేదికలో**, పోటీ కోసం మార్కెట్‌ను తెరవాలని సిఫార్సు చేసింది.

e) బీమా నియంత్రణ మరియు అభివృద్ధి చట్టం, 1999 (ఐ.ఆర్.డి.ఎ.ఐ.) ఆమోదంతో బీమా మార్కెట్ 2000లో సరళీకరించబడింది, ఇది ఏప్రిల్ 2000లో చట్టబద్ధమైన నియంత్రణ సంస్థగా ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐ.ఆర్.డి.ఎ.ఐ.) ని కూడా స్థాపించింది.

f) 2021లో ఇన్సూరెన్స్ చట్టం యొక్క సవరణ, విదేశీ పెట్టుబడిదారులు, భారతీయ బీమా కంపెనీలో చెల్లించిన ఈక్విటీ మూలధనంలో 74% వరకు కలిగి ఉండటానికి అనుమతించింది. విదేశీ బీమా సంస్థలు ఇప్పుడు రీఇన్సూరెన్స్ చేయడానికి భారతదేశంలో శాఖలను ఏర్పాటు చేసుకోవచ్చు.

**a. నేటి బీమా పరిశ్రమ (30 సెప్టెంబర్ 2021 నాటికి)**

a) భారతదేశంలో 24 జీవిత బీమా సంస్థలు పనిచేస్తున్నాయి. వీటిలో, లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్.ఐ.సి.) ఆఫ్ ఇండియా ప్రభుత్వ రంగ సంస్థ మరియు మిగిలిన 23 జీవిత బీమా సంస్థలు ప్రైవేట్ రంగంలో ఉన్నాయి.

b) 34 జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలు ఉన్నాయి, వాటిలో 4 - నేషనల్ ఇన్సూరెన్స్ కో. లిమిటెడ్, ది న్యూ ఇండియా అస్యూరెన్స్ కో. లిమిటెడ్, ది ఓరియంటల్ ఇన్సూరెన్స్ కో. లిమిటెడ్ మరియు యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కో. లిమిటెడ్ అన్ని రకాల జనరల్‌లతో వ్యవహరించే పి.ఎస్.యు. కంపెనీలు. 26 ప్రైవేట్ కంపెనీలు జనరల్ ఇన్సూరెన్స్ యొక్క అన్ని లైన్లతో కూడా వ్యవహరిస్తాయి. 6 జనరల్ ఇన్సూరెన్స్ సంస్థలు ఆరోగ్య బీమాలో మాత్రమే వ్యవహరిస్తాయి. 2 ప్రత్యేక బీమా సంస్థలు - అగ్రికల్చరల్ ఇన్సూరెన్స్ కంపెనీ [ఎ.ఐ.సి.] మరియు ఎక్స్‌పోర్ట్ క్రెడిట్ అండ్ గ్యారెంటీస్ కార్పొరేషన్ [ఇ.సి.జి.సి], రెండూ ప్రభుత్వ రంగ సంస్థలుగా ఏర్పాటు చేయబడ్డాయి.

c) ఒక రీఇన్స్యూరెన్స్ కంపెనీ ఉంది - జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా [GIC Re] మరియు 11 విదేశీ రీఇన్స్యూరర్లు ఇవి శాఖా (బ్రాంచ్) కార్యాలయాల ద్వారా పనిచేస్తాయి.

d) భారత ప్రభుత్వం యొక్క తపాలా విభాగం (ఇండియా పోస్ట్ అని పిలుస్తారు), పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ అని పిలువబడే జీవిత బీమా లావాదేవీలు కూడా చేస్తుంది. ఇండియా పోస్ట్ ఇన్సూరెన్స్ రెగ్యులేటర్ పరిధి నుండి మినహాయించబడింది.

**మిమ్మల్ని పరీక్షించుకోండి 1**

కింది వాటిలో భారతదేశంలోని బీమా పరిశ్రమకు నియంత్రణా సంస్థ ఏది?

I. ఇన్సూరెన్స్ అథారిటీ ఆఫ్ ఇండియా

II. ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా

III. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

IV. జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

**బీమా ఎలా పనిచేస్తుంది**

ఆధునిక వాణిజ్యం ఆస్తి యాజమాన్యం సూత్రంపై స్థాపించబడింది. ఆస్తి నష్టం లేదా విధ్వంసం వల్ల విలువను కోల్పోయినప్పుడు, ఆస్తి యజమాని ఆర్థిక నష్టాన్ని చవిచూస్తారు. ఈ నష్టాన్ని అనేక సారూప్య ఆస్తి యజమానుల నుండి చిన్న విరాళాలతో రూపొందించబడిన సాధారణ ఫండ్ నుండి భర్తీ చేయవచ్చు. నష్టాన్ని కలిగించే సంఘటన నుండి రక్షణ చేసే ఈ ప్రక్రియ బీమా అని పిలువబడుతుంది.

ఒక వాణిజ్య ఆస్తికి నష్టం/విధ్వంసం జరగకుండా వ్యక్తి మరణం మరియు వైకల్యం సంభవించిన సమయంలో రిస్కుల పూలింగ్ యొక్క ఈ విధానం భిన్నంగా పనిచేస్తుంది.

**నిర్వచనం**

బీమా అనేది ఇలాంటి అనిశ్చిత సంఘటనలు/పరిస్థితులకు గురైన వారిలో కొంత మంది నష్టాలను పంచుకునే ప్రక్రియగా పరిగణించబడుతుంది.

**రేఖాచిత్రం 2: బీమా ఎలా పనిచేస్తుంది**




అయితే ఇక్కడ కొన్ని ప్రశ్నలకు సమాధానాలు కావాలి.

i. ప్రజలు కష్టపడి సంపాదించిన డబ్బును నష్టపోవడానికి, అంగీకరిస్తారా?

ii. వారి సహకారాలు వాస్తవానికి కావలసిన ప్రయోజనం కోసం ఉపయోగించబడుతున్నాయని వారు ఎలా విశ్వసిస్తారు?

iii. వారు చాలా ఎక్కువ లేదా చాలా తక్కువ చెల్లిస్తున్నారని వారికి ఎలా తెలుస్తుంది?

iv. ఈ నిధుల నిర్వహణ మరియు నష్టపోయిన వారికి చెల్లించే బాధ్యత ఎవరు తీసుకుంటారు?

ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానంగా బామాదారు అనేది వస్తుంది. బీమాదారు ప్రమాదాన్ని అంచనా వేస్తాడు, వ్యక్తిగత విరాళాలను (ప్రీమియం అని పిలుస్తారు) నిర్ణయిస్తాడు మరియు సేకరిస్తాడు, నష్టాలను మరియు ప్రీమియంలను పూల్ చేస్తాడు మరియు నష్టాన్ని చవిచూసిన వారికి చెల్లించడానికి ఏర్పాటు చేస్తాడు. బీమా సంస్థ వ్యక్తులు మరియు సంఘం యొక్క నమ్మకాన్ని కూడా బీమాదారు గెలుచుకోవాలి.

**1. బీమా అనేది విలువకు సంబంధించినది**

a) ముందుగా, ఆర్థిక విలువ కలిగిన ఆస్తి ఉండాలి. ఆస్తి ఇలా ఉండవచ్చు:

i. భౌతిక (ఫిజికల్) (కారు లేదా భవనం వంటివి) లేదా

ii. భౌతికేతర (నాన్-ఫిజికల్) (ఖ్యాతి, గుడ్‌విల్, ఎవరికైనా చెల్లించాల్సిన బాధ్యత వంటివి) లేదా

iii. వ్యక్తిగత (ఒకరి కళ్ళు, అవయవాలు, శరీరం మరియు శారీరక సామర్థ్యాలు వంటివి).

b) ఒక నిర్దిష్ట సంఘటన జరిగితే ఆస్తి దాని విలువను కోల్పోవచ్చు. నష్టపోయే ఈ అవకాశాన్ని రిస్క్ అంటారు. రిస్క్ ఈవెంట్ యొక్క కారణాన్ని ఆపద అంటారు.

c) పూలింగ్ అని పిలువబడే ఒక సూత్రం ఉంది. ఇది వివిధ వ్యక్తుల నుండి (ప్రీమియంలు అని పిలుస్తారు) సేకరించడం. ఈ వ్యక్తులు ఒకే విధమైన ఆస్తులను కలిగి ఉంటారు, ఇవి ఒకే విధమైన నష్టాలకు గురవుతాయి. వారి ఆస్తులను చాలా సందర్భాలలో 'రిస్క్‌లు' అని కూడా సూచిస్తారు.

d) ఈ నిధుల మొత్తాన్ని ఆపద కారణంగా నష్టపోయే కొద్దిమందికి సహాయం చేయడానికి ఉపయోగిస్తారు.

e) నిధులను పూలింగ్ చేయడం మరియు దురదృష్టవంతులైన కొద్దిమందికి పరిహారం చెల్లించడం అనే ప్రక్రియ బీమా సంస్థ (ఇన్సూరెన్స్ కంపెనీ) ద్వారా నిర్వహించబడుతుంది.

f) ఈ పూలింగ్ మెకానిజంలో పాల్గొనాలని కోరుకునే ప్రతి వ్యక్తితో బీమా సంస్థ బీమా కాంట్రాక్ట్ కుదుర్చుకుంటుంది. ఇందులో పాల్గొనే వ్యక్తులను బీమాదారు అంటారు.

## 2. బీమా రిస్క్ భారాన్ని తగ్గిస్తుంది

బీమా రిస్క్ భారం అనేది ఒక నిర్దిష్ట నష్ట పరిస్థితి/సంఘటనకు గురికావడం వల్ల భరించాల్సిన ఖర్చులు, నష్టాలు మరియు వైకల్యాలను సూచిస్తుంది.

**రేఖాచిత్రం 3: ఒకరు మోసే ప్రమాద భారాలు**




ఒకరు మోసుకెళ్ళే రెండు రకాల ప్రమాద భారాలు ఉన్నాయి - **ప్రాథమిక మరియు ద్వితీయ.**

**a) ప్రాథమిక (ప్రైమరీ) రిస్క్ భారం**

ప్రాథమిక (ప్రైమరీ) రిస్క్ భారం లో వాస్తవానికి ప్యూర్ రిస్క్ ఈవెంట్‌ల ఫలితంగా కుటుంబాలు (మరియు వ్యాపార విభాగాలు) నష్టపోతాయి. ఈ నష్టాలు తరచుగా ప్రత్యక్షంగా కనిపిస్తాయి మరియు లెక్కించదగినవి; వీటికి బీమా ద్వారా సులభంగా పరిహారం పొందవచ్చు.

| **ఉదాహరణ** |
|---|

కర్మాగారం అగ్ని ప్రమాదంలో ధ్వంసమైనప్పుడు, దెబ్బతిన్న లేదా ధ్వంసమైన వస్తువుల వాస్తవ విలువను అంచనా వేయవచ్చు మరియు నష్టాన్ని చవిచూసిన ఫ్యాక్టరీ యజమానికి పరిహారం చెల్లించవచ్చు.

అదేవిధంగా, ఒక వ్యక్తి గుండె శస్త్రచికిత్స చేయించుకుంటే, వైద్య ఖర్చు తెలుసు అది పరిహారంగా చెల్లించబడుతుంది. దీనికి తోడు పరోక్షంగా కొన్ని నష్టాలు కూడా రావచ్చు.

| **ఉదాహరణ** |
|---|

అగ్ని ప్రమాదం వ్యాపార కార్యకలాపాలకు అంతరాయం కలిగించవచ్చు మరియు నష్టానికి దారితీయవచ్చు, దానిని కూడా అంచనా వేయవచ్చు మరియు అటువంటి నష్టాన్ని ఎదుర్కొన్న వ్యక్తికి పరిహారం చెల్లించవచ్చు.

పాదచారులను స్కూటర్ ఢీకొట్టిన వ్యక్తి బాధితుడికి కోర్టు నిర్ణయించిన నష్టపరిహారాన్ని చెల్లించవలసి ఉంటుంది.

### b) ద్వితీయ (సెకండరీ) రిస్క్ భారం

అలాంటి సంఘటనలు జరగనప్పటికీ, నష్టం జరగనప్పటికీ, ఆపదకి గురైన ప్రజలు కొంత భారాన్ని మోస్తున్నారు. అంటే, ప్రాథమిక రిస్క్ భారం కాకుండా, ద్వితీయ రిస్క్ భారం కూడా ఉంటుంది.

**ద్వితీయ రిస్క్ భారం** అనేది ఒక వ్యక్తి నష్ట పరిస్థితికి గురికావడం వలన, చెప్పబడిన సంఘటన జరగకపోయినా, భరించాల్సిన ఖర్చులు మరియు ఒత్తిడిని కలిగి ఉంటుంది.

ఈ భారాలలో కొన్నింటిని మనం అర్థం చేసుకుందాం:

i. మొదట భయం మరియు ఆందోళన వల్ల శారీరక మరియు మానసిక ఒత్తిడి ఉంటుంది. ఈ ఒత్తిడి వ్యక్తి యొక్క శ్రేయస్సును ప్రభావితం చేస్తుంది.

ii. రెండవది, నష్టం జరుగుతుందా లేదా అనే విషయం గురించి అనిశ్చితంగా ఉన్నప్పుడు, అటువంటి పరిస్థితిని ఎదుర్కోవడానికి రిజర్వ్ ఫండ్‌ను ఉంచడం వివేకం. ఇటువంటి నిధులు ద్రవ రూపంలో ఉంచబడతాయి వీటికి తక్కువ రాబడిని పొందవచ్చు.

రిస్క్‌ను బీమా తీసుకోవడం వల్ల, మనశ్శాంతిని పొందవచ్చు ఇంకా నిధులకు మరింత ప్రభావవంతంగా పెట్టుబడి పెట్టడం సాధ్యమవుతుంది. ఈ కారణాల వల్ల ఖచ్చితంగా బీమా అవసరం ఉంది.

భారతదేశంలో, అతను/ఆమె వాహనం కలిగి ఉంటే తప్పనిసరిగా థర్డ్ పార్టీ బీమాను కొనుగోలు చేయాలి, ఎందుకంటే పబ్లిక్ రోడ్‌లో నడపాలనుకునే అందరికీ అది తప్పనిసరి. ఒకవేళ అది తప్పనిసరి కానప్పటికీ, కారుకు బీమా చేయడం వివేకం. ఓనర్-డ్రైవర్ కోసం వ్యక్తిగత ప్రమాద కవర్ కలిగి ఉండటం కూడా తప్పనిసరి.

**మిమ్మల్ని పరీక్షించుకోండి 2**

**కింది వాటిలో ఏది ద్వితీయ (సెకండరీ) రిస్క్ భారం?**

I. వ్యాపార అంతరాయ ఖర్చు

II. వస్తువులు దెబ్బతిన్న ధర

III. భవిష్యత్తులో సంభావ్య నష్టాలను తీర్చడానికి ఒక నిబంధనగా డబ్బును పక్కన పెట్టడం

IV. గుండెపోటు కారణంగా ఆసుపత్రిలో చేరే ఖర్చులు

## B. రిస్క్ పూలింగ్ యొక్క సూత్రం

బీమా కంపెనీలు వేర్వేరు సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుంటాయి - పాలసీదారులు, వ్యక్తులు లేదా కార్పొరేట్‌లు కావచ్చు. పాలసీదారులకు వారు చెల్లించే ప్రయోజనాలు ఒప్పంద బాధ్యతలు. బీమా ఒప్పందాలు ఆర్థికంగా రిస్క్‌లను స్వీకరించి, నష్టాలు సంభవించినప్పుడు వాటిని భర్తీ చేయగల సామర్థ్యం కలిగి ఉంటేనే బీమా ఒప్పందాలు అర్థవంతంగా ఉంటాయి.

**పరస్పరం మరియు వైవిధ్యం** ఆర్థిక మార్కెట్లలో ప్రమాదాన్ని తగ్గించడానికి రెండు ముఖ్యమైన మార్గాలు. అవి ప్రాథమికంగా భిన్నమైనవి.

| వైవిధ్యం | పరస్పరం |
|---|---|
| ఇక్కడ నిధులు వివిధ ఆస్తుల మధ్య విస్తరించి ఉన్నాయి (గుడ్లు వేర్వేరు బుట్టల్లో ఉంచబడినట్టు). | పరస్పరం లేదా పూలింగ్ కింద, వివిధ వ్యక్తుల నిధులు కలుపుతారు (అన్ని గుడ్లు ఒక బుట్టలో ఉంచబడతాయి). |
| నిధులు ఒక మూలం నుండి అనేక గమ్యస్థానాలకు ప్రవహిస్తాయి. | అనేక మూలాల నుండి ఒకదానికి నిధులు ప్రవహిస్తాయి. |

**రేఖాచిత్రం 4: పరస్పరం** - పరస్పరం (అనేక మూలాల నుండి ఒకదానికి నిధులు ప్రవహిస్తాయి)




మ్యూచువాలిటీ సూత్రం బీమా ఒప్పందాలకు వాటి శక్తిని మరియు ప్రత్యేకతను ఇస్తుంది. ఒక చిన్న ప్రీమియం చెల్లించడం ద్వారా, బీమా చేయబడిన వ్యక్తి వెంటనే పెద్ద మొత్తంలో నిధులను (కార్పస్) సృష్టిస్తాడు, అది బీమా చేసిన అపాయం కారణంగా ఏర్పడే నష్టం సందర్భంలో అతనికి/ఆమెకు అందుబాటులో ఉంటుంది. ఈ పొటెన్షియల్ కార్పస్ ఆఫ్ మనీ బీమాను ప్రత్యేకంగా చేస్తుంది మరియు అన్ని ఆర్థిక ఉత్పత్తులలో ఎలాంటి ప్రత్యామ్నాయాలు లేకుండా చేస్తుంది.

## C. రిస్క్ నిర్వహణ విధానాలు

అన్ని రకాల ప్రమాద పరిస్థితులకు బీమా సరైన పరిష్కారమా అని కూడా ఎవరైనా అడగవచ్చు. సమాధానం 'కాదు'.

వ్యక్తులు తమ రిస్క్ ను తగ్గించడానికి ప్రయత్నించే పద్ధతుల్లో బీమా ఒకటి. ఇక్కడ వారు ఎదుర్కొనే రిస్క్ లను బీమా కంపెనీకి బదిలీ చేస్తారు. అయితే రిస్క్ లను నియంత్రించడానికి ఇతర పద్ధతులు ఉన్నాయి, అవి క్రింద వివరించబడ్డాయి:

### 1. రిస్క్ తప్పుకోవటం

నష్ట పరిస్థితిని నివారించడం ద్వారా ప్రమాదాన్ని తగ్గించడాన్ని అపాయం ఎగవేత అంటారు. అందువల్ల ఒకరు కార్యకలాపాలు లేదా పరిస్థితులను నివారించడానికి ప్రయత్నించవచ్చు లేదా బహిర్గతం అయ్యే ఆస్తి లేదా వ్యక్తులతో వ్యవహరించడాన్ని నివారించవచ్చు.

| **ఉదాహరణకి** |
|---|

i. తయారీని వేరొకరికి ఒప్పందం చేయడం ద్వారా కొన్ని ఉత్పాదక నష్టాలను నివారించవచ్చు.

ii. ఎవరైనా ప్రమాదానికి గురవుతారనే భయంతో ఇంటి నుండి బయటికి వెళ్లకపోవచ్చు లేదా విదేశాలలో ఉన్నప్పుడు అనారోగ్యానికి గురవుతారనే భయంతో అస్సలు ప్రయాణించకపోవచ్చు.

అపాయం ఎగవేత అనేది ప్రమాదాన్ని నియంత్రించే మార్గంగా పరిగణించబడుతుంది. వ్యక్తులు మరియు సమాజం తమ కార్యకలాపాలు పురోగతి చేయడం కోసం కొన్ని రిస్క్‌లు తీసుకోవాలి.

### 2. రిస్క్ నిలుపుదల

ఒకరు ప్రమాదం యొక్క ప్రభావాన్ని నియంత్రించడానికి ప్రయత్నిస్తారు మరియు ప్రమాదాన్ని మరియు దాని ప్రభావాలను స్వయంగా భరించాలని నిర్ణయించుకుంటారు. దీనినే సెల్ఫ్ ఇన్సూరెన్స్ అంటారు.

| **ఉదాహరణకి** |
|---|

ఒక వ్యాపార సంస్థ ఒక నిర్దిష్ట పరిమితి వరకు చిన్న నష్టాలను భరించగల సామర్థ్యం గురించి అనుభవం ఆధారంగా నిర్ణయించుకుంటుంది.

### 3. రిస్క్ తగ్గింపు మరియు నియంత్రణ

అపాయం ఎగవేత కంటే ఇది మరింత ఆచరణాత్మకమైన విధానం. నష్టం సంభవించే అవకాశాన్ని తగ్గించడానికి మరియు/ లేదా అటువంటి నష్టం సంభవించినట్లయితే దాని ప్రభావం యొక్క తీవ్రతను తగ్గించడానికి చర్యలు తీసుకోవడం అని అర్థం.

| **ముఖ్యమైనది** |
|---|

నష్టం కలిగించే సంఘటనలు సంభవించే అవకాశాన్ని తగ్గించే చర్యలను 'నష్ట నివారణ' అంటారు. నష్టం జరిగితే, నష్టం స్థాయిని తగ్గించే చర్యలను 'నష్టం తగ్గింపు'/ నష్టం కనిష్టీకరణ అంటారు.

అపాయం తగ్గింపు అనేది నష్టాల పరిమాణాలను తగ్గించడం:

a) **వివిధ ఉద్యోగులకు అపాయం నుండి రక్షించబడేందుకు శిక్షణ - ఉదా.** (i) 'ఫైర్ డ్రిల్స్'లో పాల్గొనడం; (ii) కార్లలో సీట్‌బెల్ట్, బైక్ కు హెల్మెట్‌లు ధరించడం.

b) **పర్యావరణ మార్పులు చేయడం – భౌతిక పరిస్థితులను మెరుగుపరచడం వంటివి – ఉదా.** (i) ఫైర్ అలారంలను వ్యవస్థాపించడం; (ii) మలేరియా వ్యాప్తిని తగ్గించడానికి దోమలను చంపడానికి రసాయనాలను చల్లడం.

c) **యంత్రాలు మరియు పరికరాలను ఉపయోగిస్తున్నప్పుడు లేదా ఇతర ప్రమాదకర కార్యకలాపాలలో చేసిన మార్పులు - ఉదా.** (i) నిర్మాణ ప్రదేశాలలో శిరస్త్రాణాలు ధరించడం; (ii) రసాయనాలను నిర్వహించేటప్పుడు చేతి తొడుగులు మరియు ముఖ కవచాలను ధరించడం.

d) **ఆరోగ్యకరమైన జీవనశైలి విధానం - అనారోగ్యం బారిన పడే ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది - ఉదా.** (i) క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం; (ii) క్రమం తప్పకుండా యోగా సాధన.

e) **ఏదైనా ఒక ప్రదేశంలో ఆపద యొక్క ప్రభావాన్ని తగ్గించడానికి, ఆస్తిలోని వివిధ వస్తువులను వేరు చేయడం లేదా వాటిని కేంద్రీకరించడం కంటే వివిధ ప్రదేశాలలో విస్తరించడం - ఉదా.** (i) పెద్ద మొత్తంలో మండే పదార్థాలను వేర్వేరు ప్రదేశాలలో నిల్వ చేయడం; (ii) కర్మాగారాల ప్రమాదకర ప్రాంతాలలో ఫైర్ ప్రూఫ్ తలుపులను అమర్చడం.

**4.** రిస్క్ ఫైనాన్సింగ్

ఇది సంభవించే నష్టాలను తీర్చడానికి నిధుల కేటాయింపును సూచిస్తుంది.

a) **స్వీయ-ఫైనాన్సింగ్ ద్వారా అపాయం నిలుపుదల** అనేది ఏదైనా నష్టం సంభవించినప్పుడు నష్టాలను స్వయంగా భరించడం. సంస్థ తన స్వంత లేదా అరువుగా తీసుకున్న నిధుల ద్వారా దాని స్వంత నష్టాన్ని ఊహించి, ఆర్థిక సహాయం చేస్తుంది, దీనిని స్వీయ-బీమా అంటారు.

b) **పెద్ద సమూహంలో అపాయం నిలుపుదల:** అపాయం మాతృ సంస్థ వంటి పెద్ద సమూహంలో భాగమైతే, నష్టాలకు ఆర్థిక సహాయం చేసే పెద్ద సమూహంలో అపాయం నిలుపుకోవచ్చు. ఇది పరస్పర అంగీకారంతో ఏర్పడిన సమూహం.

c) **అపాయం బదిలీ** అనేది అపాయం నిలుపుదలకి ప్రత్యామ్నాయం. నష్టాల బాధ్యతను మరొక పార్టీకి బదిలీ చేయడం ఇందులో ఉంటుంది.

d) ప్రమాద బదిలీ యొక్క ప్రధాన రూపాలలో బీమా ఒకటి. అనేక ఇతర రూపాల యొక్క అనిశ్చితిని ఎదుర్కొనే బదులు, ప్రజలు బీమాను ఇష్టపడతారు, ఎందుకంటే ఇది నిశ్చయత మరియు మనశ్శాంతిని అందిస్తుంది.

## 5. బీమా vs హామీ

బీమా అనేది చాలా సాధారణ బీమా ఒప్పందాల కోసం ఉపయోగించబడుతుంది, ఇది జరగే సంఘటన నుండి రక్షణను అందిస్తుంది. సంఘటన తర్వాత మాత్రమే నష్టం మొత్తాన్ని అంచనా వేయడం జరుగుతుంది.

హామీ అనేది ఎక్కువ కాలం లేదా మరణం వరకు ఆర్థిక కవరేజీని సూచిస్తుంది. జీవితం విషయంలో, మరణం (నష్టం కలిగించే సంఘటన) జరగడం ఖాయం. సమయం అనిశ్చితంగా ఉంటుంది. ఒక వ్యక్తి మరణించినప్పుడు కలిగే ఆర్థిక నష్టాన్ని అంచనా వేయడం సాధ్యం కాదు. చెల్లించాల్సిన నష్టం మొత్తాన్ని ముందుగా నిర్ణయించాలి. అందుకే ప్రజలు జీవిత బీమా విషయంలో 'అష్యూరెన్స్' అనే పదాన్ని ఉపయోగిస్తారు.

**ఇటువంటి సూక్ష్మ సాంకేతిక వ్యత్యాసాలు ఉన్నప్పటికీ, భారతదేశంతో సహా చాలా మార్కెట్‌లలో 'ఇన్సూరెన్స్' మరియు 'అష్యూరెన్స్' అనే పదాలను పరస్పరం మార్చుకుంటారు.**

**[భారతదేశంలో అతిపెద్ద సాధారణ బీమా సంస్థ పేరు - న్యూ ఇండియా అస్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్.**

**భారతదేశంలోని ఏ లైఫ్ కంపెనీ తన పేరులో 'అష్యూరెన్స్' అనే పదాన్ని ఉపయోగించడం లేదు!]**

**రేఖాచిత్రం 5: బీమా చేసిన వ్యక్తికి బీమా ఎలా పరిహారం ఇస్తుంది**



ఒక వ్యక్తి మోటార్ ఇన్సూరెన్స్ తీసుకున్నాడు

↓



ఒక వ్యక్తికి ప్రమాదం జరిగింది

↓




ఒక వ్యక్తి క్లైమ్ చేస్తాడు

↓



ఇన్సూరెన్స్ కంపెనీ ఆ వ్యక్తికి నష్టపరిహారం ఇస్తుంది

**మిమ్మల్ని పరీక్షించుకోండి 3**

కింది వాటిలో ఏది స్క్ బదిలీ పద్ధతి?

**I.** బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్

**II.** బీమా

**III.** ఈక్విటీ షేర్లు

**IV.** రియల్ ఎస్టేట్

---

## D. అపాయం ని ఎదుర్కొనేందుకు ఒక సాధనంగా బీమా

**'అపాయం' అనే పదం వాస్తవానికి సంభవించే నష్టాన్ని సూచిస్తుంది. ఇది ఊహించిన నష్టమే. ఈ ఊహించిన నష్టం యొక్క రూపం రెండు రకాలుగా ఉంటుంది:**

i. **ప్రమాదానికి బీమా చేయబడే సంభావ్యత నష్టానికి దారి తీస్తుంది**

ii. **తీవ్రత (ప్రభావం) వల్ల సంభవించే నష్టం మొత్తం.**

**సంభావ్యత మరియు తీవ్రత** (నష్టం మొత్తం) రెండింటిలోనూ అపాయం యొక్క ధర ప్రత్యక్ష నిష్పత్తిలో పెరుగుతుంది. ఇది వివిధ మార్గాల్లో పని చేస్తుంది - (ఎ) నష్టం మొత్తం చాలా ఎక్కువగా ఉంటే సంభవించే సంభావ్యత తక్కువగా ఉంటే, అటువంటి సందర్భాలు చాలా తక్కువగా ఉండవచ్చు కాబట్టి ప్రమాదం యొక్క నష్టం తక్కువగా ఉంటుంది. (బి) నష్టం మొత్తం తక్కువగా ఉన్నప్పటికీ, అది సంభవించే సంభావ్యత చాలా ఎక్కువగా ఉంటే, ప్రమాదం యొక్క నష్టం ఎక్కువగా ఉంటుంది, ఎందుకంటే అలాంటి అనేక సంఘటనలు ఉంటాయి. ఒకరి రిస్క్‌ని నిర్వహించడానికి బీమాను ఒక శక్తివంతమైన సాధనంగా చూడవచ్చు. బీమా చేయబడిన నష్టం కారణంగా ఒకరి ఆస్తులు/సంపదను కోల్పోయే ఆర్థిక ప్రభావం నుండి ఇది రక్షిస్తుంది.

**రేఖాచిత్రం 6: బీమాను ఎంచుకునే ముందు పరిగణనలోకి వచ్చే అంశాలు**




## E. బీమాను ఎంచుకునే ముందు పరిగణలోకి తీసుకోవలసినవి

బీమా చేయాలా వద్దా అని నిర్ణయించుకునేటప్పుడు, రిస్క్ బదిలీకి అయ్యే ఖర్చును, బీమా ప్రీమియంను స్వయంగా భరిస్తే అయ్యే ఖర్చును అంచనా వేయాలి. నష్ట ప్రభావం చాలా ఎక్కువగా ఉండే చోట బీమా చాలా అవసరం, కాని సంభావ్యత (ప్రాబబులిటీ) ఉదా. (i) భూకంపం వచ్చే అవకాశం; (ii) ఓడ మునిగిపోయే అవకాశం. అందుకనే వీటికి ప్రీమియంలు చాలా తక్కువ

a) **తక్కువదానికి ఎక్కువ రిస్క్ చేయకూడదు:** రిస్క్‌ను బదిలీ చేయడానికి అయ్యే ఖర్చు మరియు పొందిన విలువ మధ్య సహేతుకమైన సంబంధం ఉండాలి.

సాధారణ బాల్ పెన్‌కు బీమా చేయడం సమంజసమేనా?

b) **మీరు కోల్పోగలిగిన దానికన్నా ఎక్కువ రిస్క్ తీసుకోకూడదు:** ఒక సంఘటన ఫలితంగా సంభవించే నష్టం దివాలా తీయడానికి తగినంత పెద్దది అయితే, నష్టాన్ని నిలుపుకోవడం సరైనది కాదు.

ఒక పెద్ద చమురు శుద్ధి కర్మాగారం ధ్వంసమైతే, యజమానులు నష్టాన్ని భరించలేరు.

c) **రిస్క్ వల్ల సంభవించడానికి అవకాశం ఉన్న ఫలితాలను జాగ్రత్తగా పరిగణించండి:** నష్టం సంభవించే సంభావ్యత తక్కువగా ఉన్నప్పటికీ, నష్ట తీవ్రత ప్రభావం ఎక్కువగా ఉన్న ఆస్తులకు బీమా చేయడం ఉత్తమం.

అంతరిక్ష ఉపగ్రహాన్ని కోల్పోవడం చాలా ఖర్చుతో కూడుకున్నది కాబట్టి దానికి బీమా చేయవలసి ఉంటుంది.

**మిమ్మల్ని పరీక్షించుకోండి 4**

కింది వాటిలో దేనికి బీమా అవసరం?

I. కుటుంబం యొక్క ఏకైక సంపాదకుని అకాల మరణం

II. ఒక వ్యక్తి తన వాలెట్‌ను పోగొట్టుకోవచ్చు

III. స్టాక్ ధరలు భారీగా తగ్గవచ్చు

IV. సహజమైన వాడుక కారణంగా ఇల్లు విలువను కోల్పోవచ్చు

## F. ఇన్సూరెన్స్ మార్కెట్ ప్లేయర్స్

బీమా పరిశ్రమలో బీమా సంస్థలు ప్రధాన పాత్రధారులు. బీమాదారులతో పాటు, ఇందులో భాగమైన బహుళ పార్టీలు కూడా ఉన్నాయి. ఇన్సూరెన్స్ రెగ్యులేటర్ ఉంది, ఇది మొత్తం మార్కెట్‌ను నియంత్రిస్తుంది.

ఏజెంట్లు, బ్రోకర్లు, బ్యాంకులు బీమా మార్కెటింగ్ సంస్థలు మరియు పాయింట్ ఆఫ్ సేల్స్ పర్సన్‌ల వంటి మధ్యవర్తులు బీమా చేసిన వారి అవసరాలను తెలుసుకునేందుకు, వారి అవసరాలను కవర్ చేయడానికి అందుబాటులో ఉన్న పాలసీల గురించి సమాచారాన్ని అందజేసే రంగంలో ఉన్నారు.

సర్వేయర్‌లు అనుబంధ పనిని అంచనా వేస్తారు. థర్డ్ పార్టీ అడ్మినిస్ట్రేటర్లు హెల్త్ అండ్ ట్రావెల్ ఇన్సూరెన్స్ క్లెయిమ్‌లతో వ్యవహరిస్తారు. అందరి మధ్యవర్తులకు కస్టమర్ పట్ల బాధ్యత ఉంటుందని నిబంధనలు తెలుపుతున్నాయి.

ఏజెంట్లు, బీమా సంస్థ మరియు బీమా చేసిన వారి మధ్య మధ్యవర్తులుగా ఉండటం వలన, బీమాదారుడు (ఇన్సూరర్) కు రిస్క్ గురించిన మొత్తం సమాచారం అందజేసే బాధ్యతను కలిగి ఉంటారు.

**ముఖ్యమైనది**

**ప్రాస్పెక్ట్ (కస్టమర్) పట్ల బీమా ఏజెంట్/మధ్యవర్తి విధి.**

ఐ.ఆర్.డి.ఎ.ఐ. నిబంధనల ప్రకారం మధ్యవర్తులకు కస్టమర్ పట్ల కొన్ని బాధ్యతలు ఉంటాయి. ఇన్సూరర్ పట్ల కూడా మధ్యవర్తికి బాధ్యత ఉంటుంది.

బీమాదారు లేదా అతని ఏజెంట్ లేదా బీమా మధ్యవర్తి సలహాపై ఆధారపడి ఉంటే, అటువంటి వ్యక్తి తప్పనిసరిగా న్యాయమైన పద్ధతిలో సలహా ఇవ్వాలని నియంత్రణ పేర్కొంది. "ఒక బీమాదారుడు లేదా దాని ఏజెంట్ లేదా ఇతర మధ్యవర్తి ప్రతిపాదిత బీమాకు సంబంధించిన సమాచారాన్ని అతని లేదా ఆమె ఆసక్తికి సంబంధించిన ఉత్తమమైన  నిర్ణయం తీసుకునే అవకాశాన్ని కల్పించాలి" అని కూడా ఇది చెబుతోంది.

ప్రతిపాదన మరియు ఇతర సంబంధిత పత్రాలను వినియోగదారులు పూరించలేకపోతే, బీమాదారు వినియోగదారు నుండి ప్రతిపాదన ఫారమ్ చివరిలో ఫారమ్ మరియు డాక్యుమెంట్‌ల విషయాలు అతనికి/ఆమెకి పూర్తిగా వివరించబడిందని మరియు అతను ప్రాముఖ్యతను పూర్తిగా అర్థం చేసుకున్నట్లు ప్రతిపాదిత ఒప్పందం యొక్క సర్టిఫికేట్ లో పొందుపరచవచ్చు.

వినియోగదారుడు బీమా సంస్థకు ప్రీమియం ముందుగా చెల్లించినప్పుడికీ, బీమా సంస్థ రశీదును జారీ చేయవలసి ఉంటుంది.

---

## G. సమాజంలో బీమా పాత్ర

దేశ ఆర్థికాభివృద్ధిలో బీమా కంపెనీలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. వారిచే దేశ సంపద సంరక్షించబడుతుందని నిర్ధారించారు. అవి సహకరిస్తున్న విధానాల్లో కొన్ని క్రింద ఇవ్వబడ్డాయి.

**a)** పరస్పరం సహాయం అనే సూత్రంపై బీమా స్థాపించబడింది, దీనిలో ఆర్థికంగా నష్టపోయే దురదృష్టవంతులైన సభ్యులకు మద్దతుగా సంఘం యొక్క సామూహిక శక్తి కలిసి ఉంటుంది. బీమాకు ప్రత్యామ్నాయాలు లేవు.

**b)** బీమా కంపెనీలు తక్కువ మొత్తంలో ప్రీమియంను సేకరించి, వాటిని భారీ నిధులుగా పూల్ చేస్తాయి. ఈ నిధులు పాలసీదారుల ప్రయోజనాల కోసం మరియు సంఘం ప్రయోజనం కోసం ఉంచబడతాయి మరియు పెట్టుబడి పెట్టబడతాయి. వారు స్పెక్యులేటివ్ వెంచర్లలో అనవసరంగా పెట్టుబడి పెట్టరు.

c) ప్రమాదాలు లేదా అనుకోని సంఘటనల వల్ల కలిగే నష్టాల నుండి అనేక మంది బీమా చేయించుకున్న వ్యక్తులకు మరియు సంస్థలకు రక్షణ ప్రయోజనాన్ని బీమా అందిస్తుంది. ఇది మూలధనాన్ని సంరక్షిస్తుంది ఇంకా వ్యాపార మరియు పరిశ్రమల అభివృద్ధికి తోడ్పడుతుంది, ఇది దేశ వృద్ధికి సహాయపడుతుంది.

d) బీమా వాణిజ్య మరియు పారిశ్రామిక అభివృద్ధికి దారితీసే మూలధన పెట్టుబడిని అనుమతిస్తుంది. ఇది వ్యవస్థాపకతతో సంబంధం ఉన్న భయం, ఆందోళనను తొలగించడంలో కూడా సహాయపడుతుంది.

e) నష్టసమయంలో సహాయకంగా ఉండడానికి బీమా చేయకపోతే చాలా బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థలు ఆస్తిపై రుణాలను ముందస్తుగా ఇవ్వవు. వారిలో చాలామంది పాలసీని కొలేటరల్ సెక్యూరిటీగా కేటాయించాలని పట్టుబడతాయి.

f) పెద్ద సంక్లిష్ట నష్టాలను అంగీకరించే ముందు, జనరల్ ఇన్సూరెన్స్ సంస్థలు అర్హత కలిగిన ఇంజనీర్లు/ఇతర నిపుణుల ద్వారా ఆస్తిని తనిఖీ చేయడానికి ఏర్పాటు చేస్తారు. వారు రిస్క్ ను అంచనా వేస్తారు మరియు రిస్క్ ని తగ్గించడానికి మరియు రేటింగ్‌లో సహాయం చేయడానికి రిస్క్ మేనేజ్‌మెంట్ చర్యలను సూచిస్తారు.

g) వాణిజ్యం, షిప్పింగ్ మరియు బ్యాంకింగ్ వంటి సేవలతో దేశానికి బీమాసంస్థ విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జిస్తుంది.

h) బీమాదారులు అగ్ని నష్టం నివారణ, సరుకురవాణా నష్ట నివారణ, పారిశ్రామిక భద్రత మరియు రహదారి భద్రతలో నిమగ్నమైన సంస్థలతో అనుబంధించబడ్డాయి.

i) బీమా అందించే రక్షణతో వ్యాపారవేత్తలు కొత్త లేదా సాపేక్షంగా తెలియని రంగాల్లో పెట్టుబడి పెట్టే విశ్వాసాన్ని పొందుతారు.

**సమాచారం**

**బీమా మరియు సామాజిక భద్రత**

a) సామాజిక భద్రత రాష్ట్ర బాధ్యత. రాష్ట్ర సామాజిక భద్రతా పథకాలు సామాజిక భద్రత సాధనంగా నిర్బంధ లేదా స్వచ్ఛంద బీమాను ఉపయోగించడాన్ని కలిగి ఉంటాయి. ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్ యాక్ట్, 1948, బీమా పరిధిలోకి వచ్చే పారిశ్రామిక ఉద్యోగులు మరియు వారి కుటుంబాలకు అనారోగ్యం,

అంగవైకల్యం, ప్రసూతి మరియు మరణాల ఖర్చుల కోసం **ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్** చెల్లింపులని అందిస్తుంది.

b) ప్రభుత్వం స్పాన్సర్ చేసే సామాజిక భద్రతా పథకాలలో బీమా సంస్థలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి

1. పీఎమ్ జెజెబివై (**PMJJBY**) –ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన
2. పీఎమ్ఎస్ బివై (**PMSBY**) - ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన
3. పీఎమ్ఎఫ్ బివై (**PMFBY**)- ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన
4. పీఎమ్ జెఎవై (**PMJAY**) - ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన (ఆయుష్మాన్ భారత్)
5. పీఎమ్ వివివై (**PMVVY**) - ప్రధాన మంత్రి వయ వందన యోజన – ఒక పెన్షన్ ప్లాన్
6. ఎపీవై (**APY**) - అటల్ పెన్షన్ యోజన

ఇవి మరియు ఇతర ప్రభుత్వ పథకాలు భారతీయ సమాజానికి ప్రయోజనం చేకూరుస్తున్నాయి.

c) ప్రభుత్వ పథకాలకు మద్దతివ్వడంతో పాటు, సామాజిక భద్రతను అందించే అంతిమ లక్ష్యాన్ని కలిగి ఉండే వాణిజ్య ప్రాతిపదికన బీమా పరిశ్రమ ఇన్సూరెన్స్ కవర్ ను అందిస్తుంది. **గ్రామీణ బీమా పథకాలు,** వాణిజ్య ప్రాతిపదికన నిర్వహించబడతాయి, ఇవి గ్రామీణ కుటుంబాలకు సామాజిక భద్రతను అందించడానికి రూపొందించబడ్డాయి.

**మిమ్మల్ని పరీక్షించుకోండి 5**

కింది వాటిలో ఏ బీమా పథకాలను భారత ప్రభుత్వం స్పాన్సర్ చేస్తుంది?

I. పీఎమ్ జన్ ఆరోగ్య యోజన - ఆయుష్మాన్ భారత్

II. పీఎమ్ ఫసల్ బీమా యోజన

III. పీఎమ్ సురక్ష బీమా యోజన

IV. పైన ఉన్నవన్నీ

**సారాంశం**

- బీమా అనేది రిస్క్ పూలింగ్ ద్వారా రిస్క్ బదిలీ.
- ఈరోజు ఆచరణలో ఉన్న వాణిజ్య బీమా వ్యాపారం లండన్‌లోని లాయిడ్స్ కాఫీ హౌస్‌లో ప్రారంభమైంది.

- బీమా ఏర్పాటు కింది వాటిని కలిగి ఉంటుంది:
    - ✓ ఆస్తి,
    - ✓ ఆపద,
    - ✓ ప్రమాదం,
    - ✓ ఒప్పందం,
    - ✓ బీమాదారు మరియు
    - ✓ బీమా చేయబడింది
- ఒకే విధమైన ఆస్తులను కలిగి ఉన్న వ్యక్తులు, సారూప్య నష్టాలకు గురైనప్పుడు, సాధారణ నిధుల సమూహానికి విరాళాలు ఇచ్చినప్పుడు దానిని పూలింగ్ అంటారు.
- బీమా కాకుండా, ఇతర ప్రమాద నిర్వహణ పద్ధతులు:
    - ✓ ప్రమాద నివారణ,
    - ✓ ప్రమాద నియంత్రణ,
    - ✓ అపాయం నిలుపుదల,
    - ✓ అపాయానికి ఫైనాన్సింగ్ మరియు
    - ✓ అపాయం బదిలీ
- బీమా యొక్క నియమాలు:
    - ✓ ఒకటి కంటే ఎక్కువ నష్టపోయే ప్రమాదం లేదు,
    - ✓ ప్రమాదం యొక్క సంభావ్య ఫలితాలను జాగ్రత్తగా పరిగణించండి మరియు
    - ✓ చిన్న దానికి ఎక్కువ రిస్క్ చేయకండి

**కీలక నిబంధనలు**

1. ప్రమాదం
2. పూలింగ్
3. ఆస్తి
4. రిస్క్ భారం
5. రిస్క్ తప్పించుకోవడం

6. రిస్క్ నియంత్రణ

7. రిస్క్ నిలుపుదల

8. రిస్క్ ఫైనాన్సింగ్

9. రిస్క్ బదిలీ

**మిమ్మల్ని మీరు పరీక్షించుకోవడానికి సమాధానాలు**

**సమాధానం 1** - సరైన ఎంపిక II.

**సమాధానం 2** - సరైన ఎంపిక III.

**సమాధానం 3** - సరైన ఎంపిక II.

**సమాధానం 4** - సరైన ఎంపిక I.

**సమాధానం 5** - సరైన ఎంపిక IV.

# అధ్యాయం C-02

# బీమా యొక్క ప్రధాన అంశాలు

**అధ్యాయం పరిచయం**

ఈ అధ్యాయంలో, బీమా యొక్క వివిధ కీలక అంశాలు మరియు సూత్రాల గురించి మనం తెలుసుకుందాం.

**అభ్యాస ఫలితాలు**

A. ***బీమా అంశాలు***

B. *ఆస్తులు మరియు అపాయం (రిస్క్)*

C. *విపత్తు మరియు ఆపద*

D. *అపాయం (రిస్క్) పూలింగ్*

ఈ అధ్యాయాన్ని అధ్యయనం చేసిన తర్వాత, వీటిని చేయగలరు:

1. ఆస్తులను అర్థం చేసుకోవడం
2. ప్రమాదం, ఆపదలు మరియు విపత్తులను అర్థం చేసుకోవడం
3. అపాయం (రిస్క్) మేనేజ్‌మెంట్‌ను మెచ్చుకోవడం
4. బీమాలో రిస్క్ పూలింగ్‌ను అర్థం చేసుకోవడం.

## A. బీమా అంశాలు

బీమా ప్రక్రియలో నాలుగు అంశాలు ఉంటాయని మనం చూశాం

- ✓ ఆస్తి
- ✓ అపాయం (రిస్క్)
- ✓ అపాయం (రిస్క్) పూలింగ్

ఇప్పుడు బీమా ప్రక్రియలోని వివిధ అంశాలను కొంత వివరంగా చూద్దాం.

### 1. ఆస్తి

**నిర్వచనం**

ఆస్తిని 'కొన్ని ప్రయోజనాలను అందించే మరియు దాని యజమాని దృష్టిలో ఆర్థిక విలువ కలిగిన ఏదైనా' అని నిర్వచించవచ్చు.

---

ఆస్తి తప్పనిసరిగా కింది లక్షణాలను కలిగి ఉండాలి:

- **ఆర్థిక విలువ:** ఒక ఆస్తి తప్పనిసరిగా ఆర్థిక విలువను కలిగి ఉండాలి. విలువ రెండు విధాలుగా ఏర్పడవచ్చు.

a) **ఆదాయ సృష్టి:** ఆస్తులు ఉత్పాదకత కలిగి ఉండవచ్చు మరియు ఆదాయాన్ని సృష్టించవచ్చు.

**ఉదాహరణ**

బిస్కెట్లు తయారు చేయడానికి ఉపయోగించే యంత్రం లేదా పాలు ఇచ్చే ఆవు రెండూ వాటి యజమానికి ఆదాయాన్ని అందిస్తాయి. అలాగే సమర్థవంతమైన కార్యకర్త సంస్థకు ఆస్తి.

b) **అవసరాలను అందించడం:** ఒక ఆస్తి కొన్ని అవసరాల సమూహాన్ని సంతృప్తి పరచడం ద్వారా కూడా విలువను జోడించవచ్చు.

**ఉదాహరణ**

రిఫ్రిజిరేటర్ ఆహారాన్ని చల్లబరుస్తుంది మరియు సంరక్షిస్తుంది, మరియు కారు రవాణాలో సౌకర్యాన్ని అందిస్తుంది, అదేవిధంగా అనారోగ్యం లేని శరీరం తనకు మరియు కుటుంబానికి కూడా రక్షణని అందిస్తుంది.

---

- **కొరత మరియు యాజమాన్యం**

గాలి మరియు సూర్యకాంతి గురించి ఏమిటి? అవి ఆస్తులు కాదా? – **సమాధానం** '**కాదు**'.

కొన్ని వస్తువులు గాలి మరియు సూర్యకాంతి వలె విలువైనవి. అవి లేకుండా మనం జీవించలేం. అయినప్పటికీ ఆర్థిక కోణంలో అవి ఆస్తులుగా పరిగణించబడవు.

దీనికి రెండు కారణాలు ఉన్నాయి:

- ✓ వాటి సరఫరా సమృద్ధిగా ఉంది మరియు కొరత లేదు.
- ✓ అవి ఏ ఒక్క వ్యక్తికి చెందినవి కావు, అందరికీ ఉచితంగా అందుబాటులో ఉంటాయి.

ఒక ఆస్థి అర్హత సాధించడానికి రెండు షరతులను తప్పనిసరిగా పాటించాలని ఇది సూచిస్తుంది - దాని కొరత మరియు ఎవరైనా దానిపై యాజమాన్యం లేదా స్వాధీనత కలిగి ఉండాలి.

- **ఆస్తుల బీమా**

బీమా అనేది ఊహించని సంఘటనల నుండి ఉత్పన్నమయ్యే ఆర్థిక నష్టాల నుండి మాత్రమే రక్షణను అందిస్తుంది మరియు కాలక్రమేణా వినియోగం వల్ల ఆస్తులకు సహజమైన అరుగుదలకు ఇది అందించదు.

నష్టం నుండి ఆస్తిని బీమా రక్షించలేదని మనం గమనించాలి. బీమా చేసినా చేయకపోయినా భూకంపం ఇల్లుని నాశనం చేస్తుంది. బీమాకంపెనీ ఈ నష్టం యొక్క ఆర్థిక ప్రభావాన్ని తగ్గిస్తుంది.

ఒప్పందాన్ని ఉల్లంఘించిన సందర్భంలో కూడా నష్టాలు సంభవించవచ్చు.

| ఉదాహరణకి |
|---|

ఒక ఎగుమతిదారు రెండవ వైపున ఉన్న దిగుమతిదారుడు వస్తువులను అంగీకరించకుండా నిరాకరించినా లేదా చెల్లింపులను పెద్ద మొత్తంలో ఆపేసినా ఎగుమతిదారు సర్వం కోల్పోతాడు.

- **జీవిత బీమా**

మన జీవితాల సంగతేంటి? మన జీవితాలు మరియు మన ప్రియమైన వారి జీవితాలంత విలువైనవి ఏవీ లేవు. ప్రమాదానికి గురైనప్పుడు లేదా అనారోగ్యానికి గురైనప్పుడు మన జీవితాలు తీవ్రంగా ప్రభావితమవుతాయి.

ఇది రెండు విధాలుగా ప్రభావితం చేయవచ్చు:

- ✓ ముందుగా ఒక నిర్దిష్ట వ్యాధి చికిత్సకు ఖర్చులు ఉంటాయి.

- ✓ రెండవది మరణం లేదా వైకల్యం కారణంగా ఆర్థిక ఆదాయాన్ని కోల్పోవచ్చు.

ఈ రకమైన నష్టాలు వ్యక్తి యొక్క బీమా లేదా వ్యక్తిగత బీమాల ద్వారా కవర్ చేయబడతాయి. విలువ కలిగిన ఆస్తులను కలిగి ఉన్న ఎవరికైనా బీమా సాధ్యమవుతుంది [అంటే. ఏవైతే ఆదాయాన్ని ఉత్పత్తి చేస్తాయి లేదా కొన్ని అవసరాలను తీరుస్తాయి]; [ప్రమాదవశాత్తూ జరిగిన] దీని నష్టం సంఘటనల [డబ్బు పరంగా కొలవబడే] ఆర్థిక నష్టాన్ని కలిగిస్తుంది.

అందువల్ల ఈ ఆస్తులను సాధారణంగా బీమా పరిభాషలో బీమా విషయంగా సూచిస్తారు.

2. **అపాయం (రిస్క్)**

బీమా ప్రక్రియలో రెండవ అంశం ప్రమాదం యొక్క భావన. ప్రమాదాన్ని నష్టానికి అవకాశంగా నిర్వచించవచ్చు. ప్రమాదం అనేది ఒక సంఘటన కారణంగా సంభవించే సంభావ్య నష్టాన్ని సూచిస్తుంది. [ఇన్సూరెన్స్ విషయాన్ని సూచించడానికి కొన్నిసార్లు అపాయం (రిస్క్) ఉపయోగించబడుతుంది, అలాగే ఒకరి ఇల్లు కాలిపోతుందని లేదా ఒకరి కారు ప్రమాదంలో పడుతుందని సాధారణంగా ఆశించరు. కానీ అది జరగవచ్చు.

నష్టాలకు ఉదాహరణలు ఇల్లు దగ్ధం లేదా దొంగతనం లేదా ఒక అవయవాన్ని కోల్పోయే ప్రమాదం కారణంగా ఆర్థిక నష్టం సంభవించే అవకాశం.

ఇవి రెండు విధాలుగా ఉంటాయి.

- i. **మొదటిది,** నష్టం జరగకపోవచ్చు.
- ii. **రెండవది,** వాస్తవానికి నష్టానికి దారితీసే సంఘటనను ప్రమాదం అంటారు. అది **నష్టానికి** కారణం.

| **ఉదాహరణకి** |
|---|

ప్రమాదాలకు ఉదాహరణలు అగ్ని, భూకంపాలు, వరదలు, పిడుగులు, దొంగతనాలు, గుండెపోటు మొదలైనవి.

**సహజ వాడకం వలన అరుగుదల**

ఏదీ శాశ్వతంగా ఉండదు అనేది నిజం. ప్రతి ఆస్తికి పరిమితి ఉన్న జీవితకాలం ఉంటుంది, ఈ సమయంలో అది క్రియాత్మకంగా ఉంటుంది మరియు ప్రయోజనాలను అందిస్తుంది. ఇది సహజమైన ప్రక్రియ. ఒకరి మొబైల్‌లు, వాషింగ్ మెషీన్లు మరియు బట్టలు అరిగిపోయినప్పుడు వాటిని విస్మరిస్తారు లేదా మార్చుకుంటారు. అందువల్ల సాధారణ అరుగుదల నుండి ఉత్పన్నమయ్యే నష్టాలు బీమాలో కవర్ చేయబడవు.

**ప్రమాదానికి గురికావడం:** ప్రమాదం సంభవించడం తప్పనిసరిగా నష్టానికి దారితీయవలసిన అవసరం లేదు. కోస్తా ఆంధ్రలో వరదల కారణంగా ముంబైలో ఉంటున్న వ్యక్తికి ఎలాంటి నష్టం జరగలేదు. నష్టం జరగాలంటే, ఆస్తి ప్రమాదంలో పడాలి. బీమా పరిహారం కోసం రిస్క్‌కు గురికావడం మాత్రమే సరిపోదు.

| ఉదాహరణకి |
| --- |

అసలు నష్టం జరగకుండా ఫ్యాక్టరీ ప్రాంగణంలో మంటలు చెలరేగవచ్చు. ప్రమాదం కారణంగా ఆర్థిక నష్టం జరిగినప్పుడు మాత్రమే బీమా అమలులోకి వస్తుంది.

---

**అపాయం (రిస్క్) ఎక్స్పోజర్ డిగ్రీ:**

రెండు ఆస్తులు ఒకే ప్రమాదానికి గురికావచ్చు కానీ నష్టం మొత్తంలో చాలా తేడా ఉండవచ్చు. నీటిని మోసుకెళ్లే ట్యాంకర్ కంటే పేలుడు పదార్థాలను మోసుకెళ్లే వాహనం మంటల వల్ల చాలా ఎక్కువ నష్టం ఉంటుంది.

3. **అపాయం (రిస్క్) మేనేజ్‌మెంట్**

- **ఎంత నష్టం సంభవించే అవకాశం ఉంది**

  ఇది నష్టం యొక్క స్థాయి మరియు వ్యక్తి లేదా వ్యాపారంపై దాని ప్రభావం గురించి తెలియపరుస్తుంది. దీని ఆధారంగా మూడు రకాల ప్రమాద సంఘటనలు లేదా పరిస్థితులను గుర్తించవచ్చు:

- **క్లిష్టమైనది**

  నష్టాలు ఎక్కువ పరిమాణంలో ఉన్న చోట అది మొత్తం నష్టం లేదా దివాలా తీయడానికి దారితీయవచ్చు. ప్రమాదంలో గణనీయమైన మరియు తీవ్రమైన ప్రభావం, వైకల్యం, పరికరాలు మరియు పర్యావరణానికి నష్టం వాటిల్లినప్పుడు నష్టాలు చాలా క్లిష్టంగా ఉంటాయి. ఇటువంటి పరిస్థితి కొంతవరకు మారే అవకాశం ఉంటుంది. ఇటువంటి క్లిష్టమైన నష్టాలు తీవ్రమైన ఆర్థిక నష్టాలు వచ్చినపుడు కార్యకలాపాలను కొనసాగించడానికి సంస్థనుండి రుణం తీసుకోవలసి వస్తుంది.

| క్లిష్టమైనదానికి ఉదాహరణ: |
| --- |

- ✓ గుర్గావ్‌లోని ఒక పెద్ద బహుళజాతి కంపెనీ ప్లాంట్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో కోటి రూపాయల విలువైన ఇన్వెంటరీ ధ్వంసమైంది. నష్టం భారీగా ఉంది కానీ దివాలా తీసేంత ఎక్కువగా లేదు.
- ✓ పైరేట్ షిప్ నుండి వచ్చే టార్పెడో మొత్తం ప్రయాణీకుల ఓడను ముంచివేసింది కానీ చాలా మంది ప్రయాణికులు రక్షించబడ్డారు.

- ✓ ఒక పెద్ద ప్రమాదం ఫలితంగా మూత్రపిండాలు దెబ్బతినడం వల్ల కిడ్నీ మార్పిడి ఆపరేషన్ అవసరమవుతుంది, ఇలాంటివి నిషేధిత ఖర్చులు.

---

➢ **విపత్తు**

విపత్తు నష్టాలు పెద్ద సంఖ్యలో వ్యక్తులకు మరణం లేదా పూర్తి వైకల్యాన్ని కలిగిస్తాయి, ఆస్తులను విస్తృతంగా కోల్పోవడం, ఆచరణాత్మకంగా కోలుకోలేని పరిస్థితిని కలిగి ఉంటుంది. విపత్తు నష్టాలు సాధారణంగా ఆకస్మికమైన, విస్తృతమైన మరియు ఆపలేని విపత్తులను సూచిస్తాయి.

| **విపత్తుకు ఉదాహరణ:** |
|---|

- ✓ కొన్ని గ్రామాలను పూర్తిగా నాశనం చేసే భూకంపం లేదా వరద
- ✓ పెద్ద భూభాగంలో అనేక కోట్ల ఇన్‌స్టాలేషన్‌ను పూర్తిగా నాశనం చేసే పెద్ద అగ్నిప్రమాదం
- ✓ వరల్డ్ ట్రేడ్ సెంటర్‌పై 9/11 తీవ్రవాద దాడి పెద్ద సంఖ్యలో ప్రజలకు గాయాలయ్యాయి
- ✓ కోవిడ్ -19 వంటి మహమ్మారి ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు వ్యాధిని కలిగిస్తుంది

---

➢ **ప్రాముఖ్యత లేనిది**

అనవసరమైన ఆర్థిక ఒత్తిడి వల్ల ఒక వ్యక్తి లేదా సంస్థ యొక్క ప్రస్తుత ఆస్తులు లేదా ప్రస్తుత ఆదాయం గురించి ఒత్తిడి.

| **ఉదాహరణ** |
|---|

- ✓ ఒక చిన్న కారు ప్రమాదం వల్ల సైడ్ కొద్దిగా గీసుకుపోయి ఉంటుంది, దాని కారణంగా పెయింట్‌లో కొంత భాగం దెబ్బతింది మరియు ఫెండర్ కొద్దిగా వంగి ఉంటుంది.
- ✓ సాధారణ జలుబు మరియు దగ్గుతో బాధపడుతున్న వ్యక్తి.

---

## 4. విపత్తులు మరియు ఆపదలు

నష్టం యొక్క సంభావ్యతను లేదా దాని తీవ్రతను పెంచే పరిస్థితులు, ఆ విధమైన అపాయాన్ని విపత్తు అంటారు. ఇన్సూరర్ అపాయాన్ని అంచనా వేసినప్పుడు, ఇది సాధారణంగా ఆస్తికి సంబంధించిన విపత్తులకు సంబంధించినదిగా ఉంటుంది.

బీమా భాషలో విపత్తు అనే పదం ఆ షరతులు లేదా లక్షణాలను సూచిస్తుంది, ఏవైతే ఆపద నుండి ఉత్పన్నమయ్యే లేదా పెరిగే నష్టాన్ని తెలుపుతాయి. అండర్‌రైటింగ్‌కు, రిస్క్‌కు గురయ్యే వివిధ విపత్తుల గురించి పూర్తి అవగాహన చాలా అవసరం. ఆస్తులు, ఆపద మరియు విపత్తుల మధ్య లింక్ యొక్క ఉదాహరణలు క్రింద ఇవ్వబడ్డాయి.

| ఆస్తి | ఆపద | విపత్తు |
|---|---|---|
| **జీవితం** | కేన్సర్ | మితిమీరిన ధూమపానం |
| **పరిశ్రమ** | అగ్ని | పేలుడు పదార్థం గమనించకుండా వదిలివేయబడింది |
| **కార్** | కారు ప్రమాదం | డ్రైవర్ నిర్లక్ష్యంగా నడపడం |
| **సరుకు** | తుఫాను | సరుకులో నీరు కారడం మరియు చెడిపోవడం; సరుకు జలనిరోధిత కంటైనర్లలో ప్యాక్ చేయబడలేదు |

**ముఖ్యమైనవి**

- **విపత్తుల రకాలు**

a) **భౌతిక విపత్తు** అనేది నష్టపోయే అవకాశాన్ని పెంచే భౌతిక స్థితి.

**ఉదాహరణకి**

i. భవనంలో వైరింగ్ లోపభూయిష్టంగా ఉంది

ii. జలక్రీడలలో మునిగితేలుతున్నారు.

iii. నిశ్చల జీవనశైలిని నడిపించడం

b) **నైతిక విపత్తు** అనేది ఒక వ్యక్తిలో ఉండే నిజాయితీ లేదా నిజాయితీ లోపాలను సూచిస్తుంది, ఇది నష్టం యొక్క తీవ్రతను ప్రభావితం చేస్తుంది. నిజాయితీ లేని వ్యక్తి బీమా సౌకర్యాన్ని దుర్వినియోగం చేయడం ద్వారా మోసానికి పాల్పడే అవకాశం ఉండవచ్చు.

**ఉదాహరణకి**

ఎవరైనా ఉద్దేశపూర్వకంగా ఒకరి ఆస్తికి నిప్పంటించి, పాలసీ కింద నష్టాలకు క్లెయిమ్‌లను సేకరిస్తే, అటువంటి క్లెయిమ్‌లు స్పష్టంగా మోసపూరితమైనవి మరియు న్యాయబద్ధంగా తిరస్కరించబడవచ్చు.

ఒక కర్మాగారానికి బీమాను కొనుగోలు చేసి, ఆపై బీమా మొత్తాన్ని సేకరించేందుకు దానిని కాల్చివేయడం అనేది లేదా పెద్ద అనారోగ్యం ప్రారంభమైన తర్వాత ఆరోగ్య బీమాను కొనుగోలు చేయడం ఒక ఉదాహరణ.

c) **నష్టపరిహారం** కోసం చెల్లించాల్సిన బాధ్యతతో కూడిన కేసుల్లో చట్టపరమైన ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. చట్టపరమైన వ్యవస్థ లేదా నియంత్రణ వాతావరణం యొక్క నిర్దిష్ట తీవ్రతను పెంచినప్పుడు ఇది పుడుతుంది.

**ఉదాహరణకి**

ప్రమాదాల విషయంలో కార్మికుల నష్ట పరిహారాన్ని నియంత్రించే చట్టాన్ని అమలు చేయడం వలన చెల్లించాల్సిన బాధ్యత మొత్తాన్ని గణనీయంగా పెంచవచ్చు.

బీమాలో ప్రధాన విషయం ఏమిటంటే నష్టాలు మరియు సంబంధిత ప్రమాదాల మధ్య సంబంధం. ఆస్తులు ఈ ప్రాతిపదికన వివిధ అపాయం (రిస్క్) కేటగిరీలుగా వర్గీకరించబడ్డాయి మరియు సంబంధిత ప్రమాదాల ఉనికి కారణంగా ఉత్పన్నమయ్యే నష్టానికి అవకాశం ఎక్కువగా ఉంటే, బీమా కవరేజీకి విధించే ధరలు [ప్రీమియంలు] పెరుగుతాయి.

### 5. బీమా యొక్క గణిత సూత్రం (అపాయం (రిస్క్) పూలింగ్)

బీమాలోని మూడవ అంశం బీమాను సాధ్యం చేసే గణిత సూత్రం. దీనిని అపాయం (రిస్క్) పూలింగ్ సూత్రం అంటారు.

**ఉదాహరణకి**

అగ్ని ప్రమాదానికి గురైన 100000 RCC గృహాలు ఉన్నాయని అనుకుందాం, దీని విలువ సగటున రూ. 50000. ఇంటికి మంటలు అంటుకునే అవకాశం 1000లో 2 అయితే [లేదా 2/ 1000 = 0.002] అంటే మొత్తం నష్టం రూ. 10000000 [= 50000x 0.002 x 100000] ఉంటుంది.

ఒక బీమా సంస్థ 100000 ఇంటి యజమానులను రూ. 100 చెల్లించేలా చేస్తే మరియు ఈ చెల్లింపులను (100000 x 100 = రూ. 10000000) ఒకే ఫండ్‌లో పూల్ చేస్తే, అగ్నిప్రమాదానికి గురైన దురదృష్టవంతులు కొద్దిమందికి ఈ నష్టాన్ని చెల్లిస్తే సరిపోతుంది.

బీమా చేయబడిన వారందరిలో ఈక్విటీ [ఫెయిర్‌నెస్] ఉందని నిర్ధారించుకోవడానికి, ఇళ్లు అన్నీ ఒకే విధంగా ప్రమాదానికి గురికావడం అవసరం. పై ఉదాహరణలో మట్టి ఇళ్ళకు అపాయం (రిస్క్) ఎక్స్పోజర్ భిన్నంగా ఉంటుంది.

a) **బీమాలో సూత్రం సరిగ్గా ఎలా పని చేస్తుంది?**

బీమా చేసిన వారందరి రిస్క్‌ల సంఖ్యను పూల్ చేయడం ద్వారా అదే విధంగా ఉంచబడి, ఆపద కారణంగా నష్టపోయే అవకాశం ఉందని బీమాదారుడు ఆ నష్టాన్ని మరియు దాని ఆర్థిక ప్రభావాన్ని ఊహించగలడు.

| **పెద్ద సంఖ్యలో ప్రజలు** | **ప్రీమియం చెల్లిస్తోంది** | **ప్రీమియం** | **నష్టపోయిన కొందరికి క్లెయిమ్‌లు చెల్లించడం** |
|---|---|---|---|
| **చాలా మంది చెల్లిస్తారు** | **ప్రీమియంలుగా చిన్న మొత్తాలు** | **ఈ చిన్న మొత్తాలు సాధారణ పూల్‌గా పూల్ చేయబడ్డాయి, గణాంకపరంగా అంచనా వేసిన క్లెయిమ్‌ల సంఖ్యను చెల్లించడానికి సరిపోతాయి.** | **నష్టపోయిన వారికి పెద్ద మొత్తంలో చెల్లిస్తారు** |

**b) అపాయం (రిస్క్) పూలింగ్ మరియు పెద్ద సంఖ్యల చట్టం**

నష్టం సంభావ్యత [పై ఉదాహరణలో 1000లో 2 లేదా 0.002గా ఉద్భవించింది] ప్రీమియం నిర్ణయించబడే ప్రాతిపదికను రూపొందిస్తుంది. వాస్తవ అనుభవం ఊహించిన విధంగా ఉంటే బీమా సంస్థ నష్టపోయే ప్రమాదం ఉండదు. అటువంటి పరిస్థితిలో, ఆపద బారిన పడిన వారి నష్టాలను పూర్తిగా భర్తీ చేయడానికి చాలా మంది బీమా చేసిన వారి ప్రీమియంలు సరిపోతాయి. అయితే వాస్తవ అనుభవం ఊహించిన దాని కంటే ప్రతికూలంగా ఉంటే మరియు సేకరించిన ప్రీమియంలు క్లెయిమ్‌లను చెల్లించడానికి సరిపోకపోతే ఇన్సూరర్ ప్రమాదాన్ని ఎదుర్కోవలసి ఉంటుంది.

బీమా సంస్థ తన అంచనాల గురించి ఎలా ఖచ్చితంగా చెప్పగలదు? "పెద్ద సంఖ్యల చట్టం" అని పిలువబడే ఒక సూత్రం కారణంగా ఇది సాధ్యమవుతుంది. రిస్క్ పూల్ యొక్క పెద్ద పరిమాణం, పెద్దదైతే వాస్తవ సగటు నష్టం అంచనా వేసిన సగటు నష్టానికి దగ్గరగా ఉంటుందని పేర్కొంది.

**c) ఇన్సూరెన్స్ కంపెనీలు సాల్వెంట్‌గా ఉంటాయి:**

రిస్క్‌ల పూల్‌లు మరియు సృష్టించబడిన ప్రీమియం పూల్‌లు క్లెయిమ్‌లను చెల్లించడంలో బాధ్యతలను తీర్చడానికి సరిపోకపోతే (అవి సంభవించినట్లయితే), అపాయం (రిస్క్) పూలింగ్ మరియు బీమా వ్యవస్థ విఫలం కావచ్చు. పూల్‌లోని సభ్యులందరికీ వారి వాగ్దానాలను నెరవేర్చడానికి బీమాదారులు (ఇన్సూరర్‌లు) తమ వద్ద తగినంత డబ్బును కలిగి ఉండాలి. వారి వద్ద తగినంత డబ్బు లేకపోతే, వారు దివాలా తీస్తారు.

మరో మాటలో చెప్పాలంటే, అంచనా వేసిన మరియు వాస్తవ క్లెయిమ్‌ల పరిస్థితుల మధ్య ఊహించని విపత్తులను ఎదుర్కోవడానికి బీమాదారులు తమ వద్ద కొంత మిగులు డబ్బు (లేదా సాల్వెన్సీ మార్జిన్) ఉంచుకోవాలి. సాల్వెన్సీ రేషియో భవిష్యత్ చెల్లింపుల పట్ల బీమా సంస్థల కట్టుబాట్లను కవర్ చేయడానికి ఆస్తులు ఎంత వరకు అందుబాటులో ఉన్నాయో అంచనా వేస్తుంది. సాల్వెన్సీ నిష్పత్తిని అంచనా వేయడానికి వివిధ దేశాలు వేర్వేరు చర్యలను ఉపయోగిస్తాయి. భారతదేశంలో, బీమా సంస్థలు కనీస సాల్వెన్సీ నిష్పత్తి 1.5ని నిర్వహించాలని ఐ.ఆర్.డి.ఎ.ఐ. ఆదేశించింది.

**ఉదాహరణకి**

ఒక సాధారణ దృష్టాంతాన్ని చెప్పాలంటే, నాణెం టాసుపై హెడ్ వచ్చే సంభావ్యత 2లో 1 ఉంటుంది. కానీ ఒక నాణెం నాలుగు సార్లు విసిరితే వాస్తవానికి 2 హెడ్ సు లభిస్తాయని ఖచ్చితంగా చెప్పలేము.

టాసుల సంఖ్య చాలా ఎక్కువగా ఉన్నప్పుడు దగ్గరగా ఉన్నపుడు మాత్రమే, ప్రతి రెండు టాస్‌లకు ఒకసారి హెడ్ వచ్చే అవకాశం ఉంటుంది.

---

బీమాదారులు (ఇన్సూరర్) అధిక సంఖ్యలో బీమా చేయగలిగేటప్పుడు మాత్రమే ఇది అనుసరిస్తుంది. కొన్ని వందల ఇళ్లకు మాత్రమే బీమా చేసిన బీమాదారు, అనేక వేల ఇళ్లకు బీమా చేసిన వారి కంటే తీవ్రంగా ప్రభావితమయ్యే అవకాశం ఉంది.

**ముఖ్యమైనది**

**అపాయాన్ని బీమా చేయడానికి షరతులు**

బీమాదారుని దృష్టికోణం నుండి అపాయాన్ని బీమా చేయడం ఎప్పుడు సమంజసం?

బీమా చేయదగినదిగా పరిగణించబడే అపాయం (రిస్క్) కోసం ఆరు విస్తృత అవసరాలు క్రింద ఇవ్వబడ్డాయి.

i. **నష్టాలను సహేతుకంగా అంచనా వేయడానికి తగినంత పెద్ద సంఖ్యలో సజాతీయంగా బహిర్గత యూనిట్‌లు.** ఇది పెద్ద సంఖ్యల చట్టాన్ని అనుసరిస్తుంది. ఇది లేకుండా అంచనాలు వేయడం కష్టం.

ii. **ప్రమాదం వల్ల కలిగే నష్టం ఖచ్చితంగా కొలవదగినదిగా ఉండాలి.** నష్టం జరిగిందో, ఎంత ఉందో కచ్చితంగా చెప్పలేకపోతే పరిహారం నిర్ణయించడం కష్టం.

iii. **నష్టం యాదృచ్ఛికంగా లేదా ప్రమాదవశాత్తూ ఉండాలి.** ఇది జరగిన సంఘటన యొక్క ఫలితం అయి ఉండాలి. సంఘటన తప్పనిసరిగా బీమా చేయబడిన వ్యక్తి నియంత్రణకు మించనదిగా ఉండాలి. బీమా చేసిన వ్యక్తికి ఉద్దేశపూర్వకంగా సంభవించే నష్టాన్ని ఏ బీమా సంస్థ కవర్ చేయదు.

iv. బీమా చేయబడిన సమూహంలో కొద్ది శాతం మంది ఏ సమయంలోనైనా నష్టం సంభవిస్తేనే చాలా మంది ఆ నష్టాలను పంచుకోవడం అనేది జరుగుతుంది.

v. **ఆర్థిక సాధ్యత:** సాధ్యమయ్యే నష్టానికి సంబంధించి బీమా ఖర్చు ఎక్కువగా ఉండకూడదు; లేకుంటే బీమా ఆర్థికంగా లాభదాయకం కాదు.

vi. **పబ్లిక్ పాలసీ:** చివరగా కాంట్రాక్ట్ పబ్లిక్ పాలసీ మరియు నైతికతకు విరుద్ధంగా ఉండకూడదు.

**మిమ్మల్ని పరీక్షించుకోండి 1**

కింది వాటిలో ఏది బీమా చేయదగిన ప్రమాదాన్ని సూచించదు?

I. ఫైర్

II. దొంగిలించిన వస్తువులు

III. దొంగతనం

IV. ఓడ బోల్తా పడడం వల్ల వస్తువులు నష్టపోవడం

---

**సారాంశం**

a) బీమా ప్రక్రియలో నాలుగు అంశాలు ఉంటాయి (ఆస్తి, అపాయం (రిస్క్), అపాయం (రిస్క్) పూలింగ్ మరియు బీమా ఒప్పందం).

b) దాని యజమానికి కొంత ప్రయోజనాన్ని అందించే మరియు ఆర్థిక విలువ కలిగిన ఆస్తి ఏదైనా కావచ్చు.

c) నష్టపోయే అవకాశం అపాయాన్ని సూచిస్తుంది.

d) నష్టం యొక్క సంభావ్యత లేదా తీవ్రతను పెంచే పరిస్థితి లేదా పరిస్థితులు విపత్తులుగా సూచించబడతాయి.

e) బీమాను సాధ్యం చేసే గణిత సూత్రాన్ని అపాయం (రిస్క్) పూలింగ్ సూత్రం అంటారు.

**కీలక నిబంధనలు**

a) ఆస్తి

b) అపాయం

c) విపత్తు

d) అపాయం (రిస్క్) పూలింగ్

e) ఆఫర్ మరియు అంగీకారం

f) చట్టబద్ధమైన పరిశీలన

**మిమ్మల్ని మీరు పరీక్షించుకోవడానికి సమాధానాలు**

**జవాబు 1**- సరైన ఎంపిక II.

# అధ్యాయం C-03

# బీమా యొక్క సూత్రాలు

**అధ్యాయం పరిచయం**

ఈ అధ్యాయంలో, బీమా యొక్క మెకానిజం పనిచేసే సూత్రాలను మనం చర్చిస్తాము.

a) అత్యంత మంచి విశ్వాసం లేదా "ఉబెర్రిమా ఫిడ్స్" అనేది "ప్రతిపాదించబడుతున్న రిస్క్‌కు సంబంధించిన అన్ని వాస్తవాలను స్వచ్ఛందంగా, ఖచ్చితంగా మరియు పూర్తిగా, అభ్యర్థించినప్పటికీ, అభ్యర్థించకపోయినా బహిర్గతం చేసే సానుకూల విధి"గా నిర్వచించబడింది. అన్ని బీమా ఒప్పందాలు ఉబెర్రిమా ఫైడ్స్ సూత్రంపై ఆధారపడి ఉంటాయి.

b) 'ఇన్సూరబుల్ ఇంట్రెస్ట్' ఉనికి ప్రతి బీమా ఒప్పందం యొక్క ముఖ్యమైన అంశం మరియు బీమా కోసం చట్టపరమైన ముందస్తు అవసరంగా పరిగణించబడుతుంది.

c) ఆకస్మిక సంఘటన సంభవించినప్పుడు అతనికి జరిగిన నష్టం మేరకు బీమా చేసిన వ్యక్తికి పరిహారం అందేలా నష్టపరిహారం నిర్ధారించబడుతుంది.

d) ఉపసంహరణ అంటే బీమా విషయానికి సంబంధించి అన్ని హక్కులు మరియు పరిష్కారాలను బీమా చేసిన వ్యక్తి నుండి బీమాదారునికి (ఇన్సూరర్) బదిలీ చేయడం.

e) కాంట్రిబ్యూషన్ సూత్రం ప్రకారం, ఒకే ఆస్తిని ఒకటి కంటే ఎక్కువ బీమా కంపెనీలతో బీమా చేసినట్లయితే, బీమాదారులందరూ కలిసి చెల్లించే పరిహారం అసలు నష్టాన్ని మించకూడదు.

f) సామీప్య కారణం అనేది బీమా యొక్క కీలక సూత్రం. నష్టం వాస్తవంగా ఎలా సంభవించింది, అది నిజంగా బీమా చేయబడిన ఆపద ఫలితంగా ఉందా అనే దానితో సంబంధం కలిగి ఉంటుంది.

**అభ్యాస ఫలితాలు**

**A.** ఉబెర్రిమా ఫైడ్స్

**B.** బీమా ఆసక్తి

**C.** సమీప కారణం

**D.** నష్టపరిహారం

**E.** ఉపసంహరణ

**F.** సహకారం

## A. ఉబెర్రమా ఫెడ్స్

బీమా ఒప్పందాలు క్రింద చర్చించబడిన వివిధ ప్రత్యేక లక్షణాలను కలిగి ఉంటాయి:

### 1. అత్యంత మంచి విశ్వాసం లేదా 'ఉబెర్రిమా ఫిడ్స్'

బీమా ఒప్పందం యొక్క ప్రాథమిక సూత్రాలలో ఒకటైన అత్యంత మంచి విశ్వాసం లేదా "ఉబెర్రిమా ఫైడ్స్", "అభ్యర్థింన చేయకపోయినా, ప్రతిపాదిత రిస్క్‌కు సంబంధించిన అన్ని వాస్తవాలను స్వచ్ఛందంగా, ఖచ్చితంగా మరియు పూర్తిగా బహిర్గతం చేయడం సానుకూల విధి"గా నిర్వచించబడింది.

అన్ని వాణిజ్య ఒప్పందాలు విశ్వాసం మీద ఆధారపడి ఉంటాయి కాబట్టి సమాచారం ఇవ్వడంలో లేదా లావాదేవీ చేస్తున్నప్పుడు ఎలాంటి మోసం ఉండకూడదు. ఇక్కడ గమనించిన నియమం "కేవిట్ ఎంప్టర్" అంటే కొనుగోలుదారు జాగ్రత్త. కాంట్రాక్ట్‌లోని పార్టీలు కాంట్రాక్ట్ లో ఉన్న విషయాన్ని పరిశీలించాలని భావిస్తున్నారు మరియు ఒక పక్షం మరొకరిని తప్పుదారి పట్టించకుండా మరియు నిజాయితీగా సమాధానాలు ఇచ్చినంత వరకు, ఇతర పక్షం ఒప్పందాన్ని తప్పించుకునే ప్రశ్నే లేదు.

**రేఖాచిత్రం 1: టర్మ్ హామీ యొక్క వైవిధ్యాలు**

**టర్మ్ హామీ యొక్క వైవిద్యాలు**

- **తగ్గే టర్మ్ హామీ**
- **పెరిగే టర్మ్ హామీ**
- **ప్రీమియం వాపసుతో టర్మ్ బీమా**

**i. తగ్గే టర్మ్ హామీ**

ఈ ప్లాన్‌లు సాధారణంగా తగ్గుతున్న టర్మ్ ఇన్సూరెన్స్‌ను కలిగి ఉంటాయి, ఇది రుణం చెల్లించే ముందు రుణగ్రహీత మరణిస్తే, రుణంపై చెల్లించాల్సిన బ్యాలెన్స్‌కు సమానమైన మరణ ప్రయోజనాన్ని అందిస్తుంది. ఇవి తరచుగా తనఖా విముక్తి (చాప్టర్ 15లో చర్చించబడ్డాయి) లేదా క్రెడిట్ లైఫ్ ఇన్సూరెన్స్‌గా విక్రయించబడతాయి. ఈ ప్లాన్‌లు సాధారణంగా తమ రుణగ్రహీతల జీవితాలను కవర్ చేయడానికి సమూహ బీమాగా రుణ సంస్థలకు విక్రయించబడతాయి. ఇటువంటి ప్లాన్‌లు ఆటోమొబైల్ లేదా ఇతర వ్యక్తిగత రుణాలకు కూడా అందుబాటులో ఉండవచ్చు.

**ii. పెరిగే టర్మ్ హామీ**

పేరులో సూచించినట్లుగా, ప్లాన్ డెత్ బెనిఫిట్‌ను అందిస్తుంది, ఇది పాలసీ వ్యవధితో పాటు పెరుగుతుంది. కవరేజ్ మొత్తం పెరిగే కొద్దీ ప్రీమియం కూడా సాధారణంగా పెరుగుతుంది.

**iii. ప్రీమియంల వాపసుతో టర్మ్ బీమా**

మరొక రకమైన పాలసీ (భారతదేశంలో బాగా ప్రాచుర్యం పొందింది) ప్రీమియంల వాపసుతో కూడిన టర్మ్ హామీ. ప్రీమియంలు తిరిగి చెల్లించని ఇదే విధమైన టర్మ్ ఇన్సూరెన్స్ ప్లాన్ కంటే చెల్లించే ప్రీమియం చాలా ఎక్కువగా ఉంటుంది, కొంతమంది కస్టమర్‌లకు అలాంటి పాలసీలు అవసరం కావచ్చు.

**g) సంబంధిత దృశ్యాలు**

ఈ కింది పరిస్థితులలో టర్మ్ ఇన్సూరెన్స్ సంబంధితంగా ఉండవచ్చు:

i. తనఖా విముక్తి విషయంలో బీమా రక్షణ అవసరం పూర్తిగా తాత్కాలికం అనుకున్నపుడు,

ii. పొదుపు ప్రణాళికకు అదనపు అనుబంధంగా.

iii. "టర్మ్‌ను కొనుగోలు చేయండి మరియు మిగిలిన మొత్తాన్ని పెట్టుబడి పెట్టండి" అనే తత్వశాస్త్రంలో భాగంగా, బీమా కంపెనీ నుండి చవకైన టర్మ్ బీమా రక్షణను మాత్రమే కోరుకుంటారు మరియు ఇతర ఆకర్షణీయమైన పెట్టుబడులలో ప్రీమియంల వ్యత్యాసాన్ని పెట్టుబడి పెట్టాలని కోరుకుంటారు.

| ముఖ్యమైనది |
| --- |

**టర్మ్ ప్లాన్‌ల పరిమితులు:** టర్మ్ ఇన్సూరెన్స్ ప్లాన్‌లు నిర్దిష్ట కాలాలకు మాత్రమే అందుబాటులో ఉంటాయి, చెప్పాలంటే ఒక నిర్దిష్ట వయస్సు 65 లేదా 70 కంటే ఎక్కువ కవరేజీని కొనసాగించలేకపోవచ్చు.

**2. మొత్తం జీవితకాల బీమా (హోల్ లైఫ్ ఇన్సూరెన్స్)**

సంపూర్ణ జీవిత బీమా అనేది శాశ్వత జీవిత బీమా పాలసీకి ఉదాహరణ. ఇక్కడ, లైఫ్ ఇన్సూరర్ బీమా చేసిన వ్యక్తి మరణించినప్పుడు, మరణం ఎప్పుడు సంభవించినప్పటికీ, అంగీకరించిన మరణ ప్రయోజనాన్ని చెల్లించడానికి ఆఫర్ చేస్తుంది. ప్రీమియంలను వారి జీవితాంతం లేదా పేర్కొన్న విధంగా పరిమిత సమయం వరకు చెల్లించవచ్చు.

మొత్తం జీవితకాల ప్రీమియంలు టర్మ్ ప్రీమియంల కంటే చాలా ఎక్కువగా ఉంటాయి, ఎందుకంటే బీమా చేసిన వ్యక్తి మరణించే వరకు సంపూర్ణ జీవిత బీమా పాలసీలు అమల్లో ఉండేలా రూపొందించబడ్డాయి మరియు మరణ ప్రయోజనాన్ని ఎప్పుడైనా చెల్లించవచ్చు. పాలసీదారు ఖాతాలో నగదు విలువను కూడా ఈ ప్లాన్ అందిస్తుంది. అతను/ఆమె ఈ నగదు విలువ నుండి పాలసీ లోన్ రూపంలో నగదును విత్‌డ్రా చేసుకోవచ్చు లేదా దాని నగదు విలువ కోసం పాలసీని సరెండర్ చేయడం ద్వారా దాన్ని రీడీమ్ చేసుకోవచ్చు.

బాకీ ఉన్న రుణాల విషయంలో, మరణించిన తర్వాత లబ్ధిదారులకు చెల్లించాల్సిన మొత్తం నుండి రుణం మరియు వడ్డీ మొత్తం తీసివేయబడుతుంది.

అకాల మరణం సంభవించినప్పుడు అతని/ఆమె ఆత్మీయులని రక్షించాలని మరియు టెర్మినల్ అనారోగ్యం వంటి వివిధ సంఘటనల నుండి కోతకు గురికాకుండా అతని/ఆమె మూలధనాన్ని కాపాడుకోవాలనుకునే కుటుంబం యొక్క ప్రధాన సంపాదనపరుడి కోసం సంపూర్ణ జీవిత పాలసీ మంచి ప్రణాళిక. అవసరమైతే, పదవీ

విరమణ అవసరాల కోసం మొత్తం జీవిత బీమా పాలసీ యొక్క నగదు విలువను కూడా ఉపయోగించవచ్చు. మొత్తం జీవిత బీమా పొదుపు చేయడంలో మరియు తరువాతి తరానికి అందించడానికి సంపదను సృష్టించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది.

### 3. ఎండోమెంట్ హామీ

ఇది పాలసీ వ్యవధిలో బీమా చేయబడిన వ్యక్తి మరణించిన సందర్భంలో బీమా చేసిన వ్యక్తి యొక్క నామినీలకు బీమా మొత్తం చెల్లించబడే ఒప్పందం. బీమా చేసిన వ్యక్తి కాల వ్యవధి వరకు జీవించి ఉంటే, బీమా చేసిన వ్యక్తికి బీమా మొత్తం చెల్లించబడుతుంది.

**బీమా ఉత్పత్తిలో మరణం మరియు మనుగడ (సర్వైవల్) అనే ప్రయోజనాలు రెండు భాగాలు ఉన్నాయి.** ఎండోమెంట్ అస్యూరెన్స్ ఒకరి బీమా మరియు పొదుపు కార్యక్రమాలను సురక్షితమైన మరియు తప్పనిసరి పొదుపు సంచిత పద్ధతిని అందించడం ద్వారా లింక్ చేస్తుంది.

వృద్ధాప్యానికి ఆసరాగా లేదా (ఎ) విద్యా ప్రయోజనాల కోసం నిధిని కలిగి ఉండటం, (బి) పిల్లల వివాహ ఖర్చులు లేదా (సి) తనఖా (హౌసింగ్) రుణం చెల్లించడం వంటి నిర్దిష్ట ప్రయోజనాల కోసం ప్రజలు ఎండోమెంట్ ప్లాన్‌లను ఖచ్చితంగా కొనుగోలు చేస్తారు.

ప్రభుత్వం సాధారణంగా చెల్లించిన ప్రీమియంలపై పన్ను ప్రయోజనాలను అందిస్తుంది, ఇది ఆకర్షణీయంగా ఉంటుంది. అనేక ఎండోమెంట్ పాలసీలు బీమా చేయబడిన వ్యక్తి అతని/ఆమె పదవీ విరమణ కోసం ప్లాన్ చేస్తున్నప్పుడు 55 నుండి 65 సంవత్సరాల వయస్సులో అవి పరిపక్వం చెందుతాయి. అటువంటి సందర్భాలలో ఇటువంటి పాలసీలు పదవీ విరమణ సమయంలో పొదుపులను భర్తీ చేస్తాయి.

<u>**వైవిద్యాలు**</u>: ఎండోమెంట్ హామీకి కొన్ని వైవిధ్యాలు ఉన్నాయి – అవి క్రింద చర్చించబడింది.

### 4. మనీ బ్యాక్ పాలసీ

మనీ బ్యాక్ పాలసీ అనేది భారతదేశంలో ఒక ప్రసిద్ధ ఎండోమెంట్ ప్లాన్. ఇది టర్మ్ సమయంలో ఇన్‌స్టాల్‌మెంట్‌లలో హామీ ఇవ్వబడిన మొత్తంలో కొంత భాగాన్ని మరియు టర్మ్ ముగింపులో మిగిలిన మొత్తాన్ని తిరిగి ఇవ్వడానికి ఒక నిబంధనను కలిగి ఉంది.

| **ఉదాహరణకి** |
|---|

20 సంవత్సరాలకు మనీ బ్యాక్ పాలసీ 5వ, 10వ మరియు 15వ సంవత్సరాల ముగింపులో ప్రతి సారి హామీ మొత్తంలో 20% మరియు 20 సంవత్సరాల పూర్తి వ్యవధి ముగింపులో మిగిలిన 40% మనుగడ (సర్వైవల్)

ప్రయోజనాలను చెల్లించడానికి అందిస్తుంది. జీవిత బీమా పొందిన వ్యక్తి 18 సంవత్సరాల ముగింపులో మరణిస్తే, బీమా చేసిన వ్యక్తికి 60% ప్రయోజనం చెల్లించబడినప్పటికీ, మనీ బ్యాక్ బీమా మొత్తం మరియు బోనస్‌లు (తదుపరి విభాగంలో వివరించబడ్డాయి) మరణ ప్రయోజనంగా చెల్లించబడతాయి.

మనీ బ్యాక్ ప్లాన్‌లు వాటి లిక్విడిటీ (క్యాష్ బ్యాక్) మూలకం కారణంగా జనాదరణ పొందాయి, ఇవి స్వల్ప మరియు మధ్యకాలిక అవసరాలను తీర్చడానికి ఆకర్షణీయంగా ఉంటాయి. పాలసీ వ్యవధిలో ఏ సమయంలోనైనా వ్యక్తి మరణిస్తే, ఇటువంటి ప్లాన్‌లు పూర్తి మరణ రక్షణను కూడా అందిస్తాయి.

### 5. పార్టిసిపేటింగ్ (పార్) మరియు నాన్-పార్టిసిపేటింగ్ (నాన్-పార్) ప్లాన్‌లు

జీవిత బీమా ఉత్పత్తులను పార్టిసిపేటింగ్ (పార్) మరియు నాన్-పార్టిసిపేటింగ్ (నాన్-పార్) ఉత్పత్తులుగా కూడా వర్గీకరించవచ్చు. "పార్" అనే పదం జీవిత బీమా సంస్థ యొక్క లాభాలలో పాలుపంచుకునే పాలసీలను సూచిస్తుంది. "నాన్-పార్", లాభాలలో పాల్గొనని విధానాలను సూచిస్తుంది. సాంప్రదాయ జీవిత బీమాలో రెండు రకాలు ఉన్నాయి. అన్ని సాంప్రదాయ ప్లాన్‌ల క్రింద, పాలసీదారుల ప్రీమియంల నుండి తీసుకోబడిన పూల్డ్ లైఫ్ ఫండ్‌లు రెగ్యులేటరీ నిబంధనల ప్రకారం పెట్టుబడి పెట్టబడతాయి. 'సమాన (పార్) ఉత్పత్తులను' ఎంచుకునే పాలసీ హోల్డర్‌లు, బీమా సంస్థ ద్వారా ఉత్పత్తి చేయబడిన మిగులు (బోనస్‌లు) గ్యారెంటీ చేసిన మొత్తానికి అదనంగా, పొందేందుకు అర్హులు. వీటిని 'విత్ ప్రాఫిట్' లేదా పార్ ప్లాన్‌లు అంటారు.

### 6. పాల్గొనని (నాన్-పార్టిసిపేటింగ్) ఉత్పత్తులు

లాభాపేక్ష లేకుండా నాన్-లింక్డ్ ప్లాన్‌లను కొనుగోలు చేసే పాలసీ హోల్డర్‌లకు కాంట్రాక్ట్ ప్రారంభంలో స్థిరమైన మరియు హామీ ఇవ్వబడిన మొత్తం మాత్రమే చెల్లించబడుతుంది. 'లింక్డ్ ప్లాట్ఫారమ్' లేదా 'నాన్-లింక్డ్ ప్లాట్ఫారమ్' కింద పాల్గొనని ఉత్పత్తులు అందించబడతాయి. వీటిని 'విత్‌అవుట్ ప్రాఫిట్స్' లేదా నాన్ పార్ ప్లాన్‌లు అంటారు.

**ఉదాహరణకి**

ఒక వ్యక్తి ఇరవై సంవత్సరాల ఎండోమెంట్ పాలసీని కలిగి ఉండవచ్చు, దీని వలన కాలవ్యవధి ప్రతి సంవత్సరానికి హామీ ఇవ్వబడిన మొత్తంలో 2% గ్యారెంటీ జోడిస్తుంది, తద్వారా మెచ్యూరిటీ బెనిఫిట్ మొత్తం అష్యూర్డ్ సమ్ ప్లస్ 40% సమ్ అష్యూర్డ్ అదనంగా.

సాంప్రదాయ నాన్-పార్ పాలసీలపై ఐ.ఆర్.డి.ఎ.ఐ. మార్గదర్శకాల ప్రకారం, ఒక నిర్దిష్ట ఈవెంట్ జరిగినప్పుడు చెల్లించాల్సిన ప్రయోజనాలను ప్రారంభంలోనే స్పష్టంగా పేర్కొనాలి దీనిని ఇండెక్స్ లేదా బెంచ్‌మార్క్‌తో లింక్

చేయకూడదు. రెగ్యులర్ వ్యవధిలో పొందే అదనపు ప్రయోజనాలకు కూడా ఇది వర్తిస్తుంది. అంటే పాలసీ తీసుకునే సమయంలో ఈ పాలసీలపై రాబడిని తప్పనిసరిగా వెల్లడించాలి.

| ముఖ్యమైనది |
|---|

మరణ ప్రయోజనాలు కాలానుగుణంగా జారీ చేయబడిన ఐ.ఆర్.డి.ఎ.ఐ. నిబంధనలకు లోబడి ఉంటాయి. ప్రస్తుతం, సాంప్రదాయ ఉత్పత్తులకు సంబంధించి ఐ.ఆర్.డి.ఎ.ఐ. (నాన్-లింక్డ్) ప్రోడక్ట్స్ రెగ్యులేషన్, 2019 యొక్క కొత్త రెగ్యులేషన్ 9 ప్రకారం, కనిష్ట డెత్ కవర్ క్రింది విధంగా ఉంది:

అన్ని నాన్-లింక్డ్ వ్యక్తిగత జీవిత బీమా ఉత్పత్తుల కోసం, పాలసీ మొత్తం వ్యవధిలో మరణంపై హామీ ఇవ్వబడిన కనీస మొత్తం వార్షిక ప్రీమియంనకు 7 రెట్లు, పరిమిత లేదా సాధారణ ప్రీమియం ఉత్పత్తులకు మరియు సింగిల్ ప్రీమియం ప్లాన్ విషయంలో సింగిల్ ప్రీమియంనకు 1.25 రెట్లు కంటే తక్కువగా ఉండకూడదు.

భాగస్వామ్య (పార్టిసిపేటింగ్) ఉత్పత్తుల కోసం, మరణంపై హామీ ఇవ్వబడిన మొత్తానికి అదనంగా, పాలసీలో పేర్కొన్న విధంగా బోనస్ మరియు అదనపు ప్రయోజనాలు మరియు మరణించిన తేదీ వరకు పొందిన అదనపు ప్రయోజనాలు, ముందుగా చెల్లించకుంటే, మరణానంతరం చెల్లించబడుతుంది. సారాంశంలో, పార్టిసిపేటింగ్ మరియు నాన్ పార్టిసిపేటింగ్ ప్లాన్‌లు అనే రెండు రకాలు ఉన్నాయి.

i. పాల్గొనే విధానాల కోసం బోనస్ ఫండ్ యొక్క పెట్టుబడి పనితీరుతో ముడిపడి ఉంటుంది. ఇది ముందుగా ప్రకటించబడదు లేదా హామీ ఇవ్వబడదు. బోనస్, ఇది ప్రకటించిన తర్వాత, హామీగా మారుతుంది. ఇది సాధారణంగా పాలసీదారు మరణించిన సందర్భంలో లేదా మెచ్యూరిటీ ప్రయోజనం పొందినప్పుడు చెల్లించబడుతుంది. ఈ బోనస్‌ని రివర్షనరీ బోనస్ అని కూడా అంటారు.

ii. నాన్ పార్టిసిపేటింగ్ పాలసీల విషయంలో, పాలసీ ప్రారంభంలోనే పాలసీపై రాబడి వెల్లడి చేయబడుతుంది.

## 7. పెన్షన్ ప్లాన్‌లు మరియు వార్షికాలు

పెన్షన్ ప్లాన్ అనేది సాధారణంగా ఒక వ్యక్తి యొక్క ఉద్యోగ సమయంలో డబ్బు చెల్లించబడే ఒక ఫండ్ ఆ వ్యక్తి పని నుండి పదవీ విరమణ చేసిన తర్వాత ఈ ఫండ్ నుండి ఆవర్తన చెల్లింపుల రూపంలో అతనికి మద్దతుగా డబ్బు ఇవ్వబడుతుంది.

పెన్షన్ ప్లాన్‌లు సమూహ ప్రాతిపదికన (సాధారణంగా యజమాని నడిపేవి) లేదా వ్యక్తిగత ప్రాతిపదికన రూపొందించబడ్డాయి. సమూహ పెన్షన్ అనేది "నిర్వచించబడిన ప్రయోజన ప్రణాళిక" కావచ్చు, ఇక్కడ ఒక వ్యక్తికి స్థిరమైన మొత్తం క్రమం తప్పకుండా చెల్లించబడుతుంది లేదా "నిర్వచించబడిన సహకారం ప్రణాళిక",

దీని కింద స్థిరమైన మొత్తం పెట్టుబడి పెట్టబడుతుంది, అది పదవీ విరమణ సమయంలో అందుబాటులో ఉంటుంది. పెన్షన్‌లు తప్పనిసరిగా జీవిత యాన్యుటీలకు హామీ ఇవ్వబడతాయి, తద్వారా దీర్ఘాయువుకోసం ప్రమాదానికి బీమా చేయబడుతుంది. ఉద్యోగి ప్రయోజనం కోసం యజమాని సృష్టించిన పెన్షన్‌ను సాధారణంగా వృత్తిపరమైన లేదా యజమాని పెన్షన్‌గా సూచిస్తారు.

పదవీ విరమణ సమయంలో, సభ్యుని ఖాతాలోని డబ్బు పదవీ విరమణ ప్రయోజనాలను అందించడానికి ఉపయోగించబడుతుంది, సాధారణంగా యాన్యుటీని కొనుగోలు చేయడం ద్వారా రెగ్యులర్ ఆదాయాన్ని అందిస్తుంది. యాన్యుటీ అనేది ఒకరి ఆదాయాన్ని మించిపోయే అవుట్ లివింగ్ ప్రమాదం నుండి ఒకరిని రక్షించడంలో సహాయపడటానికి రూపొందించబడిన బీమా సంస్థచే జారీ చేయబడిన దీర్ఘకాలిక పెట్టుబడి. యాన్యుటైజేషన్ ద్వారా, ఒకరి విరాళాలు జీవితాంతం ఉండే క్రమానుగత చెల్లింపులుగా మార్చబడతాయి.

బీమా కంపెనీల నుండి పెన్షన్ ప్లాన్‌లను కొనుగోలు చేయడం ద్వారా వ్యక్తులు పెన్షన్ ప్రయోజనాలను పొందవచ్చు. పెన్షన్ ప్లాన్‌లు సంచితం లేదా వాయిదా పడిన ప్రాతిపదికన ఉండవచ్చు, ఇది ఒక వ్యక్తిని రెండు విధాలుగా, (i) ఏకమొత్తంలో లేదా (ii) కాల వ్యవధిలో విరాళంగా అందించడానికి అనుమతిస్తుంది; తద్వారా అతను/ఆమె కోరుకున్న వయస్సు/తేదీ ('వెస్టింగ్' తేదీ అని పిలుస్తారు) నుండి పెన్షన్ పొందవచ్చు. నెలవారీ, త్రైమాసిక, అర్ధ-వార్షిక లేదా వార్షిక మోడ్‌లలో పెన్షన్‌లు/యాన్యుటీలను స్వీకరించడాన్ని ఎంచుకోవచ్చు. పెన్షన్ ప్లాన్‌లు తక్షణ ప్రాతిపదికన కూడా అందుబాటులో ఉంటాయి, కొనుగోలు చేసిన మరుసటి నెల నుండి, తక్షణ యాన్యుటీ అని పిలవబడే మొత్తం ఒకేసారి చెల్లించబడుతుంది.

భారతీయ బీమా పరిశ్రమ అనేక వాయిదాపడిన మరియు తక్షణ యాన్యుటీ ఉత్పత్తులను లైఫ్ ఇన్స్యూరర్స్ ద్వారా విక్రయించింది. ప్రతి ఉత్పత్తికి దాని స్వంత లక్షణాలు, నిబంధనలు, షరతులు మరియు వార్షిక ఎంపికలు (యాన్యుటీ ఆప్షన్) ఉన్నాయి.

**సరళ పింఛను:** బీమా సంస్థలలో ఏకరూపతను అందించడానికి, యాన్యుటీ స్కీమ్‌ల గురించి మార్కెట్‌లో గందరగోళాన్ని తగ్గించడానికి మరియు సగటు కస్టమర్ అవసరాలను విస్తృతంగా తీర్చగల ఉత్పత్తిని అందుబాటులో ఉంచడానికి, జనవరి 2021లో, ఐ.ఆర్.డి.ఎ.ఐ. అన్ని జీవిత బీమా సంస్థలను ఒక ప్రామాణిక తక్షణ యాన్యుటీ ఉత్పత్తిని ప్రవేశపెట్టాలని ఆదేశించింది. ఒక వ్యక్తి (సమూహం కాదు) ఆధారంగా సాధారణ లక్షణాలు మరియు ప్రామాణిక నిబంధనలు మరియు షరతులు. ఇటువంటి ప్రామాణిక ఉత్పత్తి వినియోగదారులకు సమాచారంతో కూడిన ఎంపికను సులభతరం చేస్తుంది, బీమాదారులు మరియు బీమా చేసినవారి మధ్య నమ్మకాన్ని పెంపొందిస్తుంది మరియు తప్పుగా అమ్మడం అలాగే సంభవించే వివాదాలను తగ్గిస్తుంది.

ప్రామాణిక వ్యక్తిగత తక్షణ యాన్యుటీ ఉత్పత్తిని బీమా సంస్థ పేరుతో ప్రిఫిక్స్ చేసి "సరల్ పెన్షన్" అంటారు. ఉత్పత్తి క్రింది విధంగా రెండు (మరియు కేవలం రెండు) యాన్యుటీ ఎంపికలను అందిస్తుంది:

a) 100% లైఫ్ యాన్యుటీ కొనుగోలు ధర మరియు

b) ప్రైమరీ యాన్యుయిటెంట్ మరణించిన తర్వాత సెకండరీ యాన్యుటీకి 100% యాన్యుటీ మరియు చివరిగా జీవించి ఉన్న వ్యక్తి మరణించిన తర్వాత 100% కొనుగోలు ధర రిటర్న్‌తో జాయింట్ లైఫ్ యాన్యుటీ.

యాన్యుటీ చెల్లింపు విధానం నెలవారీ, త్రైమాసికం, అర్ధ-వార్షిక మరియు వార్షికంగా ఉంటుంది. వివరాలు ఐ.ఆర్.డి.ఎ.ఐ. వెబ్‌సైట్‌లో క్రింది లింక్‌లో అందుబాటులో ఉన్నాయి - https://www.irdai.gov.in/ADMINCMS/cms/whatsNew_Layout.aspx?page=PageNo4353&flag=1

**మిమ్మల్ని పరీక్షించుకోండి 2**

టర్మ్ హామీ ప్రీమియం కోసం చెల్లించిన ప్రీమియం కంటే మొత్తం జీవితకాల బీమా కోసం చెల్లించిన ప్రీమియం ____________.

**I.** ఎక్కువ

**II.** తక్కువ

**III.** సమానం

**IV.** గణనీయంగా ఎక్కువ

**సారాంశం**

- జీవిత బీమా ఉత్పత్తులు ఒక వ్యక్తి యొక్క ఉత్పాదక సామర్థ్యాల యొక్క ఆర్థిక విలువను కోల్పోకుండా రక్షణను అందిస్తాయి, ఇది అతని/ఆమెపై ఆధారపడిన వారికి లేదా స్వంతానికే అందుబాటులో ఉంటుంది.
- జీవిత బీమా పాలసీ, దాని ప్రధాన అంశంగా, అతనికి లేదా ఆమెకు ఏదైనా ప్రమాదం జరిగితే, వ్యక్తి యొక్క సమీప మరియు ఆత్మీయులకు మనశ్శాంతి మరియు రక్షణను అందిస్తుంది.
- టర్మ్ ఇన్సూరెన్స్ ఒప్పందంలో పేర్కొన్న నిర్దిష్ట వ్యవధిలో మాత్రమే చెల్లుబాటు అయ్యే కవర్‌ను అందిస్తుంది.

- టర్మ్ అష్యూరెన్స్ యొక్క ఏకైక విక్రయ ప్రతిపాదన (యు.ఎస్.పి) దాని తక్కువ ధర, పరిమిత బడ్జెట్‌లో సాపేక్షంగా పెద్ద మొత్తంలో జీవిత బీమాను కొనుగోలు చేయడానికి వీలు కల్పిస్తుంది.
- టర్మ్ అస్యూరెన్స్ పాలసీలు తాత్కాలిక హామీకి ఉదాహరణలు అయితే, తాత్కాలిక కాలానికి రక్షణ అందుబాటులో ఉంటుంది, సంపూర్ణ జీవిత బీమా అనేది శాశ్వత జీవిత బీమా పాలసీకి ఉదాహరణ.

**కీలక పదాలు**

1. టర్మ్ ఇన్సూరెన్స్
2. సంపూర్ణ జీవిత బీమా
3. ఎండోమెంట్ హామీ
4. మనీ బ్యాక్ పాలసీ
5. పార్ మరియు నాన్-పార్ పథకాలు
6. రివర్షనరీ బోనస్

**మిమ్మల్ని పరీక్షించుకోవడానికి సమాధానం**

**సమాధానం 1** - సరైన ఎంపిక III.

**సమాధానం 2** - సరైన ఎంపిక I.

# అధ్యాయం L-04

# జీవిత బీమా ఉత్పత్తులు: సాంప్రదాయేతర

**అధ్యాయం పరిచయం**

అధ్యాయం మీకు సాంప్రదాయేతర జీవిత బీమా ఉత్పత్తుల ప్రపంచాన్ని పరిచయం చేస్తుంది. మనం సాంప్రదాయ జీవిత బీమా ఉత్పత్తుల పరిమితులను పరిశీలించడం ద్వారా ప్రారంభించాము మరియు ఆ తర్వాత సాంప్రదాయేతర జీవిత బీమా ఉత్పత్తుల యొక్క అప్పీల్‌ను పరిశీలిస్తాము. చివరగా మనం మార్కెట్లో అందుబాటులో ఉన్న వివిధ రకాల సాంప్రదాయేతర జీవిత బీమా ఉత్పత్తులను పరిశీలిద్దాము.

**అభ్యాస ఫలితాలు**

A. సాంప్రదాయేతర జీవిత బీమా ఉత్పత్తుల యొక్క అవలోకనం

B. సాంప్రదాయేతర జీవిత బీమా ఉత్పత్తులు

## A. సాంప్రదాయేతర జీవిత బీమా ఉత్పత్తుల యొక్క అవలోకనం

### 1. సాంప్రదాయేతర జీవిత బీమా ఉత్పత్తులు - ప్రయోజనం మరియు అవసరం

మునుపటి అధ్యాయాలలో మనం బీమా మరియు పొదుపు మూలకాన్ని కలిగి ఉన్న కొన్ని సాంప్రదాయ జీవిత బీమా ఉత్పత్తులను పరిగణించాము.

ఆర్థిక మార్కెట్‌లోని ఇతర ఆస్తుల రాబడి రేటుతో పోల్చి సాంప్రదాయ జీవిత బీమా పాలసీల రాబడిరేటును, సామర్థ్యాన్ని వినియోగదారులు ప్రశ్నిస్తున్నారు. ప్రయోజనాలు మరియు ప్రీమియంల యొక్క ఒకే ప్యాకేజీగా వాటిని రూపొందించిన విధానం గురించి కూడా సమస్యలు తలెత్తాయి

### 2. సాంప్రదాయ ఉత్పత్తుల పరిమితులు

క్లిష్టమైన పరీక్ష ద్వారా ఆందోళన కలిగించే విషయాలు క్రింద వెల్లడించబడ్డాయి:

**నగదు విలువ భాగం:** సాంప్రదాయ పాలసీలలో పొదుపు లేదా నగదు విలువ భాగం సరిగ్గా నిర్వచించబడలేదు. ఇది మరణరేటు, వడ్డీ రేట్లు, ఖర్చులు మరియు తయారు చేయబడిన ఇతర పారామితుల (పారామీటర్స్) గురించి తక్కువ పారదర్శకతను చూపిస్తుంది.

**రాబడి రేటు:** సాంప్రదాయ పాలసీలపై రాబడి రేటును నిర్ధారించడం అంత సులభం కాదు ఎందుకంటే కాంట్రాక్ట్ ముగిసినప్పుడు మాత్రమే "లాభం పాలసీల" ప్రయోజనాల విలువను తెలుసుకోవచ్చు. ఇది ఈ పాలసీలను ఇతర ఆర్థిక సాధనాలతో పోల్చడం కష్టతరం చేస్తుంది.

**సరెండర్ విలువ:** నగదు మరియు సరెండర్ విలువలు (ఏ సమయంలోనైనా) వచ్చే విధానం జీవిత బీమా సంస్థచే సెట్ చేయబడుతుంది ఇందులో పారదర్శకత లోపిస్తుంది.

**దిగుబడి:** ఈ పాలసీల దిగుబడి ఇతర పెట్టుబడుల దిగుబడి కంటే చాలా తక్కువగా ఉంటుంది.

3. **సాంప్రదాయేతర పాలసీల ఫీచర్లు:** జీవిత బీమా కంపెనీలు కొన్ని వినూత్న ఫీచర్లతో పాలసీలను రూపొందించడం ప్రారంభించాయి, వాటిలో కొన్ని క్రింద ఇవ్వబడ్డాయి:

   a) **పెట్టుబడి లాభాలతో ప్రత్యక్ష అనుసంధానం:** పెట్టుబడి లాభాలను పొందే ప్రయత్నంలో పెట్టుబడి మార్కెట్ (Capital Market)తో ప్రత్యక్ష అనుసంధానంతో ఉన్న పాలసీలు రూపొందించబడ్డాయి.

   b) **ద్రవ్యోల్బణాన్ని అధిగమించగల విధానాలు: ద్రవ్యోల్బణ రేట్లకు దగ్గరగా రాబడిని అందించడానికి విధానాలు రూపొందించబడ్డాయి. కనీసం ద్రవ్యోల్బణ రేటుకు సమానంగా గానీ, అధిగమించే విధంగా రాబడిని అందించాలని బీమా సంస్థలు ఆలోచించడం ప్రారంభించాయి.**

   c) **ఫ్లెక్సిబిలిటీతో కూడిన పాలసీలు: కస్టమర్‌లు తాము చెల్లించాలనుకుంటున్న ప్రీమియం మొత్తాన్ని (నిర్దిష్ట పరిమితుల్లో)** నిర్ణయించుకోవడానికి అనుమతించే విధానాలు; మరియు వారు కోరుకున్న మరణ ప్రయోజనాలు మరియు నగదు విలువలు రూపొందించబడ్డ పాలసీలు డిజైన్ చేయబడ్డాయి.

d) **సరెండర్ విలువ:** సాంప్రదాయ పాలసీల క్రింద అందుబాటులో ఉన్న సరెండర్ విలువల కంటే మెరుగైన విలువ అందించే పాలసీలు కూడా బీమా సంస్థలచే రూపొందించబడ్డాయి.

ఈ పాలసీలు చాలా ప్రజాదరణ పొందాయి మరియు భారతదేశంతో సహా అనేక దేశాలలో సాంప్రదాయ ఉత్పత్తుల స్థానాన్ని భర్తీ చేయడం ప్రారంభించాయి.

**మిమ్మల్ని పరీక్షించుకోండి 1**

కింది వాటిలో సాంప్రదాయేతర జీవిత బీమా ఉత్పత్తి ఏది?

a. టర్మ్ హామీ
b. సార్వత్రిక జీవిత బీమా
c. ఎండోమెంట్ బీమా
d. మొత్తం జీవితకాల బీమా

---

## B. సాంప్రదాయేతర జీవిత బీమా ఉత్పత్తులు

కొన్ని సాంప్రదాయేతర ఉత్పత్తులు

భారతీయ మార్కెట్‌లో మరియు ఇతర ప్రాంతాలలో ఉద్భవించిన కొన్ని సాంప్రదాయేతర ఉత్పత్తుల గురించి మనం చర్చిద్దాము.

### 1. యూనివర్సల్ లైఫ్ మరియు వేరియబుల్ లైఫ్

యూనివర్సల్ లైఫ్ పాలసీ 1979లో యునైటెడ్ స్టేట్స్‌లో ప్రవేశపెట్టబడింది ఇది చాలా త్వరగా ప్రజాదరణ పొందింది. ఫ్లెక్సిబుల్ ప్రీమియంలు, ఫ్లెక్సిబుల్ ఫేస్ మొత్తం మరియు డెత్ బెనిఫిట్ మొత్తాలు దీని ఫీచర్లు. సాంప్రదాయ పాలసీల మాదిరిగా కాకుండా, కాంట్రాక్టును అమలులో ఉంచడానికి స్థిరమైన ప్రీమియంలను కాలానుగుణంగా చెల్లించవలసి ఉంటుంది, యూనివర్సల్ లైఫ్ పాలసీలు పాలసీదారుని (పరిమితులలోపు) అతను లేదా ఆమె కవరేజ్ కోసం చెల్లించాలనుకుంటున్న ప్రీమియంల మొత్తాన్ని నిర్ణయించుకోడానికి అనుమతిస్తాయి.

వేరియబుల్ లైఫ్ 1977లో యునైటెడ్ స్టేట్స్‌లో ప్రవేశపెట్టబడింది. ఇది ఒక రకమైన "హోల్ లైఫ్" పాలసీ, ఇక్కడ ప్రీమియంలు జమ చేయబడిన ప్రత్యేక పెట్టుబడి ఖాతా యొక్క పెట్టుబడి పనితీరు ప్రకారం పాలసీ యొక్క మరణ ప్రయోజనం (డెత్ బెనిఫిట్) మరియు నగదు విలువ హెచ్చుతగ్గులకు గురవుతుంది.

ఐ.ఆర్.డి.ఎ.ఐ. (యు.ఎల్.ఐ.పి.) రెగ్యులేషన్స్, 2019 జారీ చేసిన తర్వాత, పైన పేర్కొన్న రెండు రకాల ఉత్పత్తుల రూపకల్పన మరియు విక్రయం, వేరియబుల్ ఇన్సూరెన్స్ ప్రోడక్ట్స్ అని పిలువబడే ఈ ఉత్పత్తులు రెండూ భారతదేశంలో నిలిపివేయబడ్డాయి మరియు 2019 నుండి భారతదేశంలో వీటికి అనుమతి లేదు.

## 2. యూనిట్ లింక్డ్ బీమా

యు.ఎల్.ఐ.పి. లు అని కూడా పిలువబడే యూనిట్ లింక్డ్ ప్లాన్‌లు 1960లలో UKలో మొదటిసారిగా ప్రవేశపెట్టబడ్డాయి. అవి నేడు అనేక మార్కెట్‌లలో సాంప్రదాయ ప్రణాళికలను (Traditional plans) స్థానభ్రంశం చేస్తూ అత్యంత ప్రజాదరణ పొందిన మరియు ముఖ్యమైన ఉత్పత్తులలో ఒకటిగా అవతరించాయి.

సాంప్రదాయ ఉత్పత్తుల పరిమితులను అధిగమించడానికి యూనిట్ లింక్డ్ పాలసీలు సహాయపడతాయి.

పాలసీదారు చెల్లించే ప్రీమియం రెండు ప్రధాన భాగాలుగా విభజించబడుతుంది

- బీమా రక్షణను అందించడానికి ఉపయోగించబడే మొదటి భాగం, మరియు
- బీమా చేసిన వ్యక్తి ఎంచుకున్న ఫండ్‌లో పెట్టుబడి పెట్టే రెండవ భాగం

అటువంటి ఒప్పందాల క్రింద ప్రయోజనాలు పూర్తిగా లేదా పాక్షికంగా చెల్లింపు గడువు తేదీన పాలసీదారు ఖాతాకు జమ చేయబడిన యూనిట్ల విలువ ద్వారా నిర్ణయించబడతాయి.

అనేక మార్కెట్‌లలో ఈ పాలసీలు అటాచ్డ్ ఇన్సూరెన్స్ కాంపోనెంట్‌తో పెట్టుబడి సాధనాలుగా ఉంచబడ్డాయి మరియు విక్రయించబడ్డాయి.

బండిల్ చేయబడిన సాంప్రదాయ పొదుపు పాలసీల వలె కాకుండా, యూనిట్ లింక్డ్ కాంట్రాక్ట్‌లు బండిల్ చేయబడవు. బీమా మరియు ఖర్చుల భాగం కోసం చెల్లించాల్సిన ఛార్జీలు స్పష్టంగా పేర్కొనబడినందున వాటి నిర్మాణం పారదర్శకంగా ఉంటుంది.

**రేఖాచిత్రం 1 : ప్రీమియం బ్రేక్-అప్**




ప్రీమియం నుండి ఛార్జీలను తీసివేసిన తర్వాత, మిగిలిన మొత్తం యూనిట్ల రూపంలో పెట్టుబడి పెట్టబడుతుంది.

**యూనిట్ల విలువ**

యూనిట్ల విలువ ఒక నియమం లేదా సూత్రం ద్వారా నిర్వచించబడుతుంది, ఇది ముందుగానే వివరించబడింది. సాధారణంగా యూనిట్ల విలువ నికర ఆస్తి విలువ (ఎన్‌ఎవి) ద్వారా ఇవ్వబడుతుంది, ఇది ఫండ్ పెట్టుబడి పెట్టబడిన ఆస్తుల మార్కెట్ విలువను ప్రతిబింబిస్తుంది. ఫార్ములాను అనుసరించడం ద్వారా వేర్వేరు వ్యక్తులు ఒకేరకమైన ప్రయోజనాలను పొందవచ్చు.

ఫార్ములా క్రింది విధంగా ఉంది:

నికర ఆస్తి విలువ [ఎన్‌ఎవి] = ఫండ్ యొక్క ఆస్తుల మార్కెట్ విలువ/ నిధుల యూనిట్ల సంఖ్య

అందువల్ల, పాలసీదారు ప్రయోజనాలు జీవిత బీమా కంపెనీ అంచనాలపై ఆధారపడి ఉండవు.

యూనిట్ లింక్డ్ పాలసీలు పాలసీ హోల్డర్‌లు వివిధ రకాల ఫండ్‌ల నుండి యూనిట్లను ఎంచుకోవడానికి అవకాశమిస్తాయి. ప్రతి ఫండ్ వేర్వేరు పోర్ట్‌ఫోలియో మిశ్రమాన్ని కలిగి ఉంటుంది. పెట్టుబడిదారుడు దిగువ నిర్వచించబడిన డెబిట్, బ్యాలెన్స్‌డ్ మరియు ఈక్విటీ ఫండ్‌ల యొక్క విస్తృత ఎంపిక మధ్య ఎంచుకోవచ్చు. ఈ విస్తృత వర్గాలలో కూడా ఇతర రకాల ఎంపికలు ఉండవచ్చు.

| ఈక్విటీ ఫండ్ | డెట్ ఫండ్ | బ్యాలెన్స్‌డ్ ఫండ్ | మనీ మార్కెట్ ఫండ్ |
|---|---|---|---|
| ఈ ఫండ్ డబ్బులో ఎక్కువ భాగాన్ని ఈక్విటీ మరియు ఈక్విటీ సంబంధిత సాధనాల్లో పెట్టుబడి పెడుతుంది. | ఈ ఫండ్ డబ్బులో ఎక్కువ భాగాన్ని ప్రభుత్వం బాండ్లు, కార్పొరేట్ బాండ్లు, ఫిక్సెడ్ డిపాజిట్లు మొదలైనవాటిలో పెట్టుబడి పెడుతుంది. | ఈ ఫండ్ ఈక్విటీ మరియు డెబిట్ సాధనాల మిశ్రమంలో పెట్టుబడి పెడుతుంది | ఈ ఫండ్ ప్రధానంగా ట్రెజరీ బిల్లులు, డిపాజిట్ సర్టిఫికెట్లు, కమర్షియల్ పేపర్ మొదలైన సాధనాల్లో డబ్బును పెట్టుబడి పెడుతుంది.. |

ఒకటి లేదా అంతకంటే ఎక్కువ ఫండ్‌ల పనితీరు సరిగ్గా లేనట్లయితే, ఒక రకమైన ఫండ్ నుండి మరొకదానికి మారే అవకాశం కూడా ఉంది. దీనిని స్విచ్చింగ్ అంటారు.

యు.ఎల్.ఐ.పి పాలసీల యొక్క కొన్ని నిర్దిష్ట లక్షణాలు క్రింద ఇవ్వబడ్డాయి:

**i. యూనిట్లుగా మార్చి ఉండడం**

యు.ఎల్.ఐ.పి పాలసీల కింద ప్రయోజనాలు క్లెయిమ్ చెల్లింపు గడువు తేదీలో పాలసీదారు ఖాతాలో జమ చేయబడిన యూనిట్ల విలువను బట్టి నిర్ణయించబడతాయి. పెట్టుబడి నిధిని అనేక సమాన భాగాలుగా విభజించడం ద్వారా ఒక యూనిట్ సృష్టించబడుతుంది.

**ii. పారదర్శక నిర్మాణం**

యు.ఎల్.ఐ.పి లలో బీమా కవర్ మరియు ఖర్చుల కోసం ఛార్జీలు స్పష్టంగా పేర్కొనబడ్డాయి. ఈ ఛార్జీలు ప్రీమియం నుండి తీసివేయబడిన తర్వాత, ఖాతా యొక్క బ్యాలెన్స్ మరియు దాని నుండి వచ్చే ఆదాయం యూనిట్లలో పెట్టుబడి పెట్టబడతాయి.

**iii. ధర నిర్ణయించడం**

యు.ఎల్.ఐ.పి ల కింద, బీమా చేసిన వ్యక్తి అతను/ఆమె క్రమ వ్యవధిలో చెల్లించగల ప్రీమియం మొత్తాన్ని నిర్ణయిస్తారు.

అన్ని జీవిత బీమా పాలసీలలో, ప్రారంభ ఖర్చులు చాలా ఎక్కువగా ఉంటాయి. సాంప్రదాయ పాలసీల లో ఈ ఖర్చులను తీర్చడానికి ప్రీమియం ఛార్జీలు పాలసీ వ్యవధి అంతటా విస్తరించి ఉంటాయి.

యు.ఎల్.ఐ.పి ల విషయంలో, అవి ప్రారంభ ప్రీమియంల నుండి తీసివేయబడతాయి. ఇది పెట్టుబడి కోసం కేటాయించిన మొత్తాన్ని గణనీయంగా తగ్గిస్తుంది. అందుకే పాలసీ ప్రారంభం నుంచి కొద్ది సంవత్సరాల వరకూ చెల్లించిన ప్రీమియంలకు సంబంధించి ప్రయోజనాల విలువ చాలా తక్కువగా ఉంటుంది.

**iv. మరణ తరువాత వచ్చే బీమా ప్రయోజనం**

సాంప్రదాయ పాలసీలలో కాకుండా, యు.ఎల్.ఐ.పి పాలసీలలో డెత్ బెనిఫిట్ మొత్తం చెల్లించిన ప్రీమియంల గుణకారం. పాలసీ వ్యవధిలో మరణించిన సందర్భంలో, లబ్ధిదారుడికి హామీ మొత్తం చెల్లించబడుతుంది [ఇది ప్రీమియం యొక్క గుణకం] లేదా ఫండ్ విలువ (యూనిట్ ధర యూనిట్ల సంఖ్యతో గుణించబడుతుంది) ఏది ఎక్కువ అది అతను లేదా ఆమెకు ఇవ్వబడుతుంది.

**v. పెట్టుబడి రిస్క్ భరించటం**

యూనిట్ల విలువ జీవిత బీమా సంస్థ యొక్క పెట్టుబడుల విలువపై ఆధారపడి ఉంటుంది, అవి హామీ ఇవ్వబడవు.

జీవిత బీమా సంస్థ, పోర్ట్‌ఫోలియోను సమర్థవంతంగా నిర్వహించాలని భావిస్తున్నప్పటికీ, యూనిట్ విలువలకు సంబంధించి ఎలాంటి హామీ ఇవ్వదు. అందువల్ల, పెట్టుబడి నష్టాన్ని పాలసీదారు/యూనిట్ హోల్డర్ భరిస్తారు.

**మిమ్మల్ని పరీక్షించుకోండి 2**

కింది స్టేట్‌మెంట్‌లలో ఏది తప్పు?

I. వేరియబుల్ జీవిత బీమా అనేది తాత్కాలిక జీవిత బీమా పాలసీ

II. వేరియబుల్ జీవిత బీమా అనేది శాశ్వత జీవిత బీమా పాలసీ

III. పాలసీకి నగదు విలువ ఖాతా ఉంది

IV. పాలసీ కనీస మరణ ప్రయోజన హామీని అందిస్తుంది

---

**సారాంశం**

- జీవిత బీమా పాలసీలకు సంబంధించి ఒక క్లిష్టమైన ఆందోళన ఆర్థిక మార్కెట్‌ప్లేస్‌లోని ఇతర ఆస్తులతో పోల్చదగిన పోటీ రేటును ఇవ్వడం.
- సాంప్రదాయేతర జీవిత ఉత్పత్తుల పెరుగుదలకు దారితీసిన కొన్ని ధోరణులు బండిలింగ్ చేయకపోవడం, పెట్టుబడి అనుసంధానం మరియు పారదర్శకత ఉన్నాయి.

- యూనివర్సల్ లైఫ్ ఇన్సూరెన్స్ అనేది శాశ్వత జీవిత బీమా యొక్క ఒక రూపం, దాని సౌకర్యవంతమైన ప్రీమియంలు, ఫ్లెక్సిబుల్ ఫేస్ మొత్తం మరియు డెత్ బెనిఫిట్ మొత్తాలు మరియు దాని ధర కారకాల యొక్క అన్‌బండ్లింగ్ లక్షణాల ద్వారా వర్గీకరించబడుతుంది.
- యు.ఎల్.ఐ.పి లు అనేక మార్కెట్లలో సాంప్రదాయ ప్రణాళికలను భర్తీ చేస్తూ అత్యంత ప్రజాదరణ పొందిన మరియు ముఖ్యమైన ఉత్పత్తులలో ఒకటిగా మారాయి.
- జీవిత బీమా సంస్థ యొక్క పెట్టుబడి పనితీరు యొక్క ప్రయోజనాలను నేరుగా మరియు తక్షణమే క్యాష్ చేసుకునేందుకు యు.ఎల్.ఐ.పి లు అవకాశాలను అందిస్తాయి.

---

**కీలక నిబంధనలు**

1. సార్వత్రిక జీవిత బీమా
2. వేరియబుల్ జీవిత బీమా
3. యూనిట్ లింక్డ్ బీమా
4. నికర ఆస్తి విలువ

---

**మిమ్మల్ని పరీక్షించుకోవడానికి సమాధానాలు**

**సమాధానం 1** - సరైన ఎంపిక II.

**సమాధానం 2** - సరైన ఎంపిక I

---

# అధ్యాయం L-05

# జీవిత బీమా అనువర్తనాలు

**అధ్యాయం యొక్క పరిచయం**

జీవిత బీమా కేవలం వ్యక్తుల అకాల మరణం వలన సంభవించే ఆర్థిక నష్టాలను పూడ్చటమే కాకుండా దీనికి ఇతర అప్లికేషన్లు కూడా ఉన్నాయి. దీనిని అప్డేట్ చేసి ఇన్సూరెన్స్ బెనిఫిట్స్ ఫలితంగా ట్రస్టీ ఏర్పరచవచ్చు. పరిశ్రమల యొక్క ముఖ్య సిబ్బందిని కవర్ చేసే పాలసీని రూపొందించడానికి మరియు తనఖాలను రీడీమ్ చేయడానికి కూడా ఇది వర్తించబడుతుంది. మేము జీవిత బీమా యొక్క ఈ వివిధ అప్లికేషన్లను క్లుప్తంగా వివరించాము.

**అభ్యాస ఫలితాలు**

A. వివాహిత మహిళల ఆస్తి చట్టం, 1874

B. ప్రధానవ్యక్తి బీమా

C. తనఖా విముక్తి బీమా

## A. జీవిత బీమా అనువర్తనాలు

### 1. వివాహిత మహిళల ఆస్తి చట్టం

వివాహిత మహిళల ఆస్తి చట్టం, 1874లోని సెక్షన్ 6, జీవిత బీమా పాలసీ కింద ప్రయోజనాలను బీమాదారుని భార్య మరియు పిల్లలకు సురక్షితమైన పద్ధతిలో అందజేయడానికి ట్రస్ట్‌ను ఏర్పాటు చేయడం ద్వారా ప్రయత్నిస్తుంది.

**రేఖాచిత్రం 1:** ఎమ్.డబ్ల్యు.పి చట్టం కింద లబ్ధిదారులు




వివాహితుడు తన స్వంత జీవితానికి సంబంధించిన పాలసీని తీసుకున్నప్పుడు మరియు అది అతని భార్య లేదా అతని పిల్లల ప్రయోజనాల కోసం మాత్రమే ఉంచబడుతుందని అటువంటి పాలసీ గురించి స్పష్టంగా ఈ సెక్షన్ వ్యక్తీకరిస్తుంది మరియు వారి ప్రయోజనాల కోసం ట్రస్టుగా ఉంటుంది. అటువంటి పాలసీ ద్వారా వచ్చే ఆదాయం, ట్రస్ట్ యొక్క ఉద్దేశ్యం ఉన్నంతకాలం, భర్త లేదా అతని రుణదాతల నియంత్రణలో గానీ లేదా అతని ఆస్తిలో భాగంగా గానీ ఉండదు.

ఎమ్.డబ్ల్యు.పి చట్టం ప్రకారం పాలసీ యొక్క లక్షణాలు

i. ప్రతి పాలసీ ప్రత్యేక ట్రస్ట్‌గా ఉంటుంది. భార్య లేదా బిడ్డ (18 ఏళ్లు పైబడినవారు) ట్రస్టీగా ఉండవచ్చు.

ii. పాలసీ కోర్టు అటాచ్మెంట్లు, రుణదాతలు మరియు జీవిత బీమా చేసినవారి నియంత్రణకు లోబడదు.

iii. దావా డబ్బు ధర్మకర్తలకు (ట్రస్టీలకు) చెల్లించబడుతుంది.

iv. పాలసీని సరెండర్ చేయడం సాధ్యం కాదు మరియు నామినేషన్ లేదా అసైన్‌మెంట్ అనుమతించబడదు.

v. పాలసీ కింద ప్రయోజనాలను స్వీకరించడానికి మరియు నిర్వహించడానికి పాలసీదారు ప్రత్యేక ట్రస్టీని నియమించకపోతే, పాలసీ కింద పొందబడిన మొత్తం బీమా అమలు చేయబడిన కార్యాలయం ఉన్న రాష్ట్ర అధికారిక ట్రస్టీకి చెల్లించబడుతుంది.

**లాభాలు**

ట్రస్ట్ ఉపసంహరించుకోలేని లేదా సవరించలేని డీడ్ గా చేయబడుతుంది. ఇందులో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ బీమా పాలసీలు ఉండవచ్చు. లబ్ధిదారుల తరపున బీమా నుండి లభించే మొత్తాన్ని పెట్టుబడి పెట్టడంతో సహా ట్రస్ట్ ఆస్తిని నిర్వహించడానికి బాధ్యత వహించే ట్రస్టీని నియమించడం చాలా ముఖ్యం. ఈ ప్రయోజనాలు భవిష్యత్ లో రాబోయే రుణదాతలకు కూడా సురక్షితం.

**2. కీ-మాన్ ఇన్సూరెన్స్**

కీమాన్ బీమా అనేది వ్యాపార బీమా యొక్క ముఖ్యమైన రూపం

**నిర్వచనం**

కీ-మ్యాన్ ఇన్సూరెన్స్ అనేది వ్యాపారంలో ఒక ముఖ్యమైన సభ్యుని మరణం లేదా అతను పనిచేయలేని కారణంగా వ్యాపారంలోను ఏర్పడే ఆర్థిక నష్టాలు భర్తీ చేయడానికి తీసుకున్న బీమా పాలసీగా వర్ణించవచ్చు.

అనేక వ్యాపారాలు దాని లాభాలలో ప్రధాన భాగానికి బాధ్యత వహించే ముఖ్య వ్యక్తులను కలిగి ఉంటాయి లేదా సంస్థకు కీలకమైన మరియు భర్తీ చేయడం కష్టతరమైన నైపుణ్యాలను కలిగి ఉండే వ్యక్తులను. వ్యాపార కొనసాగింపును సులభతరం చేయడానికి మరియు కీలకమైన వ్యక్తిని కోల్పోయినప్పుడు కలిగే ఖర్చులు ఉంటాయి మరియు నష్టాలను భర్తీ చేయడానికి కీ మ్యాన్ బీమాను యజమానులు కీలక వ్యక్తుల జీవితాలపై తీసుకుంటారు. కీమాన్ ఇన్సూరెన్స్ అసలు నష్టాలను భర్తీ చేయలేదు కానీ బీమా పాలసీలో పేర్కొన్న విధంగా నిర్దిష్ట ద్రవ్య మొత్తంతో నష్టాన్ని భర్తీ చేస్తుంది.

కీమ్యాన్ ఇన్సూరెన్స్ అనేది టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీగా అనుమతించబడుతుంది, ఇక్కడ బీమా మొత్తం కీలక వ్యక్తి యొక్క సొంత ఆదాయంతో కాకుండా కంపెనీ లాభదాయకతతో ముడిపడి ఉంటుంది. ప్రీమియం కంపెనీ చెల్లిస్తుంది. కీలక వ్యక్తి మరణిస్తే, ప్రయోజనం కంపెనీకి చెల్లించబడుతుంది. కీమాన్ ఇన్సూరెన్స్ ద్వారా వచ్చే ఆదాయం పై పన్ను కంపెనీకి విధించబడుతుంది.

**a) ఎవరు కీలక వ్యక్తి (కీమాన్) కావచ్చు?**

వ్యాపారంతో నేరుగా సంబంధం ఉన్న ఎవరైనా కీలక వ్యక్తి కావచ్చు, ఎవరిని కోల్పోతే వచ్చే నష్టం వ్యాపారానికి ఆర్థిక ఒత్తిడిని కలిగిస్తుంది. ఉదాహరణకు, వ్యక్తి కంపెనీ డైరెక్టర్, భాగస్వామి, కీలక విక్రయ వ్యక్తి, కీలక ప్రాజెక్ట్ మేనేజర్ లేదా కంపెనీకి ప్రత్యేకంగా విలువైన నిర్దిష్ట నైపుణ్యాలు లేదా పరిజ్ఞానం ఉన్న వ్యక్తి కావచ్చు.

**b) బీమా చేయదగిన నష్టాలు**

కీ పర్సన్ ఇన్సూరెన్స్ పరిహారాన్ని అందించే కొన్ని నష్టాలు క్రింద వివరించబడ్డాయి:

i. ఒక కీలకమైన వ్యక్తి పని చేయలేనప్పుడు, తాత్కాలిక సిబ్బందిని అందించడానికి మరియు అవసరమైతే భర్తీకి రిక్రూట్‌మెంట్ మరియు శిక్షణకు ఆర్థిక సహాయం చేయడానికి, పొడిగించిన కాలానికి సంబంధించిన నష్టాలు

ii. లాభాలను రక్షించడానికి బీమా. ఉదాహరణకు, కోల్పోయిన అమ్మకాల నుండి కోల్పోయిన ఆదాయాన్ని భర్తీ చేయడం, కీలక వ్యక్తి పాల్గొన్న ఏదైనా వ్యాపార ప్రాజెక్ట్ ఆలస్యం లేదా రద్దు చేయడం వల్ల కలిగే నష్టాలు, విస్తరించే అవకాశాన్ని కోల్పోవడం, ప్రత్యేక నైపుణ్యాలను లేదా పరిజ్ఞానం కోల్పోవడం

**3. తనఖా విముక్తి బీమా (ఎమ్.ఆర్.ఐ.)**

ఒక వ్యక్తి ఆస్తిని కొనుగోలు చేయడానికి రుణం తీసుకుంటే, రుణ ఏర్పాటులో భాగంగా బ్యాంకు తనఖా విముక్తి బీమా కోసం చెల్లించవలసి ఉంటుంది. "తనఖా విముక్తి బీమా" అనేది "క్రెడిట్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ"గా ప్రముఖంగా సూచించబడుతుంది.

**a) ఎమ్.ఆర్.ఐ. అంటే ఏమిటి?**

ఇది గృహ రుణ గ్రహీతలకు ఆర్థిక రక్షణను అందించే బీమా పాలసీ. ఇది ప్రాథమికంగా తనఖా రుణం పూర్తిగా తిరిగి చెల్లించకముందే అతను/ఆమె మరణిస్తే, దాని మీద ఉన్న బ్యాలెన్స్‌ను చెల్లించడానికి తనఖా తగ్గించే జీవిత బీమా పాలసీ. దీనిని లోన్ ప్రొటెక్టర్ పాలసీ అని పిలవవచ్చు. పాలసీదారుడు ఊహించని విధంగా మరణించిన సందర్భంలో వారి రుణాలను క్లియర్ చేయడంలో వారిపై ఆధారపడిన వారికి సహాయం అవసరమయ్యే వ్యక్తులకు ఈ ప్లాన్ అనుకూలంగా ఉంటుంది.

**b) లక్షణాలు**

పాలసీ వ్యవధిలో బీమా కవరేజ్ స్థిరంగా ఉండే టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీలా కాకుండా ఈ పాలసీ కింద బీమా కవర్ ప్రతి సంవత్సరం తగ్గుతుంది.

**మిమ్మల్ని పరీక్షించుకోండి 1**

తనఖా విముక్తి బీమా వెనుక ఉన్న లక్ష్యం ఏమిటి?

I. చౌకైన తనఖా రేట్లను సులభతరం చేయడం

II. గృహ రుణ గ్రహీతలకు ఆర్థిక రక్షణను అందించండి

III. తనఖా పెట్టిన ఆస్తి విలువను రక్షించడం

IV. డిఫాల్ట్ విషయంలో తొలగింపు నుండి తప్పించుకోవడం

## సారాంశం

- వివాహిత మహిళల ఆస్తి చట్టం, 1874లోని సెక్షన్ 6 భార్య మరియు పిల్లలకు జీవిత బీమా పాలసీ కింద ప్రయోజనాల భద్రతను అందిస్తుంది.
- ఎమ్.డబ్ల్యు.పి. చట్టం ప్రకారం అమలు చేయబడిన పాలసీ కోర్టు జోడింపులు (అటాచ్మెంట్లు), రుణదాతలు మరియు జీవిత బీమా చేసినవారి నియంత్రణకు మించినది.
- కీమాన్ బీమా అనేది వ్యాపార బీమా యొక్క ముఖ్యమైన రూపం. వ్యాపారంలో ఒక ముఖ్యమైన సభ్యుని మరణం లేదా పొడిగించిన సామర్థ్యం నుండి ఉత్పన్నమయ్యే ఆర్థిక నష్టాలను భర్తీ చేయడానికి వ్యాపారం ద్వారా తీసుకున్న బీమా పాలసీగా దీనిని వర్ణించవచ్చు.
- తనఖా విముక్తి బీమా అనేది ప్రాథమికంగా తనఖా పెట్టేవాడు తీసుకొన్న తగ్గుతున్న టర్మ్ బీమా తనఖా రుణం పూర్తిగా తిరిగి చెల్లించకముందే అతను/ఆమె మరణిస్తే, తనఖా రుణంపై ఉన్న బ్యాలెన్స్‌ను తిరిగి చెల్లించడానికి తీసుకున్న జీవిత బీమా పాలసీ.

## కీలక నిబంధనలు

1. వివాహిత మహిళల ఆస్తి చట్టం
2. ప్రధానవ్యక్తి బీమా
3. తనఖా విముక్తి బీమా

## మిమ్మల్ని పరీక్షించుకోవడానికి సమాధానాలు

**సమాధానం 1** - సరైన ఎంపిక II.

# అధ్యాయం L-06

# జీవిత బీమాలో ధర మరియు మదింపు

**అధ్యాయం పరిచయం**

ఈ అధ్యాయం యొక్క లక్ష్యం జీవిత బీమా ఒప్పందాల యొక్క ధర, అలాగే ప్రయోజనాలకు సంబంధించిన ప్రాథమిక అంశాలనీ నేర్చుకునేవారికి పరిచయం చేయడం. మనం ముందుగా ప్రీమియంని ఏర్పరిచే అంశాలను గురించి చర్చిస్తాము, ఆ తర్వాత మిగులు (సర్ప్లస్) గురించీ, బోనస్ భావన (కాన్సెప్ట్) గురించీ చర్చిద్దాం.

**మీరు ఇవి నేర్చుకుంటారు**

A. బీమా ధర - ప్రాథమిక అంశాలు

B. మిగులు (సర్ప్లస్) మరియు బోనస్

## A. బీమా ధర - ప్రాథమిక అంశాలు

### 1. ప్రీమియం

సాధారణ భాషలో, ప్రీమియం అనే పదం బీమా పాలసీని కొనుగోలు చేయడానికి బీమా చేసిన వ్యక్తి చెల్లించే ధరని సూచిస్తుంది. ఇది సాధారణంగా అష్యూర్ చేయబడిన మొత్తానికి ప్రతి వెయ్యి రూపాయలకీ ప్రీమియం రేటుగా నిర్ధారించబడుతుంది. ప్రీమియం రేట్లు అనేవి బీమా చేసే వ్యక్తి వయస్సు, అలాగే ఆ వ్యక్తి ఎంపిక చేసుకున్న ప్లాన్‌పై ఆధారపడి ఉంటాయి.

ఈ ప్రీమియం రేట్లు బీమా కంపెనీల వద్ద అందుబాటులో ఉండే రేట్ల టేబుల్స్ రూపంలో అందుబాటులో ఉంటాయి.

చిత్రం 1: **ప్రీమియం**




ఈ టేబుల్స్‌లో ప్రింట్ చేయబడిన ధరలను "ఆఫీస్ ప్రీమియంలు" అని అంటారు. అవి చాలా సందర్భాలలో టెర్మ్ అంతా ఒకే విధంగా ఉంటాయి, అలాగే అవి యాన్యువల్ (వార్షిక) రేటుగా ఉంటాయి.

**ఉదాహరణ**

ఫలానా వయస్సు కోసం ఇరవై సంవత్సరాల ఎండోమెంట్ పాలసీకి ప్రీమియం రూ. 4,800 అయితే, ఇరవై సంవత్సరాల పాటు ప్రతి సంవత్సరం రూ. 4,800 చెల్లించాలి.

అయితే మొదటి కొన్ని సంవత్సరాల వరకు మాత్రమే ప్రీమియంలు చెల్లించే కొన్ని పాలసీలను కలిగి ఉండే అవకాశం ఉంది. సింగిల్ ప్రీమియం కాంట్రాక్టులను కలిగి ఉన్న కంపెనీలు కూడా ఉంటాయి. వీటిలో కాంట్రాక్ట్ ప్రారంభంలో ఒక ప్రీమియం మాత్రమే చెల్లించబడుతుంది. ఈ పాలసీలు సాధారణంగా పెట్టుబడి ఆధారితమైనవి.

**2. రాయితీలు (రిబేట్లు)**

జీవిత బీమా కంపెనీలు చెల్లించాల్సిన ప్రీమియంపై కొన్ని రకాల రాయితీలను కూడా అందించవచ్చు. అటువంటి రెండు రాయితీలు ఇవి:

- ✓ **సమ్ అష్యూర్డ్** కి
- ✓ **ప్రీమియం మోడ్** కి

**సమ్ అష్యూర్డ్ లో రాయితీ**

ఎక్కువ **సమ్ అష్యూర్డ్** ఉన్న బీమా పాలసీలను కొనుగోలు చేసిన వారి **సమ్** అష్యూర్డ్ కి రాయితీ అందించబడుతుంది. అధిక విలువ కలిగిన పాలసీలకు సర్వీస్ చేసేటప్పుడు బీమా సంస్థ పొందే లాభాలను కస్టమర్‌కు బదిలీ చేసే మార్గంగా ఇది అందించబడుతుంది. పాలసీ రూ.50,000 అయినా లేదా రూ. 5,00,000 అయినా ప్రాసెస్ చేయడానికి అవసరమైన శ్రమ, ఖర్చు ఒకే విధంగా ఉంటుందనేది ఇక్కడ లాజిక్. కానీ అధిక మొత్తం సమ్ అష్యూర్డ్ పాలసీలు ఎక్కువ ప్రీమియం ఆర్జిస్తాయి, అలాగే ఎక్కువ లాభాలను ఇస్తాయి.

**ప్రీమియం మోడ్ కి రాయితీ**

అలాగే **ప్రీమియం మోడ్‌కు** రిబేట్‌ని అందిస్తుంది. జీవిత బీమా కంపెనీలు ప్రీమియంలను వార్షిక, అర్ధ వార్షిక, త్రైమాసిక లేదా నెలవారీ ప్రాతిపదికన చెల్లించడానికి అనుమతించవచ్చు. ఎంత తరచు మోడ్ ఉంటుందో కలెక్షన్ కోసం, అకౌంటింగ్ కోసం ప్రీమియం వసూలు, అడ్మినిస్ట్రేటివ్ ఖర్చులు కూడా అంత ఎక్కువగానూ ఉంటాయి. పైగా వార్షిక మోడ్‌లో ఉంటే, ఇన్సూరర్ (బీమా సంస్థ) ఆ అమౌంట్‌ని సంవత్సరమంతా ఉపయోగించుకోవచ్చు అలాగే దానిపై వడ్డీని కూడా పొందవచ్చు. అందువల్ల బీమా సంస్థలు వీటిపై రాయితీని అనుమతించి వార్షిక మరియు అర్ధ వార్షిక మోడ్‌ల ద్వారా చెల్లింపును ప్రోత్సహిస్తాయి. నెలవారీ చెల్లింపుల మోడ్ (విధానం)లో అదనపు అడ్మినిస్ట్రేటివ్ ఖర్చులను కవర్ చేయడానికి వారు కొంచెం అదనంగా వసూలు చేయవచ్చు.

## 3. అదనపు ఛార్జీలు

అదనపు రిస్కు కలిగించే ఏవైనా ముఖ్యమైన కారకాలకు లోబడి ఉండని వ్యక్తుల కోసం టాబ్యులర్ ప్రీమియం ఛార్జ్ చేయబడుతుంది. వారిని **ప్రామాణిక జీవితాలు (standard lives) అని పిలుస్తారు,** అలాగే వసూలు చేసే రేట్లను ఆర్డినరీ రేట్లు అని అంటారు.

బీమా ప్రపోజల్ చేస్తున్న వ్యక్తి, గుండె జబ్బులు లేదా మధుమేహం వంటి ప్రాణాంతక వ్యాధులతో గానీ, కొన్ని రకాల ఆరోగ్య సమస్యలతో గానీ బాధపడుతుంటే అతను లేదా ఆమె సబ్ స్టాండర్డ్ వ్యక్తిగా పరిగణించబడతారు.

అలాంటి కేస్‌లో హెల్త్ ఎక్స్‌ట్రా (ఆరోగ్యపరంగా అదనం) అనే పేరుతో ఎక్స్‌ట్రా ప్రీమియం విధించాలని బీమా సంస్థ నిర్ణయించుకోవచ్చు. అదేవిధంగా సర్కస్ అక్రోబాట్ వంటి ప్రమాదకరమైన వృత్తిలో ఉన్న వారికి ఆక్యుపేషనల్ ఎక్స్‌ట్రా (వృత్తిపరమైన అదనపు అదనపు ఆరోగ్యం) పేరిట ప్రీమియం విధించబడవచ్చు. టాబ్యులర్ ప్రీమియం కంటే ఈ ఎక్స్‌ట్రాలున్న ప్రీమియంలు ఎక్కువగా ఉంటాయి.

అలాగే, బీమా కంపెనీ (ఇన్సూరర్) పాలసీ క్రింద నిర్దిష్ట అదనపు ప్రయోజనాలను అందించవచ్చు, ఇవి అదనపు ప్రీమియం చెల్లింపుపై అందుబాటులో ఉంటాయి.

**ఉదాహరణ**

జీవిత బీమా సంస్థ డబుల్ యాక్సిడెంట్ బెనిఫిట్ లేదా DABని అందించవచ్చు (ప్రమాదం కారణంగా మరణం సంభవించినట్లయితే, బీమా మొత్తం రెండింతల క్లెయిమ్ చెల్లించబడుతుంది). దీని కోసం ఇది హామీ ఇవ్వబడిన అమౌంట్ (సమ్ అష్యూర్డ్) లో ప్రతి వెయ్యి రూపాయలకి ఒక రూపాయి అదనపు ప్రీమియంగా వసూలు చేయవచ్చు.

అదేవిధంగా సమ్ అష్యూర్డ్‌లో ప్రతి వెయ్యి రూపాయలకీ కొంత అదనంగా చెల్లించడం ద్వారా శాశ్వత అంగవైకల్య ప్రయోజనం లేదా Permanent Disability Benefit (PDB) గా పిలవబడే ఒక బెన్‌ఫిట్ ని పొందడానికి పొందవచ్చు.

## 4. ప్రీమియం నిర్ణయించడం

ప్రీమియం టేబుల్స్‌లో అందించబడిన రేట్లని జీవిత బీమా సంస్థలు ఎలా నిర్ణయిస్తాయో ఇప్పుడు పరిశీలిద్దాం. ఈ పనిని యాక్చువరీ నిర్వహిస్తుంది. టర్మ్ ఇన్సూరెన్స్, హోల్ లైఫ్ మరియు ఎండోమెంట్ వంటి సాంప్రదాయిక జీవిత బీమా పాలసీల విషయంలో ప్రీమియం సెట్ చేసే ప్రక్రియ ఈ క్రింది అంశాల్ని పరిగణనలోకి తీసుకుంటుంది:

- ✓ మరణరేటు (Mortality)
- ✓ వడ్డీ (Interest)
- ✓ నిర్వహణ ఖర్చులు (Expenses of management)
- ✓ నిల్వలు (Reserves)
- ✓ బోనస్ లోడింగ్ (Bonus loading)

చిత్రం 2: **ప్రీమియంలోని భాగాలు (Components of Premium)**




మొదటి రెండు అంశాలు మనకు నికర ప్రీమియాన్ని అందిస్తాయి. నికర ప్రీమియమ్‌కి ఇతర మూలకాలను చేరిస్తే ('లోడింగ్' అని కూడా పిలుస్తారు) మనం స్థూల లేదా ఆఫీస్ ప్రీమియం పొందుతాము.

a) మరణరేటు **మరియు వడ్డీ**

ప్రీమియంలలో మరణరేటు మొదటి అంశం. ఇది ఒక నిర్దిష్ట సంవత్సరంలో ఒక నిర్దిష్ట వయస్సు గల వ్యక్తి చనిపోయే అవకాశం లేదా సంభావ్యత. ఒక వ్యక్తి మరణం ఎప్పుడు సంభవిస్తుందనేది అంచనా వేయడానికి, "మోర్టాలిటీ టేబుల్స్" ఉపయోగించబడతాయి.

| **ఉదాహరణ** |
|---|

35 ఏళ్ల వయస్సులో మరణాల రేటు 0.0035 అయితే, 35 ఏళ్ల వయస్సులో జీవించి ఉన్న ప్రతి 1000 మందిలో 3.5 మంది (లేదా 10,000 మందిలో 35 మంది) 35 మరియు 36 ఏళ్ల మధ్య చనిపోతారని సూచిస్తుంది.

వివిధ వయస్సుల వారి మరణాల ధరను లెక్కించడానికి టేబుల్‌ను ఉపయోగించవచ్చు. ఉదాహరణకు 35 ఏళ్ల వయస్సులో 0.0035 రేటు ఇవ్వబడిందంటే దానర్థం 0.0035 x 1000 (సమ్ అష్యూర్డ్) = రూ. ప్రతి వెయ్యి సమ్ అష్యూర్డ్ కి 3.50 ఇన్సూరెన్సు ధర (Insurance cost) అవుతుంది.

పై ధరను "రిస్క్ ప్రీమియం" అని కూడా పిలుస్తారు. అధిక వయస్సుల వారికి రిస్క్ ప్రీమియం ఎక్కువగా ఉంటుంది.

---

**ఉదాహరణ**

మనం ఐదు సంవత్సరాల తర్వాత రూ. 5 వేల బీమా సొమ్ము చెల్లించాల్సి ఉండి, దానికి 6% వడ్డీ రేటును ఉంటుందని అనుకుంటే, 5 రూపాయలు ప్రస్తుత విలువ, 5 సంవత్సరాల తర్వాత చెల్లించవలసిన మొత్తం $5 \times 1/ (1.06)^5 = 3.74$.

6% కి బదులుగా మనం 10% అనుకుంటే, ప్రస్తుత విలువ కేవలం 3.10 మాత్రమే. మరో విధంగా చెప్పాలంటే, అంచనా వేసే వడ్డీ రేటు ఎంత ఎక్కువగా ఉంటే, ప్రస్తుత విలువ అంత తక్కువగా ఉంటుంది.

---

మరణరేటు మరియు వడ్డీ గురించి మనం బాగా అధ్యయనం చేస్తే మనం రెండు ప్రధాన విషయాలు తెలుసుకుంటాం

- ✓ మోర్టాలిటీ టేబుల్‌లో మరణాల రేటు ఎంత ఎక్కువగా ఉంటే, ప్రీమియంలు కూడా అంత ఎక్కువగా ఉంటాయి
- ✓ ఎంత ఎక్కువ వడ్డీ రేటు అంచనా వేయబడితే, అంత తక్కువ ప్రీమియం ఉంటుంది

**నికర ప్రీమియం (Net premium)**

మరణరేటు, వడ్డీల అంచనాలు (ఎస్టిమేట్స్) "నెట్ (నికర) ప్రీమియం" ఎంత ఉండాలో తెలియజేస్తాయి

**స్థూల ప్రీమియం (Gross premium)**

స్థూల ప్రీమియం అనేది నికర ప్రీమియం మరియు లోడింగ్‌గా వ్యవహరింపబడే ఒక అమౌంట్. ఈ లోడింగ్ అమౌంట్‌ని నిర్ణయించేటప్పుడు గుర్తుంచుకోవలసిన మూడు పరిగణనలు లేదా మార్గదర్శక సూత్రాలు ఇలా ఉంటాయి :

**b) ఖర్చులు మరియు నిల్వలు (Expenses and reserves)**

జీవిత బీమా సంస్థలు (Life insurers) ఈ క్రింది ఖర్చులతో సహా వివిధ రకాల నిర్వహణ ఖర్చులను భరించవలసి ఉంటుంది:

- ✓ ఏజెంట్ల శిక్షణ మరియు నియామకం,
- ✓ ఏజెంట్ల కమీషన్లు,
- ✓ సిబ్బంది జీతాలు,
- ✓ కార్యాలయ వసతి,
- ✓ ఆఫీసు స్టేషనరీ,
- ✓ విద్యుత్ ఛార్జీలు,
- ✓ ఇతర చిల్లర ఖర్చులు మొదలైనవి.

ఇవన్నీ బీమా సంస్థలు వసూలు చేసే ప్రీమియంల నుంచి చెల్లించాలి. ఈ ఖర్చులు నికర ప్రీమియంకి తగిన విధంగా లోడ్ చేయబడతాయి.

**c) లోపాలు మరియు ఆకస్మిక పరిస్థితులు (Lapses and contingencies)**

ఖర్చులతో పాటు, జీవిత బీమా కంపెనీల లెక్కలు తప్పుగా మారే ఇతర అంశాలు కూడా ఉన్నాయి.

రిస్క్‌కి ఒక మూలకారణం, ల్యాప్స్ అయ్యే పాలసీలు, పాలసీ విత్‌డ్రాయల్స్. ల్యాప్స్ అంటే పాలసీదారు ప్రీమియంల చెల్లింపును నిలిపివేయడం. విత్‌డ్రాయల్స్ (withdrawals) అంటే పాలసీదారు పాలసీని సరెండర్ చేసి, పాలసీ పొందిన నగదు విలువ నుండి ఒక అమౌంట్‌ని అందుకుంటారు.

ల్యాప్స్ అయిపోవడమనేది సాధారణంగా మొదటి మూడు సంవత్సరాలలో గానీ జరుగుతుంది, ముఖ్యంగా కాంట్రాక్ట్ మొదలైన మొదటి సంవత్సరంలోనే ఎక్కువగా జరుగుతుంది.

**d) విత్ ప్రాఫిట్ (పార్టిసిపేటింగ్) పాలసీలు మరియు బోనస్ లోడింగ్**

ప్రతికూల పరిస్థితుల్లో కూడా పాలసీలను సాల్వెంట్‌గా ఉంచడానికి బఫర్‌ని రూపొందించడానికి ముందస్తుగా అధిక లోడింగ్‌ని వసూలు చేసే విధానాన్ని జీవిత బీమా సంస్థలు ప్రారంభించినప్పుడు **విత్ ప్రాఫిట్ (పార్టిసిపేటింగ్) పాలసీలు మరియు బోనస్ లోడింగ్** కాన్సెప్ట్ ఆవిర్భవించింది. తదుపరి అనుభవం మరింత అనుకూలమైనదని రుజువైతే, జీవిత బీమా సంస్థ దాని ఫలితంగా పొందిన లాభాలలో కొంత భాగాన్ని బోనస్ ద్వారా పాలసీ హోల్డర్లతో పంచుకుంటుంది.

స్థూలంగా దీన్ని మనం ఇలా చెప్పగలం:

**స్థూల ప్రీమియం = నికర ప్రీమియం + ఖర్చుల కోసం లోడింగ్ చేయడం + ఆకస్మిక పరిస్థితుల కోసం లోడింగ్ చేయడం + బోనస్ లోడింగ్**

| *మీరేం నేర్చుకున్నారు* 1 |
|---|

పాలసీ లాప్స్ అంటే ఏమిటి?

I. పాలసీదారు పాలసీకి ప్రీమియం చెల్లింపును పూర్తి చేస్తారు

II. పాలసీదారు పాలసీకి ప్రీమియం చెల్లింపును నిలిపివేస్తారు

III. పాలసీ మెచ్యూరిటీని పొందుతుంది

IV. మార్కెట్ నుండి పాలసీ ఉపసంహరించబడుతుంది

---

| **B. సర్‌ప్లస్ మరియు బోనస్** |
|---|

**1. మిగులు మరియు బోనస్ నిర్ధారణ (Determination of surplus and bonus)**

ప్రతి జీవిత బీమా కంపెనీ కూడా తన ఆస్తులు మరియు అప్పుల(లయబిలిటీల)కు సంబంధించి ఒక క్రమానుగత (పీరియాడిక్) మూల్యాంకనం (వేల్యుయేషన్) చేపట్టాలని భావిస్తుంది. అటువంటి మూల్యాంకనం రెండు ప్రయోజనాలను కలిగి ఉంటుంది:

i. జీవిత బీమా సంస్థ యొక్క ఆర్థిక స్థితిని అంచనా వేయడానికి మరియు అది సాల్వెంట్ గా ఉందా లేక దివాళా తీసిందా అని నిర్ధారించడానికి

ii. పాలసీహోల్డర్లు/షేర్ హోల్డర్ల మధ్య పంపిణీకి అందుబాటులో ఉన్న మిగులును నిర్ణయించడానికి

**నిర్వచనం**

సర్‌ప్లస్ (మిగులు) అంటే అప్పుల విలువ కంటే ఆస్తుల విలువ అధికంగా ఉండడం. ఇది ప్రతికూలంగా ఉంటే, దానిని స్ట్రెయిన్ అంటారు.

---

జీవిత బీమాలో సరప్లస్ భావన, ఆ సంస్థ లాభం కంటే ఎంత భిన్నంగా ఉంటుందో ఇప్పుడు చూద్దాం.

సాధారణంగా కంపెనీలు లాభాలను రెండు విధాలుగా చూస్తాయి. ముందుగా, లాభం అనేది నిర్దిష్ట అకౌంటింగ్ పిరియడ్‌లో **ఖర్చయ్యేది ఖర్చు కాగా ఎక్కువగా మిగిలిన ఆదాయం (excess of income over outgo)** గా చూస్తారు. ఇది లాభం మరియు నష్ట ఖాతాలో కనిపిస్తుంది. లాభం అనేది సంస్థ యొక్క బ్యాలెన్స్ షీట్‌లో భాగంగా ఉంటుంది - ఇది ఖర్చుల **కంటే అదనంగా మిగిలిన ఆస్తులు (excess of Assets over Liabilities)** గా నిర్వచించబడవచ్చు. రెండు సందర్భాల్లోనూ, అకౌంటింగ్ పిరియడ్ ముగింపులో లాభాలు నిర్ణయించబడతాయి.

**మిగులు = ఆస్తులు - బాకీలు (Surplus = Assets – Liabilities)**

జీవిత బీమాలో బాకీలు (liabilities) అంటే ఏమిటో మనం అర్థం చేసుకుందాం. జీవిత బీమా పాలసీల్లో నిర్దిష్ట బ్లాక్ కోసం, జీవిత బీమా సంస్థ భవిష్యత్ క్లెయిమ్‌లు, ఖర్చులు, ఇంకా ఉత్పన్నమయ్యే ఇతర చెల్లింపుల కోసం ఏర్పాటు చేయాలి. ఈ పాలసీల కోసం భవిష్యత్తులో ప్రీమియంలు అందుతాయని బీమా సంస్థ ఆశిస్తుంది.

లయబిలిటీలు అంటే భవిష్యత్తులో చెల్లించాల్సిన అన్ని చెల్లింపుల ప్రస్తుత విలువ. ఆస్తులు- అంటే పాలసీలపై భవిష్యత్తులో అందుకోవాల్సిన ప్రీమియంల ప్రస్తుత విలువ. తగిన డిస్కౌంట్ రేటు [వడ్డీ రేటు] ను వర్తింపజేయడం ద్వారా ప్రస్తుత విలువను పొందవచ్చు.

జీవిత బీమా సంస్థ యొక్క వాస్తవ అనుభవం అది ఊహించిన దాని కంటే మెరుగ్గా ఉండటం వలన సర్‌ప్లస్ ఉత్పన్నమవుతుంది. లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలు ప్రాఫిట్ పాలసీల ఫలితంగా ఉత్పన్నమయ్యే ప్రయోజనాలను తన ఇన్సూరెన్స్ హోల్డర్‌లకి పంచుకోవడానికి బాధ్యత వహిస్తాయి.

**ఉదాహరణ**

XYZ సంస్థ యొక్క లాభాలు 31 మార్చి 2013 నాటికి, దాని ఆదాయం less ఖర్చులు లేదా ఆస్తులు less అప్పులుగా ఇవ్వబడ్డాయి.

రెండు సందర్భాల్లోనూ, లాభం స్పష్టంగా నిర్వచించబడింది, తెలుస్తోంది.

---

## 2. బోనస్ (Bonus)

బీమాసంస్థలు దాని విభజించదగిన సర్‌ప్లస్ [ఏదైనా ఉంటే] ని పాలసీ హోల్డర్లు, కంపెనీ వాటాదారుల మధ్య బోనస్ రూపంలో పంపిణీ చేయాలి. భారతదేశంలోనూ, యునైటెడ్ కింగ్‌డమ్, ఇంకా అనేక ఇతర దేశాలలో, సర్‌ప్లస్ డిస్ట్రిబ్యూషన్ బాగా ప్రజాదరణ పొందింది.

కాంట్రాక్ట్ ప్రకారం చెల్లించాల్సిన బేసిక్ బెన్‌ఫిట్ (ప్రాథమిక ప్రయోజనానికి) అదనంగా బోనస్ చెల్లించబడుతుంది. సాధారణంగా ఇది బేసిక్ సమ్ అష్యూర్డ్ లేదా సంవత్సరానికి బేసిక్ పెన్షన్‌కు అదనంగా కనిపించవచ్చు. ఇది ఈ విధంగా వ్యక్తీకరించబడుతుంది, ఉదాహరణకు, రూ. 60 ప్రతి వెయ్యి సమ్ అష్యూర్డ్‌కి

బోనస్‌లో అత్యంత సాధారణ రూపం **రివర్షనరీ బోనస్.** ప్రతి సంవత్సరమూ ఈ బోనస్ జోడింపుల (additions) ను ఒకసారి ప్రకటించిన తర్వాత, అవి పాలసీకి జోడించబడతాయే తప్ప తీసివేయబడవు. వాటిని 'రివర్షనరీ' బోనస్‌లు అంటారు. ఎందుకంటే అవి మరణం లేదా మెచ్యూరిటీ సమయాల్లో క్లెయిమ్ చేసినప్పుడు మాత్రమే అందుతాయి. కాంట్రాక్ట్ మొదలైన కనీస కాల వ్యవధి నుంచి [5 సంవత్సరాలు] అర్హత ఉన్నట్లయితే, సరెండర్‌పై కూడా బోనస్‌లు చెల్లించబడతాయి.

**రివర్షనరీ బోనస్‌ల రకాలు (Types of reversionary bonuses)**

చిత్రం 3: **రివర్షనరీ బోనస్‌ల రకాలు**



i. **సామాన్య రివర్షనరీ బోనస్ (Simple Reversionary Bonus)**

ఈ **బోనస్** కాంట్రాక్ట్ క్రింద బేసిక్ క్యాష్ బెనిఫిట్ (ప్రాథమిక నగదు ప్రయోజనం) శాతంగా తెలియజేయబడిన బోనస్. ఉదాహరణకు భారతదేశంలో, ఇది ప్రతి వెయ్యి రూపాయల సమ్ అష్యూర్డ్**కి** ప్రకటించబడింది.

ii. **కాంపౌండ్ బోనస్ (Compound Bonus)**

ఇక్కడ కంపెనీ బేసిక్ బెనిఫిట్ కి అప్పటికే జోడించిన బోనస్‌ల శాతంగా ఉన్న బోనస్‌ను తెలియజేస్తుంది. ఇది బోనస్‌పై బోనస్. దీనిని బేసిక్ సమ్ అష్యూర్డ్, దానికి జోడించిన బోనస్**కు** @8% గా చూపిస్తారు.

iii. **టెర్మినల్ బోనస్ (Terminal Bonus)**

ఈ పేరే సూచిస్తున్నట్లుగా, ఈ బోనస్ కాంట్రాక్ట్ టెర్మినేషన్ [మరణం లేదా మెచ్యూరిటీ ద్వారా] సమయానికి మాత్రమే కలపబడుతుంది. తదుపరి సంవత్సరంలో వచ్చే క్లెయిమ్‌లకు మాత్రమే ఇది వర్తిస్తుంది. ఆ విధంగా 2013 కోసం ప్రకటించబడిన టెర్మినల్ బోనస్ 2013-14లో వచ్చిన క్లెయిమ్‌లకు మాత్రమే వర్తిస్తుంది తప్ప తదుపరి సంవత్సరాలకు వర్తించదు. టెర్మినల్ బోనస్‌లు కాంట్రాక్ట్ సమయ వ్యవధిపై ఆధారపడి ఉంటాయి, దానితో బాటు పెరుగుతుంటాయి. 25 ఏళ్లపాటు కొనసాగిన కాంట్రాక్ట్ 15 ఏళ్లపాటు కొనసాగిన దాని కంటే ఎక్కువ టెర్మినల్ బోనస్‌ను కలిగి ఉంటుంది.

**3. కాంట్రిబ్యూషన్ మెథడ్ (The Contribution Method)**

ఉత్తర అమెరికాలో అవలంబించబ**డే** సర్‌ప్లస్ డిస్ట్రిబ్యూషన్ మరొక పద్ధతి "కంట్రిబ్యూషన్" పద్ధతి. ఇక్కడ, సర్‌ప్లస్, అంటే మరణ**రేటు**, వడ్డీ, ఖర్చులకు సంబంధించి ఒక సంవత్సరంలో ఏం జరుగుతుందని ఊహించబడుతుందీ, వాస్తవానికి ఏం జరిగిందీ అనే దాని మధ్య వ్యత్యాసం డివిడెండ్‌లుగా ప్రకటించబడి, పంపిణీ (డిస్ట్రిబ్యూట్) చేయబడుతుంది.

డివిడెండ్‌లను పాలసీకి నాన్-ఫర్‌ఫీటబుల్ (non-forfeitable) చెల్లింపు జోడింపులను (paid up additions) కొనుగోలు చేయడం ద్వారా లేదా పాలసీ క్రెడిట్‌కు accumulations గా చేయడం ద్వారా భవిష్యత్తులో ప్రీమియంలలో సర్దుబాట్లు/తగ్గింపుల (adjustments/ reductions) ద్వారా నగదు రూపంలో చెల్లించవచ్చు.

**4. యూనిట్ లింక్డ్ పాలసీలు (Unit Linked Policies)**

ULIP పాలసీల ధరల సూత్రాలు, ఇతర ఫీచర్లు ఇప్పటికే మునుపటి అధ్యాయంలో కవర్ చేయబడ్డాయి.

## సారాంశం

- సాధారణ భాషలో, ప్రీమియం అనే పదం బీమా పాలసీని కొనుగోలు చేయడానికి బీమా చేసిన వ్యక్తి చెల్లించే ధరను సూచిస్తుంది.
- జీవిత బీమా పాలసీలకు ప్రీమియం సెట్ చేసే ప్రక్రియలో మరణ**రేటు**, వడ్డీలు, వ్యయ నిర్వహణ, నిల్వల (reserves) ను పరిగణనలోకి తీసుకుంటారు.
- నికర ప్రీమియం**కి** (net premium) లోడింగ్ అని పిలువబడే అమౌంట్ కలిపితే వచ్చే మొత్తం స్థూల ప్రీమియం (Gross premium) అవుతుంది.
- ల్యాప్స్ అవడమంటే పాలసీదారు ప్రీమియంల చెల్లింపును నిలిపివేయడం. విత్‌డ్రాయల్స్ అంటే, పాలసీదారు తన పాలసీని సరెండర్ చే**సి**, ఆ పాలసీ నుంచి పొందవలసిన నగదు విలువ (cash value) అమౌంట్ ని అందుకుంటారు.
- జీవిత బీమా సంస్థ ఊహించిన దాని కంటే వాస్తవ అనుభవం మెరుగ్గా ఉండటం వలన సర్‌ప్లస్ ఉత్పన్నమవుతుంది.
- సర్‌ప్లస్ కేటాయింపులు (Surplus allocation) సాల్వెన్సీ అవసరాలను కొనసాగించడం, ఉచిత ఆస్తులను పెంచుకోవడం మొదలైన వాటి కోసం వినియోగించవచ్చు.
- బోనస్ యొక్క అత్యంత సాధారణ రూపం రివర్షనరీ బోనస్.

## కీలక భావనలు

1. ప్రీమియం
2. రాయితీ (రిబేటు)
3. బోనస్
4. సర్‌ప్లస్
5. రిజర్వ్
6. లోడింగ్
7. రివర్షనరీ బోనస్

## మీరేం నేర్చుకున్నారు 1 కి సమాధానాలు

జవాబు **1**  సరైన ఎంపిక II.

# అధ్యాయం L-07

# లైఫ్ ఇన్సూరెన్స్ డాక్యుమెంటేషన్

**అధ్యాయం పరిచయం**

బీమా పరిశ్రమ అధిక సంఖ్యలో ఫారమ్‌లు  డాక్యుమెంట్‌లతో వ్యవహరిస్తుందనే విషయాన్ని మనం అధ్యాయం7 లో తెలుసుకున్నాం. ఈ అధ్యాయంలో చర్చించబ**డ్డాయి.** డాక్యుమెంట్లలో జీవిత బీమాకు సంబంధించిన నిర్దిష్టమైన కొన్ని డాక్యుమెంట్లు ఉన్నాయి. ఇక్కడ, మేము పాలసీ డాక్యుమెంట్‌లో ఇచ్చే ప్రధాన నిబంధనలను కూడా చర్చిస్తున్నాము. పొందుపరిచిన గ్రేస్ పీరియడ్, పాలసీ లాప్స్, నాన్- **ఫర్‌ఫీచర్** వంటి కొన్ని ఇతర సౌకర్యాలకు సంబంధించిన నిబంధనలు కూడా ఇందులో చర్చించబడ్డాయి.

**మీరు ఇవి నేర్చుకుంటారు**

A. ప్రపోజల్ స్టేజ్ డాక్యుమెంటేషన్ (Proposal stage documentation)

B. పాలసీ స్టేజ్ డాక్యుమెంటేషన్

C. పాలసీ నియమ నిబంధనలు, సౌకర్యాలు (Policy conditions and privileges)

## A. ప్రపోజల్ స్టేజ్ డాక్యుమెంటేషన్ )Proposal stage documentation(

అధ్యాయం 7లో ప్రాస్పెక్టస్, ప్రపోజల్ ఫారమ్ గురించి చర్చించిన సాధారణ అంశాలే కాకుండా, జీవిత బీమా సంస్థలు అర్థం చేసుకోవలసిన మరికొన్ని అదనపు అంశాలు కూడా ఉన్నాయి.

**ప్రాస్పెక్టస్:** బీమాలో, 'ప్రాస్పెక్టస్' అంటే బీమా ఉత్పత్తిని విక్రయించడానికి లేదా ప్రచారం చేయడానికి బీమా కంపెనీ జారీ చేసిన భౌతిక, ఎలక్ట్రానిక్ లేదా మరేదైనా ఇతర ఫార్మాట్‌లో ఉన్న డాక్యుమెంట్. బీమా ఉత్పత్తి గురించి ప్రాస్పెక్టస్ స్పష్టంగా పేర్కొనాలి

a) సంబంధిత బీమా ఉత్పత్తి కోసం అథారిటీ కేటాయించిన యూనిక్ ఐడెంటిఫికేషన్ నెంబర్ (ప్రత్యేక గుర్తింపు సంఖ్య, UIN):

b) ప్రయోజనాల పరిధి;

c) బీమా కవర్ పరిధి;

d) వివరణలతో పాటు బీమా కవర్ వారంటీలు, మినహాయింపులు, షరతులు.

ప్రాస్పెక్టస్ ఇవి కూడా అందించాలి:

a) బీమా పరిధిలోకి వచ్చే కంటింజెన్సీ (contingency, ఆకస్మిక) అంశం లేదా కంటింజెన్సీ అంశాల వివరణ;

b) అటువంటి ప్రాస్పెక్టస్ నిబంధనల ప్రకారం బీమాకు అర్హత కలిగిన జీవితాలు లేదా ఆస్తి వర్గం లేదా వర్గాలు.

జీవిత బీమాలో, ప్రాస్పెక్టస్‌లో రైడర్లు (ఆరోగ్యం & సాధారణ బీమాలో దీన్ని యాడ్-ఆన్ కవర్లుగా కూడా పిలుస్తారు), ఉత్పత్తి, వాటి ప్రయోజనాల గురించి కూడా పేర్కొనాలి.

**ప్రపోజల్ ఫారమ్:** జీవిత బీమాకు సంబంధించి, ప్రతిపాదించేవారి కుటుంబ సభ్యులు (తల్లిదండ్రులతో సహా) ఎంత కాలం బ్రతికారో, ఆ వివరాలు, అలాగే వారి ఆరోగ్య స్థితి, వారిలో ఎవరికైనా ఉన్న అనారోగ్యాలను సూచించే వివరాలు ఉంటే, అవి కూడా ప్రపోజల్ ఫారమ్ ద్వారా సేకరించబడతాయి. ప్రొడక్ట్ ని బట్టి, బీమా కోసం ప్రతిపాదించబడిన జీవితానికి సంబంధించిన వైద్య వివరాలు, అతని/ఆమె వ్యక్తిగత వ్యాధి చరిత్ర, వ్యక్తిగత లక్షణాలు కూడా అడగబడవచ్చు. ప్రపోజల్ ఫారమ్ అనేది బీమా కంపెనీలు తమకు అవసరమైన మొత్తం సమాచారాన్ని ప్రాస్పెక్ట్ నుండి పొందే డాక్యుమెంట్.

బీమా చట్టంలోని సెక్షన్ 45, ప్రపోజల్ లో ప్రాస్పెక్ట్ నివేదించిన విషయం ఏదైనా తప్పుగా పేర్కొన్న కారణంగా మూడేళ్ల తర్వాత పాలసీని ప్రశ్నించకూడదని అందిస్తుంది. ప్రపోజల్ ఫారమ్/ మెడికల్ ఫారమ్‌లలోని అన్ని ప్రశ్నలకూ నిజాయితీగా సమాధానాలు చెప్పడమూ, అలా చేయకపోతే ఎలాంటి ఇబ్బందులు కలుగుతాయో వాటి గురించి బీమా చేయాలనుకునే వారికి సెక్షన్ 45 ప్రకారం సలహా ఇవ్వడంలోనూ ఏజెంట్లకు ఎంతో ముఖ్యమైన పాత్ర ఉంది.

జీవిత బీమా కోసం ప్రపోజల్ ఫారమ్‌లు చట్టంలోని సెక్షన్ 45 అవసరాలను పేర్కొనాలి. జీవిత బీమా కవర్ ని పొందడం కోసం ప్రపోజల్ ఫారమ్‌లోని ప్రశ్నలకు సమాధానమిచ్చేటప్పుడు, చట్టంలోని సెక్షన్ 45లోని నిబంధనల ద్వారా బీమాచేసేవారికి మార్గనిర్దేశం చేయబడుతుంది.

అదేవిధంగా, చట్టంలోని సెక్షన్ 39 నామినేషన్ నిబంధన గురించి తెలియజేస్తుంది. బీమా చేద్దామనుకునే వారి (ప్రపోజర్) కి నామినేషన్ సదుపాయం అందుబాటులో ఉన్న చోట, ఏజెంట్ అతనికి/ఆమెకు చట్టంలోని సెక్షన్ 39లోని నిబంధనల గురించి తెలియజేయాలి. ఆ సదుపాయాన్ని పొందేలా ప్రపోజర్‌ను ప్రోత్సహించాలి.

జీవిత బీమా ప్రపోజల్ ఫారమ్‌లో అతని/ఆమె పని వ్యవధి, అంచనా వేసిన ఆదాయం  ఖర్చులు, అలాగే పొదుపులు,  పెట్టుబడి అవసరాలు, ఆరోగ్యం, పదవీ విరమణ  బీమా అవసరాలతో సహా బీమా చేయాలనుకున్నవారి జీవితానికి సంబంధించిన వ్యక్తిగత ఆర్థిక ప్రణాళికకు సంబంధించిన అంశాలను కూడా అడగవచ్చు.

**వయస్సు ప్రమాణం (Age Proof):** బీమా చేయవలసిన జీవితానికి సంబంధించిన రిస్క్ ప్రొఫైల్‌ను అంచనా వేయడం ఒక కీలకమైన అంశం, జీవిత బీమా సంస్థలు సరైన వయస్సును ధృవీకరించడానికి డాక్యుమెంటరీ సాక్ష్యాలను సేకరిస్తాయి. 7వ అధ్యాయంలో చర్చించినట్లు చెల్లుబాటు అయ్యే వయస్సు రుజువులు ప్రామాణికమైనవి లేదా ప్రామాణికం కానివి కావచ్చు.

జీవిత బీమా సంస్థలు క్రింది పత్రాలను కూడా పరిశీలిస్తాయి.

**a) ఏజెంట్ గోప్యమైన రిపోర్టు**

ఏజెంట్ ప్రాథమిక అండర్‌రైటర్. రిస్క్ అసెస్‌మెంట్‌కు సంబంధించిన పాలసీదారుని గురించిన అన్ని వాస్తవాలూ, వివరాలూ ఏజెంట్ అతని/ఆమె రిపోర్టులో వెల్లడించాలి. అంటే ఆరోగ్యం, అలవాట్లు, వృత్తి, ఆదాయం, కుటుంబ వివరాలను రిపోర్టులో పేర్కొనాల్సి ఉంటుంది.

### b) మెడికల్ ఎగ్జామినర్ రిపోర్టు

అనేక సందర్భాల్లో, బీమా కంపెనీ ద్వారా **నియమించి**న వైద్యుడు బీమా చేయవలసిన జీవితానికి వైద్య పరీక్షలు చేయించుకోవాలి. ఎత్తు, బరువు, రక్తపోటు, గుండె పరిస్థితి మొదలైన భౌతిక లక్షణాల వివరాలను వైద్యుడు తన రిపోర్టు (మెడికల్ ఎగ్జామినర్ రిపోర్ట్)లో  నమోదు చేసి పేర్కొనాలి. తద్వారా బీమా కంపెనీ అండర్‌రైటర్ బీమా చేయవలసిన జీవితానికి సంబంధించిన ప్రస్తుత ఆరోగ్య స్థితి  వివరాల్ని తెలుసుకుంటారు.

వైద్య పరీక్ష కోసం పిలవకుండానే ఎన్నో ప్రపోజల్స్ అండర్‌రైటింగ్ (పూచీకత్తు) చేయబడతాయి, బీమా కోసం ఆమోదించబడతాయి. వాటిని వైద్యేతర (non–medical) కేసులని అంటారు. బీమా చేయబడే మొత్తం గానీ లేదా బీమా చేయవలసిన వ్యక్తి వయస్సు ఎక్కువగా ఉన్నందున గానీ లేదా ప్రపోజల్‌లో వెల్లడి చేయబడిన కొన్ని లక్షణాలు ఉన్నందున గానీ, ప్రపోజల్‌ని నాన్-మెడికల్ అండర్‌రైటింగ్ క్రింద పరిగణించలేనప్పుడు మెడికల్ ఎగ్జామినర్ రిపోర్టు అవసరమవుతుంది.

### c) మోరల్ హజార్డ్ రిపోర్టు (Moral Hazard report)

**పాలసీ అవసరం:** ఈ పాలసీ వ్యాపారం, సెలవులు లేదా చదువుల కోసం భారతదేశం వెలుపల ప్రయాణిస్తున్నప్పుడు ప్రమాదవశాత్తు గాయం లేదా అనారోగ్య కారణంగా వచ్చే ఆసుపత్రిలో చేరిన ఖర్చులను కవర్ చేయడానికి ఉద్దేశించబడింది. వైద్య సంరక్షణ ఖర్చు, విదేశాల్లో, ముఖ్యంగా USA, కెనడా వంటి దేశాల్లో, చాలా ఎక్కువగా ఉంటుంది మరియు ఇది పెద్ద ఆర్థిక సమస్యలను కలిగిస్తుంది.

**కవరేజ్ పరిధి (Scope of coverage)**

ఇటువంటి పాలసీలు ప్రధానంగా ప్రమాదం, అనారోగ్య ప్రయోజనాల కోసం ఉద్దేశించబడ్డాయి, అయితే మార్కెట్ ప్యాకేజీలో లభించే చాలా ప్రొడక్ట్స్, ఒక ప్రొడక్ట్ లోనే అనేక కవర్స్‌ని కలిపి ఒక ప్యాకేజ్ అందిస్తాయి.

లభ్యమయ్యే సాధారణ కవర్లు

a) **వైద్య మరియు అనారోగ్య విభాగం:**
   i. ప్రమాదవశాత్తు మరణం/వైకల్యం
   ii. అనారోగ్యం/ప్రమాదం కారణంగా వైద్య ఖర్చులు

b) **స్వదేశానికి తిరుగు ప్రయాణం (Repatriation) మరియు తరలింపు (evacuation)**

c) **వ్యక్తిగత ప్రమాద కవర్**

d) **వ్యక్తిగత న్యాయబద్ధమైన బాధ్యత (liability)**

e) **ఇతర వైద్యేతర (non-medical) కవర్లు:**
   i. ట్రిప్ రద్దు
   ii. ప్రయాణం ఆలస్యం
   iii. ప్రయాణానికి అంతరాయం
   iv. కనెక్షన్ తప్పిపోవడం

v. చెక్డ్ బ్యాగేజీ ఆలస్యంగా రావడం

vi. చెక్ చేసిన బ్యాగేజీని కోల్పోవడం

vii. పాస్‌పోర్టు కోల్పోవడం

viii. ఎమర్జన్సీ క్యాష్ అడ్వాన్స్

ix. హైజాక్ అలవెన్స్

x. బెయిల్ బాండ్ బీమా

xi. xi హైజాక్ కవర్

xii. స్పాన్సర్ రక్షణ

xiii. పరామర్శకై వెళ్లి రావడం

xiv. చదువుకి అంతరాయం

xv. ఇంట్లో చోరీ

**1. ప్లాన్ల రకాలు**

వ్యాపార మరియు సెలవు ప్లాన్లు, స్టడీ ప్లాన్లు, ఎంప్లాయిమెంటు ప్లాన్లు బాగా ప్రాచుర్యం పొందిన పాలసీలు.

**2. పాలసీని ఎవరు తీసుకోవచ్చు**

వ్యాపారం, సెలవులు లేదా చదువుల కోసం విదేశాలకు వెళ్లే భారతీయ పౌరుడు ఈ పాలసీని పొందవచ్చు. విదేశాల్లో ఒప్పందాలపై పంపిన భారతీయ యజమానుల ఉద్యోగులు కూడా కవర్ చేయవచ్చు.

**3. సమ్ అష్యూర్డ్** మరియు **ప్రీమియంలు**

కవర్ US డాలర్లలో మంజూరు చేయబడుతుంది మరియు సాధారణంగా వైద్య ఖర్చులు, తరలింపు (evacuation) స్వదేశానికి వెళ్లే (repatriation) విభాగం కోసం USD 100,000 నుండి USD 500,000 మధ్యలో ఉంటుంది. ఇతర విభాగాలకు లయబిలిటీ కవర్ మినహా, సమ్ అష్యూర్డ్ తక్కువగా ఉంటుంది. ఎంప్లాయిమెంట్ ప్లాన్‌లో ప్రీమియం డాలర్లలో చెల్లించాల్సిన సందర్భంలో మినహా, భారతీయ రూపాయలలో ప్రీమియం చెల్లించవచ్చు. ప్లాన్స్ సాధారణంగా రెండు రకాలుగా ఉంటాయి:

✓ USA/ కెనడా మినహా ప్రపంచ వ్యాప్తంగా

✓ USA/ కెనడాతో సహా ప్రపంచ వ్యాప్తంగా

కొన్ని ప్రొడక్ట్స్ఒక గ్రూప్‌గా ఉన్న దేశాల కోసం కవర్ అందిస్తాయి. ఉదాహరణలు ఆసియా దేశాలకు మాత్రమే ప్రయాణించడం, యూరోపియన్ దేశాలకు మాత్రమే లేదా నిర్దిష్ట దేశానికి మాత్రమే ప్రయాణించడం.

కార్పొరేట్ ఫ్రీక్వెంట్ ఫ్లైయర్ ప్లాన్లు

ఇది వార్షిక పాలసీ. దీని ద్వారా ఒక కార్పొరేట్/యజమాని భారతదేశం బయట తరచుగా పర్యటనలు చేసే తన ఎగ్జిక్యూటివ్‌ల కోసం వ్యక్తిగత పాలసీలను తీసుకుంటారు. ఈ కవర్‌ని సంవత్సరంలో అనేక సార్లు విదేశాలకు ప్రయాణించే వ్యక్తులు కూడా తీసుకోవచ్చు. ఒక సంస్థ ఉద్యోగులు ఒక సంవత్సరంలో ప్రయాణించే మనిషి రోజుల (Mondays) అంచనా ఆధారంగా ముందస్తు ప్రీమియం చెల్లించబడుతుంది. పైన పేర్కొన్న పాలసీలు వ్యాపార మరియు హాలిడే ట్రావెల్స్ కి మాత్రమే మంజూరు చేయబడితే ముందుగా ఉన్న వ్యాధులు సాధారణంగా ఓవర్సీస్ మెడికల్/ట్రావెల్ ఇన్సూరెన్సులలో మినహాయించబడతాయి.

---

## N. గ్రూప్ హెల్త్ కవర్) Group Health cover)

### 1. గ్రూప్ పాలసీలు

ఈ అధ్యాయంలో ఇంతకు ముందు వివరించినట్లుగా, గ్రూప్ పాలసీని గ్రూప్ యాజమాన్యం తీసుకుంటుంది. అది ఒక ఎంప్లాయర్, అసోసియేషన్, లేదా ఒక బ్యాంక్ క్రెడిట్ కార్డ్ విభాగం కావచ్చు. ఇందులో ఒక పాలసీ మొత్తం వ్యక్తుల గ్రూప్‌ని కవర్ చేస్తుంది. ఈ పాలసీలు సాధారణంగా ఒక సంవత్సరం తర్వాత రెన్యూ చేయాల్సిన కాంట్రాక్ట్‌లు.

**గ్రూప్ పాలసీల ఫీచర్లు - హాస్పిటలైజేషన్ బెనిఫిట్ కవర్లు.**

1. **కవరేజ్ పరిధి (Scope)**

   ఎంప్లాయర్స్ తీసుకునే గ్రూప్ హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ అత్యంత సాధారణ రూపం ఉద్యోగులు మరియు తమ కుటుంబాలు, అనగా ఆధారపడిన జీవిత భాగస్వామి, పిల్లలు, తల్లిదండ్రులు/ చట్టబద్ధమైన తల్లిదండ్రులను కవర్ చేస్తూ తీసుకునే పాలసీయే.

**2. టైలర్ మేడ్ కవర్**

గ్రూప్ పాలసీలు తరచుగా గ్రూప్ అవసరాలకు అనుగుణంగా రూపొందించబడిన కవర్లు. అందువల్ల, గ్రూప్ పాలసీలలో, సాధారణంగా, వ్యక్తిగత పాలసీలో ఉండే అనేక ప్రామాణిక మినహాయింపులు (standard exclusions) లేకపోవడం మనం గమనించవచ్చు.

3. మెటర్నిటీ కవర్

గ్రూప్ పాలసీలో అత్యంత సాధారణ పొడిగింపుల (common extensions) లో ఒకటి మెటర్నిటీ కవర్ (ప్రసూతి సంరక్షణ). పిల్లల డెలివరీ కోసం ఆసుపత్రిలో అయ్యే ఖర్చులను మెటర్నిటీ కవర్ భరిస్తుంది. సి-సెక్షన్ డెలివరీ కూడా ఉంటుంది. ఈ కవర్ సాధారణంగా కుటుంబపు మొత్తం సమ్ అష్యూర్డ్ లో కొంత మొత్తానికి పరిమితం చేయబడుతుంది.

**4. చైల్డ్ కవర్**

ఈ కవరేజ్ పుట్టిన మొదటి రోజు నుండి శిశువులకు ఇవ్వబడుతుంది, కొన్నిసార్లు ఈ ఖర్చు మెటర్నిటీ కవర్ మొత్తానికి పరిమితం చేయబడుతుంది, మరియు కొన్నిసార్లు కుటుంబపు పూర్తి బీమా మొత్తంలో భాగంగా (include) పొడిగించబడుతుంది.

**5. ముందుగా ఉన్న వ్యాధులు కవర్ చేయబడి, వెయిటింగ్ పిరియడ్‌మినహాయించబడడం**

ముందు నుంచీ ఉన్న వ్యాధి మినహాయింపు, ముప్పై రోజుల వెయిటింగ్ పిరియడ్, రెండు సంవత్సరాల వెయిటింగ్ పిరియడ్, పుట్టుక (congenital)తో వచ్చే వ్యాధుల వంటి అనేక సాధారణ మినహాయింపులు టైలర్-మేడ్ గ్రూప్ పాలసీలలో మాఫీ చేయబడవచ్చు.

**6. ప్రీమియం లెక్కింపు**

గ్రూప్ పాలసీకి వసూలు చేయబడే ప్రీమియం, గ్రూప్ సభ్యుల వయస్సు వివరాలు, గ్రూప్ పరిమాణం, ముఖ్యంగా గ్రూప్ క్లెయిమ్‌ల గత చరిత్రపై ఆధారపడి ఉంటుంది.

**7. నాన్ -ఎంప్లాయర్ ఎంప్లాయీ గ్రూప్‌లు**

భారతదేశంలో, రెగ్యులేటరీ నిబంధనలు ప్రాథమికంగా గ్రూప్ ఇన్సూరెన్స్ కవర్ సౌలభ్యం పొందే ఉద్దేశ్యంతో చేసే సమూహాల ఏర్పాటును ఖచ్చితంగా నిషేధిస్తాయి. గ్రూప్ పాలసీలు యజమానులకు కాకుండా ఇతరులకు ఇచ్చినప్పుడు, గ్రూప్ యజమానికీ, దాని సభ్యులకు గల సంబంధాన్ని గుర్తించడం చాలా ముఖ్యం.

**ఉదాహరణ**

ఒక బ్యాంకు తన సేవింగ్ బ్యాంక్ ఖాతాదారులు లేదా క్రెడిట్ కార్డ్ హోల్డర్ల కోసం పాలసీని తీసుకుంటే ఒక సజాతీయ) homogenous( గ్రూప్‌ని ఏర్పరుస్తుంది, దీని ద్వారా పెద్ద గ్రూప్ తమ అవసరాలకు అనుగుణంగా రూపొందించబడిన టైలర్-మేడ్ పాలసీ ద్వారా బెనిఫిట్ పొందగలదు.

8. ధర నిర్ణయించడం (**Pricing**)

గ్రూప్ పాలసీలలో, గ్రూప్ పరిమాణం, మరియు గ్రూప్ క్లెయిమ్‌ల గత చరిత్ర ఆధారంగా ప్రీమియంపై డిస్కౌంట్ లభించే అవకాశం ఉంది.

**2. కార్పొరేట్ బఫర్ లేదా ఫ్లోటర్ కవర్:**

**చాలా గ్రూప్ పాలసీలలో, ప్రతి కుటుంబానికి నిర్ణీత సమ్ అష్యూర్డ్ కవర్ చేయబడుతుంది. ఇది రు. ఒక లక్ష నుండి ఐదు లక్షల వరకూ, కొన్నిసార్లు ఇంకా ఎక్కువ ఉంటుంది. ఇంకా కుటుంబ సభ్యుడికి తీవ్ర అనారోగ్యం చేసిన సందర్భంలో కొన్నిసార్లు కుటుంబ సమ్ అష్యూర్డ్ అయిపోయిన పరిస్థితులు తలెత్తుతాయి. అటువంటి పరిస్థితులలో, బఫర్ కవర్ ని ఎంచుకుంటే ఉపశమనం లభిస్తుంది. తద్వారా కుటుంబ సమ్ అష్యూర్డ్ కంటే ఎక్కువ అయిన ఖర్చులు ఈ బఫర్ మొత్తం నుండి పూరించబడతాయి.**

ఫ్యామిలీ సమ్ అష్యూర్డ్ అయిపోయిన తర్వాత, బఫర్ నుండి మొత్తాలు డ్రా చేయబడతాయి. అయితే, ఈ వినియోగం సాధారణంగా పెద్ద అనారోగ్యం/క్లిష్ట అనారోగ్య ఖర్చులకు పరిమితం చేయబడి ఒకే హాస్పిటలైజేషన్ వలన సమ్ అష్యూర్డ్ పూర్తయిన సందర్భాల్లో లభిస్తుంది.

## O. ప్రత్యేక ప్రొడక్ట్స్ )Special Products)

**1. వ్యాధి కవర్లు (Disease covers)**

ఇటీవలి సంవత్సరాలలో, కేన్సర్, మధుమేహం, కోవిడ్-19 కోసం వ్యాధి నిర్దిష్ట కవర్లు భారత మార్కెట్లో ప్రవేశపెట్టబడ్డాయి. ఈ కవర్ స్వల్పకాలిక లేదా దీర్ఘకాలికంగా ఉంటుంది - 5 సంవత్సరాల నుండి 20 సంవత్సరాల వరకు మరియు వెల్నెస్ బెనిఫిట్ కూడా చేర్చబడుతుంది - బీమా సంస్థ ద్వారా రెగ్యులర్ హెల్త్ చెకప్ ఖర్చు చెల్లించబడుతుంది. పాలసీ రెండవ సంవత్సరం నుండి రక్తంలో గ్లూకోజ్, రక్తపోటు మొదలైన కారకాలపై మెరుగైన నియంత్రణ కోసం ప్రీమియం తగ్గింపు రూపంలో ఇన్సెంటివ్ ఉంది. మరోవైపు, సరిగా నియంత్రణ లేకపోతే అధిక ప్రీమియం వసూలు చేయబడుతుంది.

## 2. డయాబెటిక్ వ్యక్తులను కవర్ చేయడానికి రూపొందించిన ప్రొడక్ట్

ఈ పాలసీని 26 మరియు 65 సంవత్సరాల మధ్య ఉన్న వ్యక్తులు తీసుకోవచ్చు. 70 సంవత్సరాల వరకు రెన్యువల్ చేయబడుతుంది. సమ్ అష్యూర్డ్ రేంజి రు. 50,000 నుండి రు. 5,00,000. గది అద్దెపై పరిమితి వర్తిస్తుంది. ఈ ప్రొడక్ట్ డయాబెటిక్ రెటినోపతి (కంటి), కిడ్నీ, డయాబెటిక్ ఫుట్, కిడ్నీ మార్పిడి వంటి మధుమేహం సంబంధిత సమస్యలతో ఆసుపత్రిలో చేరేవారికి దాత (డోనర్) ఖర్చులతో సహా కవర్ చేయడానికి ఉద్దేశించబడింది.

| ***మీరేం నేర్చుకున్నారు*** 1 |
|---|

ప్రీ-హాస్పిటలైజేషన్  ఖర్చుల కోసం కవర్ పిరియడ్ (duration) ఒక బీమా సంస్థకీ మరో బీమా సంస్థకీ మధ్య మారుతూ ఉంటుంది, అయినా పాలసీలో నిర్వచించబడిన ప్రకారం ప్రీ-హాస్పిటలైజేషన్  కోసం అత్యంత సాధారణమైన కవర్ _________.

I. పదిహేను రోజులు

II. ముప్పై రోజులు

III. నలభై ఐదు రోజులు

IV. అరవై రోజులు

---

ఆరోగ్య పాలసీలలో కీలక నిబంధనలు **(అన్ని నిబంధనలు 22.07.2020 నాటి ఆరోగ్య బీమా ప్రొడక్ట్స్ప్రమాణీకరణపై IRDAI మాస్టర్ సర్క్యులర్ లో నిర్వచించబడిన విధంగా ఉన్నాయి.)**

### 1. నెట్వర్క్ ప్రొవైడర్

నెట్వర్క్ ప్రొవైడర్, బీమా చేయబడిన రోగులకు నగదురహిత (cashless) చికిత్సను అందించడానికి బీమా సంస్థ/ TPAతో టై-అప్లో ఉన్న ఆసుపత్రి/ నర్సింగ్ హోమ్/ డే కేర్ సెంటర్ని సూచిస్తుంది. రోగులు నెట్వర్క్ వెలుపల ఉన్న ప్రొవైడర్ల వద్దకు వెళ్లే స్వతంత్రం ఉంది కానీ అక్కడ సాధారణంగా చాలా ఎక్కువ ఫీజులు వసూలు చేస్తారు.

### 2. ప్రిఫర్డ్ ప్రొవైడర్ నెట్వర్క్

నాణ్యమైన చికిత్సను ఉత్తమ ధరలకు నిర్ధారించడానికి బీమా సంస్థ ప్రాధాన్యతగల ఆసుపత్రుల నెట్వర్క్ని నిర్మించే అవకాశం ఉంది. అనుభవం, వినియోగం  సంరక్షణను అందించడానికి అయ్యే ఖర్చు ఆధారంగా ఈ

గ్రూప్‌ని బీమా సంస్థ ఎంపిక చేసిన కొందరికి మాత్రమే పరిమితం చేసినప్పుడు, ప్రిఫర్డ్ ప్రొవైడర్ నెట్వర్కులు ఏర్పడతాయి.

### 3. క్యాష్‌లెస్ సర్వీసు

క్యాష్‌లెస్ సేవ ఆసుపత్రులకు ఎటువంటి చెల్లింపు లేకుండా బీమా పరిమితి వరకు చికిత్సను పొందేందుకు వీలు కల్పిస్తుంది. బీమా చేసిన వ్యక్తి చేయాల్సిందల్లా నెట్వర్క్ ఆసుపత్రిని సంప్రదించి, బీమా ఉన్నట్లు రుజువుగా అతని మెడికల్ కార్డుని సమర్పించడం. బీమా సంస్థ ఆరోగ్య సేవకు క్యాష్‌లెస్ యాక్సెస్ ని సులభతరం చేస్తుంది, అనుమతించదగిన మొత్తానికి నేరుగా నెట్వర్క్ ప్రొవైడర్ కి చెల్లింపు చేస్తుంది. అయితే, బీమా చేసిన వ్యక్తి పాలసీ పరిమితులకు మించిన మొత్తాలను మరియు పాలసీ షరతుల ప్రకారం చెల్లించలేని ఖర్చులను స్వయంగా భరించాలి.

### 4. థర్డ్ పార్టీ అడ్మినిస్ట్రేటర్ (TPA)

ఆరోగ్య బీమా రంగంలో థర్డ్ పార్టీ అడ్మినిస్ట్రేటర్ లేదా TPAని ప్రవేశపెట్టడం అనేది ఒక గొప్ప ప్రగతి. ప్రపంచవ్యాప్తంగా అనేక బీమా సంస్థలు ఆరోగ్య బీమా క్లెయిమ్‌లను నిర్వహించడానికి స్టాండ్‌ఎలోన్ సంస్థల సేవలను ఉపయోగించుకుంటున్నాయి. ఈ ఏజెన్సీలను TPAలు అంటారు. భారతదేశంలో, బీమా సంస్థ ద్వారా TPA ఇతర విషయాలతోపాటు ఈ క్రింది ఆరోగ్య సేవలను అందించడంలో నిమగ్నమై ఉంటుంది:

i. పాలసీదారుకు గుర్తింపు కార్డును అందించడం, ఇది అతని బీమా పాలసీకి రుజువుదీన్ని ఆసుపత్రిలో , చేరడానికి ఉపయోగించవచ్చు

ii. నెట్వర్క్ ఆసుపత్రులలో క్యాష్‌లెస్ సేవను అందించడం

iii. క్లెయిమ్‌ల పరిశీలన

TPAలు ఆరోగ్య పాలసీ హోల్డర్లకు హాస్పిటల్ అడ్మిషన్ల కోసం ప్రత్యేకమైన గుర్తింపు కార్డుల జారీ నుండి ప్రారంభించి క్యాష్‌లెస్ ప్రాతిపదికన లేదా రీయింబర్స్‌మెంట్ ప్రాతిపదికన క్లెయిమ్‌ల పరిష్కారం వరకు సేవలు అందిస్తాయి. థర్డ్ పార్టీ అడ్మినిస్ట్రేటర్లు హాస్పిటల్స్ లేదా హెల్త్ సర్వీస్ ప్రొవైడర్లతో MOU (ఒప్పందం) కుదుర్చుకుని నెట్వర్క్ హాస్పిటల్స్ లో చికిత్స పొందుతున్న ఏ వ్యక్తికైనా క్యాష్‌లెస్ సేవ అందేలా చూస్తారు. వారు బీమాకంపెనీ(లు), బీమా చేసినవారి మధ్య మధ్యవర్తులుగా ఉంటూ ఆసుపత్రులతో సమన్వయం జరుపుతూ, ఆరోగ్య క్లెయిమ్‌లను ఖరారు చేస్తారు.

**5. ఆసుపత్రి**

ఆసుపత్రి అంటే అనారోగ్యం /లేదా గాయాలకు ఇన్ -పేషెంట్ కేర్, డే కేర్ ట్రీట్మెంట్ కోసం స్థాపించబడిన సంస్థ, ఇది అవసరమున్న చోట స్థానిక అధికారుల వద్ద, ఆసుపత్రిగా రిజిస్టర్ చేయబడుతుంది, ఇక్కడ అర్హత కలిగిన రిజిస్టర్డ్ వైద్య నిపుణుడి పర్యవేక్షణ ఉండాలి. ఈ క్రింది అన్ని కనీస ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలి:

a) 10,00,000 కంటే తక్కువ జనాభా ఉన్న పట్టణాల్లో కనీసం 10 ఇన్ -పేషెంట్ బెడ్లు, అన్ని ఇతర ప్రదేశాలలో 15 ఇన్ -పేషెంట్ బెడ్స్ కలిగి ఉండాలి;

b) ఆసుపత్రిలో క్వాలిఫైడ్ నర్సింగ్ సిబ్బంది ఉద్యోగాల్లో పగలూ రాత్రీ ఉండాలి;

c) క్వాలిఫైడ్ మెడికల్ ప్రాక్టీషనర్(లు) పగలూ రాత్రీ ఇన్ ఛార్జిగా ఉండాలి;

d) దానికి స్వంతంగా శస్త్రచికిత్సలు జరిపేందుకు వీలుగా పూర్తి పరికరాలతో ఆపరేషన్ థియేటర్ ఉండాలి;

e) రోగుల డైలీ రికార్డులను నిర్వహించాలి, బీమా కంపెనీ అధీకృత సిబ్బందికి వీటిని అందుబాటులో ఉంచాలి.

**6. మెడికల్ ప్రాక్టీషనర్**

ఒక మెడికల్ లేదా హోమియోపతి ప్రాక్టీషనర్ అంటే భారతదేశంలోని ఏదైనా రాష్ట్ర వైద్య మండలి నుండి అర్హత కలిగిన రిజిస్ట్రేషన్ కలిగి ఉండి మరియు దాని అధికార పరిధిలో మెడిసిన్ ప్రాక్టీస్ చేయడానికి అర్హత కలగిన వ్యక్తి; తన లైసెన్స్ మరియు అధికార పరిధిలో పనిచేస్తూ ఉండాలి. ఏదేమైనప్పటికీ, ఆ రిజిస్టర్డ్ ప్రాక్టీషనర్, బీమా చేయబడిన వ్యక్తి లేదా కుటుంబానికి దగ్గరి సభ్యుడు కాకూడదనే పరిమితిని బీమా కంపెనీలు విధించడానికి వీలు కల్పించబడింది. బంధువుల నుండి చికిత్స తీసుకోవడం ద్వారా లేదా స్వయంగా లేదా ఆసుపత్రుల యాజమాన్యం ద్వారా మోసపూరిత క్లెయిమ్‌ల నమోదు చేయబడకుండా చూసేందుకు ఇది ఉద్దేశించబడింది.

**క్వాలిఫైడ్ నర్సు:** క్వాలిఫైడ్ నర్సు అంటే నర్సింగ్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా లేదా భారతదేశంలోని ఏదైనా రాష్ట్రంలోని నర్సింగ్ కౌన్సిల్ నుండి చెల్లుబాటు అయ్యే రిజిస్ట్రేషన్ కలిగి ఉన్న వ్యక్తి.

**7. సహేతుకమైన అవసరమైన ఖర్చులు (Reasonable and necessary expenses)**

ఆరోగ్య బీమా పాలసీ ఎల్లప్పుడూ ఈ నిబంధనను కలిగి ఉంటుంది. ఎందుకంటే పాలసీ ఒక నిర్దిష్ట వ్యాధికి నిర్దిష్ట భౌగోళిక ప్రాంతంలో చికిత్స చేయడానికి సహేతుకమైనదిగా భావించబడే ఖర్చుల పరిహారం కోసం అందించడం కోసం ఉద్దేశించబడింది.

**8. క్లెయిమ్ నోటీస్**

**ప్రతి బీమా పాలసీ క్లెయిమ్‌ను తక్షణమే తెలియజేయడానికి మరియు డాక్యుమెంట్ సమర్పించడానికీ సమయ పరిమితులను నిర్దేశిస్తుందిఆరోగ్య బీమా పాలసీలలో ., ఖాతాదారుడు క్యాష్‌లెస్ సదుపాయాన్ని కోరుకున్న చోట, ఆసుపత్రిలో చేరడానికి ముందే సమాచారం ఇవ్వవలసి ఉంటుందిక్లెయిమ్‌ల అయితే రీయింబర్స్‌మెంట్. పత్రాల సమర్పణకు కాల పరిమితి విషయంలో క్లెయిమ్‌సాధారణంగా డిశ్చార్జ్ అయిన తేదీ నుండి రోజులుగా 15 .నిర్ణయించబడుతుంది**

**9. ఉచిత హెల్త్ చెక్**

వ్యక్తిగత ఆరోగ్య పాలసీలలో, క్లెయిమ్ చెయ్యని పాలసీదారునికి ఏదో ఒక రకమైన ప్రోత్సాహకాన్ని అందించడానికి ఒక నిబంధన సాధారణంగా అందుబాటులో ఉంటుంది. అనేక పాలసీలు నాలుగు నిరంతర, క్లెయిమ్ రహిత పాలసీ పీరియడ్‌ల తర్వాత ఆరోగ్య పరీక్షల ఖర్చును రీయింబర్స్‌మెంట్ చేస్తాయి.

**10. క్యుములేటివ్ బోనస్**

ప్రతి క్లెయిమ్ రహిత సంవత్సరానికి సమ్ అష్యూర్డ్ పై క్యుములేటివ్ బోనస్ ఇవ్వబడుతుంది. దీనర్థం, బీమా చేయబడిన మొత్తం రెన్యువల్‌పై వార్షికంగా నిర్ణీత 5% శాతంతో పెరుగుతుంది పది క్లెయిమ్-రహిత రెన్యువల్‌లకు గరిష్టంగా 50% వరకు అనుమతించబడుతుంది. అంతేకాకుండా, ఏదైనా ఒక సంవత్సరంలో క్లెయిమ్ చేసినట్లయితే, క్యుములేటివ్ బోనస్ ఇవ్వబడిన రేటుతో మాత్రమే తగ్గించబడుతుంది.

| ఉదాహరణ |
|---|

ఒక వ్యక్తి రు.3 లక్షల పాలసీని రు.5,000 ప్రీమియంతో తీసుకున్నాడు. మొదటి సంవత్సరంలో ఎటువంటి క్లెయిమ్‌లూ లేని పక్షంలో రెండవ సంవత్సరంలో అతడు అదే రు. 5,000 ప్రీమియంతో రు. 3.15 లక్షలు (గత సంవత్సరం కంటే 5% ఎక్కువ) బీమా మొత్తాన్ని పొందుతాడు. ఇది పదేళ్లకి పైగా సమయానికి క్లెయిమ్ రహితంగా ఉంటే రు. 4.5 లక్షల వరకు చేరవచ్చు.

## 11. మాలస్/బోనస్ (Malus/ Bonus)

ఆరోగ్య పాలసీని క్లెయిమ్‌లు లేకుండా ఉంచడానికి ప్రోత్సాహకం ఉన్నట్లే, దానికి విరుద్ధంగా ఉండే స్థితిని మాలస్ అంటారు. ఇక్కడ, పాలసీ క్రింద క్లెయిమ్‌లు చాలా ఎక్కువగా ఉంటే, రెన్యువల్ సమయంలో మాలస్ లేదా ప్రీమియం లోడింగ్ వసూలు చేయబడుతుంది. గ్రూప్ పాలసీల విషయంలో మాత్రం, క్లెయిమ్ నిష్పత్తిని సహేతుకమైన పరిమితుల్లో ఉంచడానికి ఓవరాల్ ప్రీమియంని తగిన విధంగా లోడ్ చేయడం ద్వారా మాలస్ ఛార్జ్ చేయబడుతుంది.

## 12. క్లెయిమ్ లేనందుకు తగ్గింపు (No claim discount)

కొన్ని ఉత్పత్తులు బీమా చేసిన మొత్తంపై బోనస్‌కు బదులుగా ప్రతి క్లెయిమ్ లేని ఫ్రీ సంవత్సరానికి ప్రీమియంపై డిస్కౌంట్ ని ఇస్తాయి.

## 13. రూమ్ రెంట్ ఆంక్షలు (Room rent restrictions)

కొన్ని ఆరోగ్య ప్లాన్లు బీమా చేసిన వ్యక్తి ఎంచుకునే గది వర్గాన్ని బీమా చేసిన మొత్తానికి లింక్ చేయడం ద్వారా పరిమితిని విధించాయి. అందువల్ల పాలసీలో రోజుకు సమ్ అష్యూర్డ్‌లో 1% గది అద్దె పరిమితి ఉంటే, ఒక లక్ష సమ్ అష్యూర్డ్ ఉన్న వ్యక్తికి రోజుకు రు. 1,000 గదికి అర్హత ఉంటుంది.

## 14. రెన్యువబిలిటీ క్లాజ్

ఆరోగ్య బీమా పాలసీల నూతనీకరణ (**renewability**) పై IRDA మార్గదర్శకాలు, మోసం (**fraud**) మరియు తప్పుడు సమాచారం (**misrepresentation**) కారణాల మినహా, ఆరోగ్య పాలసీల జీవితకాల హామీ నూతనీకరణను తప్పనిసరి చేశాయి. IRDAI హెల్త్ ఇన్సూరెన్స్ రెగ్యులేషన్ 2016 నిబంధనల ప్రకారం, ఆరోగ్య బీమా పాలసీకి సంబంధించి (వ్యక్తిగత ప్రమాదాలు మరియు ప్రయాణ పాలసీలు మినహా) ప్రతిపాదనను ఆమోదించిన తర్వాత, పాలసీ జారీ చేయబడితే, ఆ తర్వాత ఎటువంటి విరామం లేకుండా కాలానుగుణంగా నూతనీకరించబడుతుంటే, జరగదు. బీమా చేసిన వ్యక్తి వయస్సు ఆధారంగా తదుపరి పునరుద్ధరణ తిరస్కరించడానికి వీలులేదు. అందువల్ల, ఆరోగ్య బీమా పాలసీలు జీవితాంతం పునరుద్ధరించబడతాయి.

## 15. రద్దు నిబంధన *(Cancellation clause)*

తప్పుడు ప్రాతినిధ్యం, మోసం, వాస్తవాల్ని వెల్లడించకపోవడం లేదా బీమా చేసిన వ్యక్తి సహకరించకపోవడం వంటి కారణాలతో మాత్రమే బీమా కంపెనీ ఎప్పుడైనా పాలసీని రద్దు చేయవచ్చు.

బీమా సంస్థ పాలసీలను రద్దు చేసినప్పుడు, పాలసీ క్రింద ఎటువంటి క్లెయిమ్ చెల్లించనట్లయితే, బీమా గడువు ముగియని కాలానికి సంబంధించిన ప్రీమియంలో కొంత భాగం బీమా చేయబడిన వ్యక్తికి తిరిగి ఇవ్వబడుతుంది. ఇది సాధారణంగా ప్రో-రేటా ప్రాతిపదికన ఉంటుంది.

వార్షిక పాలసీలను బీమా చేసిన వ్యక్తి రద్దు చేసినప్పుడు, బీమా సంస్థలు సాధారణంగా ప్రో-రేటా ప్రీమియంలకు బదులుగా షార్ట్ పిరియడ్‌స్కేల్ లో ప్రీమియంలను వసూలు చేస్తాయి. ఇది బీమా సంస్థలపై యాంటీ సెలక్షన్ ఎంపికను నిరోధించి, బీమా సంస్థ ప్రారంభ ఖర్చులకు సరిపోతుంది.

**16. రెన్యువల్‌కు గ్రేస్ పీరియడ్ (Grace period for renewal)**

అధ్యాయం 4లో పేర్కొన్నట్లుగా, గ్రేస్ పీరియడ్ నిబంధన, ప్రీమియం చెల్లించనందుకు ముగిసిపోయే పాలసీని గ్రేస్ పీరియడ్ లో అమలులో కొనసాగేలా చేస్తుంది.

గ్రేస్ పీరియడ్‌కి సంబంధించి పైన పేర్కొన్న చాలా కీలక నిబంధనలు, నిర్వచనాలు, మినహాయింపులు IRDAI ద్వారా జారీ చేయబడిన ఆరోగ్య నిబంధనలు ఆరోగ్య బీమా ప్రమాణీకరణ (Standardization) మార్గదర్శకాల క్రింద ప్రామాణికం చేయబడి, అప్పుడప్పుడూ నవీకరించబడ్డాయి.

| *మీరేం నేర్చుకున్నారు* 2 |
|---|

IRDA మార్గదర్శకాల ప్రకారం, వ్యక్తిగత ఆరోగ్య పాలసీల రెన్యువల్ కోసం _________ గ్రేస్ పీరియడ్ అనుమతించబడుతుంది.

I. పదిహేను రోజులు

II. ముప్పై రోజులు

III. నలభై ఐదు రోజులు

IV. అరవై రోజులు

| **మీరేం నేర్చుకున్నారు- జవాబులు** |
|---|

**జవాబు 1** - సరైన ఎంపిక II.

**జవాబు 2** - సరైన ఎంపిక II.

# అధ్యాయం H-04

# హెల్త్ ఇన్సూరెన్స్ అండర్ రైటింగ్

**అధ్యాయ పరిచయం**

ఈ అధ్యాయం మీకు ఆరోగ్య బీమాలో అండర్‌రైటింగ్ గురించిన విషయాల్ని వివరంగా అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. అండర్ రైటింగ్ అనేది ఏ రకమైన బీమాలో అయినా చాలా ముఖ్యమైన అంశం. ఇది బీమా పాలసీని జారీ చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఈ అధ్యాయంలో, మీరు ప్రాథమిక సూత్రాలు (basic principles), సాధనాలు, పద్ధతులు, అండర్‌రైటింగ్ ప్రక్రియ గురించి అవగాహన పొందుతారు. ఇది మీకు గ్రూప్ హెల్త్ ఇన్సూరెన్స్ అండర్ రైటింగ్ గురించిన జ్ఞానాన్ని కూడా అందిస్తుంది.

**మీరు ఇవి నేర్చుకుంటారు**

A. *అండర్‌రైటింగ్ అంటే ఏమిటి?*

B. *అండర్‌రైటింగ్ - ప్రాథమిక అంశాలు*

C. IRDAI *యొక్క ఇతర ఆరోగ్య బీమా నిబంధనలు*

D. *ఆరోగ్య బీమా పోర్టబిలిటీ*

E. *అండర్‌రైటింగ్ కోసం ప్రాథమిక సూత్రాలు )*Basic principles*) మరియు సాధనాలు (*tools*(*

F. *అండర్‌రైటింగ్ ప్రక్రియ )*process *(*

G. *గ్రూప్ స్థాయిలో ఆరోగ్య బీమా*

H. *ఓవర్సీస్ ట్రావెల్ ఇన్సూరెన్స్ అండర్ రైటింగ్*

I. *వ్యక్తిగత ప్రమాద బీమా అండర్‌రైటింగ్*

ఈ అధ్యాయాన్ని అధ్యయనం చేసిన తర్వాత, మీరు వీటిని చేయగలరు:

a) అండర్‌రైటింగ్ అంటే ఏమిటో వివరించడం

b) అండర్‌రైటింగ్ ప్రాథమిక భావనలను వివరించడం

c) అండర్‌రైటర్లు అనుసరించే సూత్రాలు మరియు వివిధ సాధనాలను వివరించడం

d) వ్యక్తిగత ఆరోగ్య పాలసీలను అండర్‌రైటింగ్ చేసే పూర్తి ప్రక్రియను అర్థం చేసుకోవడం.

e) గ్రూప్ హెల్త్ పాలసీలు ఎలా అండర్‌రైట్ చేయబడతాయో చర్చించడం

| ఈ దృశ్యాన్ని చూడండి )Look at this Scenario) |
| --- |

సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న 48 ఏళ్ల మనీష్ తన కోసం ఆరోగ్య బీమా పాలసీ తీసుకోవాలని నిర్ణయించుకున్నాడు. అతను ఒక బీమా కంపెనీకి వెళ్లాడు, అక్కడ వారు అతని శారీరక ఆకృతి, ఆరోగ్యం, మానసిక ఆరోగ్యం, ముందు నుంచీ ఉన్న అనారోగ్యాలు, అతని కుటుంబ ఆరోగ్య చరిత్ర, అలవాట్లు మొదలైన వాటికి సంబంధించిన అనేక ప్రశ్నలకు సమాధానమివ్వాల్సిన ప్రపోజల్ ఫారమ్‌ని అందించారు.

అతని ప్రపోజల్ ఫారమ్ అందిన తర్వాత, అతను గుర్తింపు, వయస్సు రుజువు, చిరునామా రుజువు మునుపటి వైద్య రికార్డులు వంటి అనేక పత్రాలను కూడా సమర్పించవలసి ఉంటుంది. అప్పుడు వారు అతనికి ఆరోగ్య పరీక్షలు మరియు కొన్ని వైద్య పరీక్షలు చేయించుకోవాలని చెప్పడం అతనికి నిరాశ కలిగించింది.

తనను తాను ఆరోగ్యవంతుడిగానూ మంచి ఆదాయ స్థాయి ఉన్న వ్యక్తిగానూ భావింపబడే మనీష్, తన విషయంలో ఇన్సూరెన్స్ కంపెనీ ఇంత సుదీర్ఘమైన ప్రక్రియను ఎందుకు అనుసరిస్తుందో ఆలోచించడం ప్రారంభించాడు. ఇదంతా అయిన తర్వాత కూడా ఇన్సూరెన్ కంపెనీ వారు వైద్య పరీక్షల్లో కొలెస్ట్రాల్, బీపీ ఎక్కువగా ఉన్నట్లు తేలిందని, ఆ తర్వాత గుండె జబ్బులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని చెప్పారు. వారు అతనికి పాలసీని ఆఫర్ చేసినప్పటికీ, అతని స్నేహితుడు చెల్లించిన దాని కంటే ప్రీమియం చాలా ఎక్కువగా ఉందని చెప్పి అతను పాలసీని తీసుకోవడానికి నిరాకరించాడు.

ఇక్కడ, బీమా కంపెనీ, వారి అండర్‌రైటింగ్ ప్రక్రియలో భాగంగా ఈ స్టెప్స్ అన్నింటినీ అనుసరిస్తోంది. రిస్క్ కవరేజీని అందజేస్తున్నప్పుడు, బీమా సంస్థ నష్టాలను సరిగ్గా అంచనా వేయాలి, తగిన లాభాన్ని పొందాలి. రిస్కుని సరిగ్గా అంచనా వేయక, అది క్లెయిమ్ కి వస్తే అది నష్టానికి దారి తీస్తుంది. అంతేకాకుండా, బీమా సంస్థలు అన్నీ బీమా చేసుకున్న వ్యక్తులందరి తరపున ప్రీమియంలను సేకరిస్తాయి, ఈ డబ్బును ట్రస్ట్ లాగా నిర్వహించాలి.

## A. అండర్‌రైటింగ్ అంటే ఏమిటి?

### 1. అండర్‌రైటింగ్

ఇన్సూరెన్స్ పూల్‌కి వారు తీసుకువచ్చే రిస్కులో తమ భాగానికి పూడ్చడానికి తగిన ప్రీమియం చెల్లించాలని భావిస్తున్న వ్యక్తులతో బీమా చేయించడానికి బీమా కంపెనీలు ప్రయత్నిస్తాయి. ప్రపోజర్ నుండి సమాచారాన్ని సేకరించి, విశ్లేషించే ప్రక్రియను అండర్‌రైటింగ్ అంటారు. ఈ ప్రక్రియ ద్వారా సేకరించిన సమాచారం ఆధారంగా, వారు ప్రపోజర్‌కి బీమా చేయాలా వద్దా అని నిర్ణయిస్తారు. వారు అలా చేయాలని నిర్ణయించుకుంటే, అటువంటి రిస్క్ తీసుకోవడం వల్ల తగిన లాభం పొందడానికి ఏ ప్రీమియం, ఏ నిబంధనలు, షరతులు విధించాలో నిర్ణయిస్తాయి.

**నిర్వచనం**

**అండర్‌రైటింగ్** అనేది రిస్కుని సముచితంగా అంచనా వేసిబీమా రక్షణను మంజూరు చేసే నిబంధనలను , నిర్ణయించే ప్రక్రియ. అందువల్ల, ఇది రిస్క్ అసెస్మెంట్‌రిస్ ,క్ ప్రైసింగ్ ప్రక్రియ.

---

### 2. అండర్‌రైటింగ్ అవసరం

అండర్‌రైటింగ్ అనేది బీమా సంస్థ వెన్నెముక, ఎందుకంటే ప్రమాదాన్ని నిర్లక్ష్యంగా అంగీకరించడం లేదా తగినంత ప్రీమియం లేకపోవడం బీమా సంస్థ దివాలా తీయడానికి దారి తీస్తుంది. మరోవైపు, అతిగా ఎంపిక చేసుకోవడం లేదా జాగ్రత్తగా ఉండడం వల్ల బీమా కంపెనీ ఒక పెద్ద పూల్ ని సృష్టించకుండా నిరోధించి, తద్వారా ప్రమాదాన్ని యూనిఫాంగా వ్యాప్తి చేసే వీలు లేకుండా చేస్తుంది. అందువల్ల రిస్క్ మరియు వ్యాపారం మధ్య సరైన సమతుల్యతను సాధించడం చాలా కీలకం. దానివల్ల సంస్థ పోటీపడడానికి సమర్ధంగానూ సంస్థకి లాభదాయకంగానూ ఉంటుంది.

సంబంధిత బీమా కంపెనీ దార్శనికత, పాలసీలు, రిస్క్ తీసుకోగల సమర్ధత కి అనుగుణంగా ఈ సమతూలన (బ్యాలెన్సింగ్) ప్రక్రియ అండర్‌రైటర్ ద్వారా చేయబడుతుంది. వయస్సు ప్రభావం వల్ల అనారోగ్యం, మరణం సంభవించే అవకాశాలు సహజమే అయినా, అనారోగ్యం సాధారణంగా మరణానికి చాలా ముందు మరియు తరచుగా వస్తుందని గుర్తుంచుకోవాలి. అందువల్ల, డెత్ కవరేజ్ కంటే ఆరోగ్య కవరేజీకి అండర్‌రైటింగ్ నిబంధనలు, మార్గదర్శకాలు చాలా కఠినంగా ఉండటం ఎంతో తర్కసమ్మతమైనది.

## 3. అండర్‌రైటింగ్ - రిస్క్ అసెస్మెంట్

ఆరోగ్య బీమాలో, ఫైనాన్షియల్ లేదా ఆదాయ ఆధారిత అండర్‌రైటింగ్ కంటే వైద్య లేదా ఆరోగ్య ఫలితాలపై ఎక్కువ దృష్టి ఉంటుంది. ఏది ఏమైనప్పటికీ, ఏదైనా ప్రతికూల ఎంపిక (adverse selection) ను ప్రతిఘటించడానికి ఆరోగ్య బీమాలో కొనసాగింపును నిర్ధారించడానికి బీమా చేయదగిన ఆసక్తి, ఫైనాన్షియల్ అండర్‌రైటింగ్ చాలా ముఖ్యం కాబట్టి మొదటిది విస్మరించబడదు.

| ఉదాహరణ |
|---|

మధుమేహం ఉన్న వ్యక్తికి మరణం కంటే గుండె లేదా మూత్రపిండ సంక్లిష్టత ఏర్పడి ఆసుపత్రిలో చేరాల్సిన అవకాశం చాలా ఎక్కువగా ఉంటుంది. బీమా కవరేజీ సమయంలో అనేక సార్లు అనారోగ్యం సంభవించవచ్చు. జీవిత బీమా అండర్‌రైటింగ్ మార్గదర్శకాలు ఈ వ్యక్తిని సగటు ప్రమాదంగా రేట్ చేయవచ్చు. అయినప్పటికీ, మెడికల్ అండర్‌రైటింగ్ కోసం, అతను ఎక్కువ రిస్క్‌గా పరిగణించబడతాడు.

## 4. అనారోగ్య సంభావ్యతను ప్రభావితం చేసే అంశాలు

అనారోగ్యానికి గురయ్యే రిస్కుని అంచనా వేసేటప్పుడు వ్యాధిగ్రస్తులను ప్రభావితం చేసే జాగ్రత్తగా పరిశీలించవలసిన కారకాలు క్రింది విధంగా ఉన్నాయి:

a) **వయస్సు:** వయస్సు, రిస్కు స్థాయికి అనుగుణంగా ప్రీమియంలు వసూలు చేయబడతాయి. ఉదా. ఇన్ఫెక్షన్లు, ప్రమాదాల రిస్కు పెరగడం వల్ల శిశువులకీ, పిల్లలకీ కట్టాల్సిన ప్రీమియంలు యువకుల కంటే ఎక్కువగా ఉంటాయి. అదే విధంగా, 45 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న పెద్దలకు ప్రీమియంలు ఎక్కువగా ఉంటాయి, ఎందుకంటే మధుమేహం, ఆకస్మిక గుండె జబ్బులు లేదా అటువంటి ఇతర అనారోగ్యాల వంటి దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్న వ్యక్తికి అనారోగ్య సంభావ్యత చాలా ఎక్కువగా ఉంటుంది.

b) **లింగం:** పిల్లలను కనే సమయంలో మహిళలు అదనపు అనారోగ్యానికి గురవుతారు. అయినప్పటికీ, స్త్రీల కంటే పురుషులు గుండెపోటుకు గురయ్యే అవకాశం ఎక్కువగా ఉంది లేదా మహిళల కంటే ఉద్యోగ సంబంధిత రిస్కులకు ఎక్కువగా గురవుతారు, ఎందుకంటే వారు ఎక్కువగా ప్రమాదకరమైన ఉద్యోగాల్లో ఎక్కువగా ఉంటారు.

c) **అలవాట్లు:** పొగాకు, మద్యం లేదా మాదకద్రవ్యాలను ఏ రూపంలోనైనా తీసుకోవడం, అనారోగ్య రిస్కుని ప్రత్యక్షంగా ప్రభావితం చేసే అలవాట్లు.

d) **వృత్తి:** కొన్ని వృత్తులలో రిస్కు అధికంగా ఉండే అవకాశం ఉంటుంది, ఉదా. డ్రైవర్, బ్లాస్టర్, ఏవియేటర్ మొదలైనవి. మరియు, ఎక్స్-రే మెషీన్ ఆపరేటర్, అస్బెస్టాస్ పరిశ్రమ కార్మికులు, గని కార్మికులు మొదలైన కొన్ని వృత్తులు చేసేవారు అధిక ఆరోగ్య రిస్కులను కలిగి ఉండవచ్చు.

e) **కుటుంబ చరిత్ర:** జన్యుపరమైన కారకాలు ఉబ్బసం, మధుమేహం, కొన్ని కేన్సర్ వంటి వ్యాధులను ప్రభావితం చేస్తాయి కాబట్టి దీనికి ఎక్కువ ప్రాముఖ్యత ఉంది. ఇది అనారోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది కాబట్టి ప్రమాదాన్ని అంగీకరించేటప్పుడు ఈ విషయం పరిగణనలోకి తీసుకోవాలి.

f) **ఆకృతి:** బలిష్టమైన, సన్నగా లేదా సగటు ఆకృతి కూడా నిర్దిష్ట గ్రూప్‌లలో వ్యాధిగ్రస్తత (morbidity) కి ముడిపడి ఉండవచ్చు.

g) **గత అనారోగ్యం లేదా శస్త్రచికిత్స:** గత అనారోగ్యం శారీరక బలహీనతను పెంచే అవకాశం ఉందా లేదా పునరావృతమయ్యే అవకాశం ఉందా అని నిర్ధారించుకోవాలి తదనుగుణంగా పాలసీ నిబంధనలను నిర్ణయించాలి. ఉదా. కిడ్నీలో రాళ్లు పునరావృతమవుతాయి. అదే విధంగా, ఒక కంటిలో కంటిశుక్లం (కేటరాక్ట్) మరొక కంటిలో కంటిశుక్లం వచ్చే అవకాశాన్ని పెంచుతుంది.

h) **ప్రస్తుత ఆరోగ్య స్థితి ఇతర కారకాలు లేదా సమస్యలు:** ప్రమాదం మరియు బీమా స్థాయిని నిర్ధారించడానికి ఇది చాలా ముఖ్యం. సరిగా వాస్తవాలు వెల్లడించడం, వైద్య పరీక్ష ద్వారా వీటిని నిర్ధారించవచ్చు.

i) **పర్యావరణం మరియు నివాసం:** ఇవి కూడా వ్యాధిగ్రస్తత రేట్లపై ప్రభావం చూపుతాయి.

**ఆరోగ్య బీమాలో నైతిక ప్రమాదాన్ని (Moral Hazard) అర్థం చేసుకోవడం**

వయస్సు, లింగం, అలవాట్లు మొదలైన అంశాలు ఆరోగ్య ప్రమాదానికి సంబంధించిన భౌతిక ప్రమాదాన్ని సూచిస్తున్నప్పటికీ, నిశితంగా పరిశీలించాల్సిన అవసరం మరొకటి ఉంది. ఇది క్లయింట్ నైతిక ప్రమాదం, ఇది బీమా కంపెనీకి చాలా హానికరం కావచ్చు.

అనైతికతకు (bad moral hazard)కి ఒక విపరీతమైన ఉదాహరణ ఏమిటంటే, బీమా చేసిన వ్యక్తి తాను త్వరలోనే శస్త్రచికిత్స చేయించుకుంటానని తెలిసినా, బీమా సంస్థకు వెల్లడించకపోవడమే. క్లెయిమ్ చేసుకునేందుకు బీమా తీసుకోవాలనే దురుద్దేశపూర్వకమైన స్వార్థప్రయోజనమే ఇందులో ఉంది.

**మీరేం నేర్చుకున్నారు1**

అండర్‌రైటింగ్ **అనేది _____________ ప్రక్రియ.**

I. **మార్కెటింగ్ బీమా ప్రొడక్ట్స్**

II. **కస్టమర్ల నుంచి ప్రీమియం వసూలు చేయడం**

III. **రిస్క్ అసెస్మెంట్ మరియు రిస్క్ ప్రైసింగ్**

IV. **వివిధ బీమా ప్రొడక్ట్స్‌ను విక్రయించడం**

## B. అండర్‌రైటింగ్ - ప్రాథమిక అంశాలు

### 1. అండర్‌రైటింగ్ ఉద్దేశాలు (Purposes)

అండర్‌రైటింగ్ కోసం రెండు ప్రధాన ఉద్దేశాలు ఉన్నాయి.

i. వ్యతిరేక ఎంపిక (anti-selection) ను నిరోధించడం, ఇది బీమా సంస్థ ప్రయోజనాలకు విరుద్ధమైన ఎంపిక

ii. నష్టాలను వర్గీకరించడం మరియు నష్టాల మధ్య సమానత్వాన్ని నిర్ధారించడం

**నిర్వచనం**

**రిస్కుల అంచనా** అనే పదం ఆరోగ్య బీమా కోసం ప్రతి ప్రపోజల్‌ను అది సూచించే రిస్క్ స్థాయికి అనుగుణంగా మూల్యాంకనం చేసే ప్రక్రియను సూచిస్తుంది మరియు ఆపై బీమాను మంజూరు చేయాలా వద్దా, చేయాల్సి వస్తే ఏ నిబంధనలపై చేయాలనే నిర్ణయం తీసుకునేందుకు తోడ్పడుతుంది.

**యాంటీ-సెలెక్షన్** (లేదా **adverse selection**) అనేది తమకు నష్టం జరిగే అవకాశం ఎక్కువగా ఉందని అనుమానించే లేదా తెలిసిన వ్యక్తులు, బీమా కోసం ఆసక్తిగా వెతకడంఆ ప్రక్రియలో లాభపడడం ,.ఉదాహరణ

బీమా సంస్థలు ఎవరికి ఎలా బీమాను అందించాలో జాగ్రత్తగా ఎంపిక చేసుకోకపోతే, మధుమేహం, అధిక బీపీ, గుండె సమస్యలు లేదా కేన్సర్ వంటి తీవ్రమైన అనారోగ్యాలు ఉన్నవారు త్వరలో ఆసుపత్రిలో చేరవలసి ఉంటుందని తెలిసిన వారు ఆరోగ్య బీమాను దుర్వినియోగం చేసే అవకాశం ఉంది. ఇది బీమా సంస్థకు నష్టాల్ని తెస్తుంది. మరో మాటలో చెప్పాలంటే, బీమా సంస్థ ప్రమాదాన్ని సరిగ్గా అంచనా వేయకపోతే, అది వ్యతిరేకంగా ఎంపిక చేయబడుతుందిఆ ప్రక్రియలో నష్టాలను చవిచూస్తుంది ,.

### 2. నష్టాల మధ్య సమానత (Equity among risks)

రిస్కుల్లో ఈక్విటీని ఇప్పుడు పరిశీలిద్దాం. “ఈక్విటీ” అంటే ఒకేరకం (సారూప్య) రిస్కు స్థాయిలకు గురయ్యే దరఖాస్తుదారులందరినీ అదే ప్రీమియం క్లాస్ (వర్గం) లో పెడతారు. బీమా కంపెనీలు వసూలు చేయవలసిన

ప్రీమియంలను నిర్ణయించడానికి ఒక రకమైన స్టాండర్డైజేషన్ ని కలిగి ఉండాలని కోరుకుంటాయి. అండర్‌రైటర్ కి వచ్చే ప్రపోజల్‌లు ఈ క్రింది ప్రమాద రకాలుగా వర్గీకరించబడ్డాయి:

i. **స్టాండర్డ్ రిస్కులు**

వీరు ఆశించిన మోర్బిడిటీ (వ్యాధిగ్రస్తత) సగటుగా ఉన్న వ్యక్తులు.

**ii. ఇష్టపడే రిస్కులు (Preferred risks)**

కొన్ని సందర్భాల్లో, ఆశించిన వ్యాధిగ్రస్తత సగటు కంటే గణనీయంగా తక్కువగా ఉంటుంది. అందువల్ల ఆ రిస్కులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. వీటికి తక్కువ ప్రీమియం వసూలు చేయవచ్చు.

**iii. నాణ్యత లేని రిస్కులు (Substandard risks)**

కొన్ని ఇతర సందర్భాల్లో, ఆశించిన వ్యాధిగ్రస్తత సగటు కంటే ఎక్కువగా ఉండవచ్చు. ఇవి కూడా బీమా చేయదగినవి అయినప్పటికీ, బీమా సంస్థలు అధిక ప్రీమియంలను వసూలు చేయవచ్చు /లేదా కొన్ని షరతులు పరిమితులు విధించి వాటిని అంగీకరించవచ్చు.

**iv. తిరస్కరింపబడిన రిస్కులు**

కొంతమంది వ్యక్తులు కొన్ని వైద్య లేదా ఇతర పరిస్థితులను కలిగి ఉంటారు. అవి వారిని అనారోగ్యాలకు ఎక్కువగా గురి చేసి, క్లెయిమ్‌లు చేసేలా చేస్తాయి. అటువంటి వ్యక్తులు అనారోగ్యానికి గురవడం వల్ల సాధారణ పూల్‌కి ఇది అసమానమైన భారాన్ని కలిగిస్తుంది. మరో మాటలో చెప్పాలంటే, పూల్‌లోని ఇతరులు అనారోగ్యం బారిన పడే అవకాశం ఎక్కువ లేదా తక్కువ ఉండగా, ఈ వ్యక్తులు అనారోగ్యానికి గురయ్యే అవకాశం చాలా ఎక్కువగా ఉంటుంది, దీని వలన ఎక్కువ ప్రీమియం ధరలకు కూడా వారికి బీమా చేయడం కష్టమవుతుంది. [కొన్నిసార్లు, అటువంటి వ్యక్తులు అనారోగ్యానికి గురయ్యే వారి అధిక సంభావ్యతను వెల్లడి చేయనప్పుడూ, ఇతర సాధారణ వ్యక్తుల వలె వారు బీమా పొందేందుకు ప్రయత్నించినప్పుడు బీమా సంస్థలకు నైతిక ప్రమాదం ఎదురవుతుంది.] చాలా బీమా సంస్థలు అటువంటి రిస్కులను తిరస్కరించి, భవిష్యత్ ఉపయోగం కోసం అటువంటి వ్యక్తుల డేటాబేస్ ని రూపొందించారు.

'డిక్లైన్డ్ రిస్క్'గా ఉండటం అంటే, నిర్దిష్ట బీమా సంస్థ నిర్దిష్ట సమయంలో ఆ రకమైన బీమా ప్రొడక్ట్ ని ఆ వ్యక్తికి లభ్యం చేయకూడదని మాత్రమే అర్థం. అయితే, మరొక బీమా సంస్థ అతనికి/ఆమెకు వేరే ప్రీమియం /లేదా విభిన్న షరతులతో బీమా చేసే అవకాశం ఉంది. తర్వాతి కాలంలో పరిస్థితులు మారినప్పుడు, అదే బీమాదారు అతని/ఆమెను మరొక రకమైన పాలసీ కోసం లేదా అదే పాలసీ కోసం కూడా పరిగణించవచ్చు.

## 3. అండర్‌రైటింగ్ ప్రక్రియ

అండర్‌రైటింగ్ ప్రక్రియ రెండు స్థాయిలలో జరుగుతుంది:

- ✓ ప్రాథమిక లేదా క్షేత్ర స్థాయిలో లేదా
- ✓ అండర్‌రైటింగ్ శాఖ స్థాయిలో

### a) ప్రాథమిక (Primary) అండర్‌రైటింగ్

ప్రాథమిక (ప్రైమరీ) అండర్‌రైటింగ్ (లేదా ఫీల్డ్ లెవల్ అండర్‌రైటింగ్) అనేది బీమా కవరేజీని మంజూరు చేయడానికి దరఖాస్తుదారు అనుకూలంగా ఉన్నారో లేదో నిర్ణయించడానికి ఏజెంట్ లేదా కంపెనీ ప్రతినిధి ద్వారా సమాచారాన్ని సేకరించడం. ఏజెంట్ ఈ **ప్రాథమిక అండర్‌రైటింగ్** అనే కీలక పాత్రను పోషిస్తాడు. కాబోయే క్లయింట్ బీమా చేయదగినవాడా కాదా అని తెలుసుకోవడానికి అతను సరైన స్థానంలో ఉంటాడు.

కొన్ని బీమా కంపెనీల ఏజెంట్లు, ప్రపోజర్ కి సంబంధించి నిర్దిష్ట సమాచారం, అభిప్రాయం సిఫార్సులతో ఒక స్టేట్మెంట్ లేదా రహస్య నివేదికను అందించాల్సి ఉంటుంది.

**మోరల్ హజార్డ్ రిపోర్ట్** అని పిలవబడే ఇలాంటి రకమైన నివేదికను బీమా కంపెనీ అధికారి నుండి కూడా కోరవచ్చు. ఈ నివేదికలు సాధారణంగా ఆరోగ్య బీమా కోసం ప్రతిపాదించబడిన వ్యక్తి వృత్తి, ఆదాయం ఆర్థిక స్థితి, పరపతిని గురించి తెలియజేస్తాయి.

## 4. ఏజెంట్ యొక్క మోస నియంత్రీకరణ (Fraud monitoring role of Agent)

బీమా కోసం రిస్కుని ఎంచుకోవడానికి సంబంధించిన నిర్ణయాలు ప్రపోజల్ ఫారమ్‌లో ప్రపోజర్ వెల్లడించిన వాస్తవాలపై ఆధారపడి ఉంటాయి. ఆఫీస్ లో కూర్చున్న అండర్‌రైటర్ కి ఈ వాస్తవాలు నిజమా లేదా బీమా సంస్థను మోసం చేయాలనే ఉద్దేశ్యంతో మోసపూరితంగానూ, తప్పుగానూ వివరించబడిందా అని తెలుసుకోవడం కష్టం.

ఏజెంట్, **ప్రాథమిక అండర్‌రైటర్ గా** ఇక్కడ ముఖ్యమైన పాత్ర పోషిస్తారు. ఏజెంట్ కి ప్రపోజర్ తో ప్రత్యక్ష వ్యక్తిగత పరిచయాలు ఉన్నందున, సమర్పించిన సమాచారం నిజమా కాదా, ఉద్దేశపూర్వకంగా ఏదైనా వెల్లడి చేయకపోవడం లేదా తప్పుగా సూచించడం జరిగిందా అని తెలుసుకోవడానికి అతను లేదా ఆమె కీలకమైన స్థానంలో ఉంటారు.

### a) అండర్‌రైటింగ్ విభాగం పాత్ర (Role of the Underwriting department)

బీమా సంస్థ కార్యాలయంలోని అండర్‌రైటింగ్ విభాగం అండర్‌రైటింగ్ లో ప్రధాన భాగంగా ఉంటుంది. ఇక్కడ, అటువంటి పనిలో ప్రావీణ్యం ఉన్న నిపుణులు, నిర్దిష్ట ప్రమాదానికి సంబంధించిన పూర్తి డేటానీ, కొంత

జనాభా సంబంధించిన డేటాను కూడా పరిగణనలోకి తీసుకుని విశ్లేషిస్తారు. వారు చివరకు బీమా ప్రపోజల్‌ను ఆమోదించాలా లేదా నిర్ణయించి, నిబంధనలను తగిన ప్రీమియంలను నిర్ణయిస్తారు.

## C. IRDAI **యొక్క** ఇతర ఆరోగ్య బీమా నిబంధనలు **)regulations)**

రెగ్యులేటర్ క్రింద ఇవ్వబడిన విధంగా బీమా చేసిన వారి సహాయం కోసం కొన్ని మార్పులను కూడా తీసుకువచ్చారు.

a. బీమా చేసిన వ్యక్తికి ప్రీమియం కంటే ఎక్కువగా వసూలు చేయబడిన ఏదైనా అండర్‌రైటింగ్ లోడింగ్ ఉంటే దాని గురించి తెలియజేయాలి. అటువంటి లోడింగ్ ల కోసం పాలసీని జారీ చేయడానికి ముందే పాలసీహోల్డర్ నిర్దిష్ట సమ్మతిని పొందాలి.

b. ఒక పాలసీ ఏదైనా తదుపరి దశలో గానీ లేదా దాని రెన్యువల్ సమయంలో గానీ, వృత్తి మార్పు వంటి ఏదైనా అధిక సమాచారం బీమా కంపెనీకి అవసరమైతే, బీమా చేసిన వ్యక్తి పూరించడానికి ప్రామాణిక ఫారమ్‌లను పాలసీ డాక్యుమెంట్‌లో భాగంగా చేసింది..

c. అదే బీమా సంస్థతో సత్వర ప్రవేశం, కొనసాగిస్తున్న రెన్యువల్స్, అనుకూలమైన క్లెయిమ్‌ల అనుభవం మొదలైన మంచి చరిత్ర గల పాలసీదారులకు ప్రతిఫలం ఇవ్వడానికి బీమా సంస్థలు వివిధ పథకాలతో ముందుకు వచ్చాయి, ప్రాస్పెక్టస్, పాలసీ డాక్యుమెంట్‌లో అలాంటి మెకానిజం లేదా ప్రోత్సాహకాలను నేరుగా వెల్లడి చేస్తాయి.

## D. ఆరోగ్య బీమా పోర్టబిలిటీ **)Portability of Health Insurance)**

పోర్టబిలిటీ అంటే, వ్యక్తిగత ఆరోగ్య బీమా పాలసీదారులకు (కుటుంబ కవర్ క్రింద ఉన్న సభ్యులందరితో సహా), ముందుగా ఉన్న షరతులు కాలపరిమితి మినహాయింపుల కోసం పొందిన క్రెడిట్ ని **ఒక బీమా సంస్థ నుండి మరొక బీమా సంస్థకు లేదా ఒక ప్లాన్ నుండి మరొకదానికి బదిలీ చేసే హక్కుగా** IRDAI నిర్వచించింది. అయితే **అది,** మునుపటి పాలసీని ఒకే **బీమా సంస్థ**తో ఎటువంటి విరామం లేకుండా కొనసాగిస్తూ ఉండి ఉండాలి.

పోర్టబిలిటీ అనేది ఒక బీమా చేసిన వ్యక్తి ఒక బీమా సంస్థ నుండి మరొకదానికి అతని/ఆమెతో పాటు కొంత కాలావ్యవధిలో ఆర్జించిన అన్ని బెనిఫిట్స్‌నీ తీసికెళ్లే సదుపాయం. విద్యార్థులు దయచేసి 22 జూలై 2020 నాటి హెల్త్ ఇన్సూరెన్స్ బిజినెస్‌లో ప్రొడక్ట్ ఫైలింగ్ పై IRDAI సమగ్ర మార్గదర్శకాలు చదవవచ్చు. ఇందులో పోర్టబిలిటీతో సహా అనేక ఆచరణలను ప్రామాణీకరించడానికి నిబంధనలు నిర్దేశించబడ్డాయి.

కుటుంబ ఫ్లోటర్ పాలసీలతో సహా సాధారణ బీమా సంస్థలు, ఆరోగ్య బీమా సంస్థలు జారీ చేసే అన్ని వ్యక్తిగత నష్టపరిహార ఆరోగ్య బీమా పాలసీల క్రింద పోర్టబిలిటీ అనుమతించబడాలని IRDAI ఆదేశించింది.

అయితే, రెన్యువల్ సమయంలో మాత్రమే పోర్టింగ్ చేయవచ్చు. వెయిటింగ్ పీరియడ్ క్రెడిట్‌తో బాటు మరియు ప్రీమియం కొత్త పాలసీకి గల ఇతర నిబంధనలను కొత్త బీమా కంపెనీ నిర్ణయిస్తుంది. విధానపరంగా, పాలసీని పోర్ట్ చేయాల్సిన కంపెనీని పేర్కొంటూ, రెన్యువల్‌కు కనీసం 45 రోజుల ముందు బీమా చేసిన వ్యక్తి పాత బీమా సంస్థకు పోర్టింగ్ కోసం అభ్యర్థనను అందించాలి. పాలసీ విరామం లేకుండా రెన్యువల్ చేయబడుతూ ఉండాలి (పోర్టింగ్ ప్రక్రియలో ఉంటే 30 రోజుల గ్రేస్ పీరియడ్ ఉంటుంది). IRDA ఒక వెబ్ ఆధారిత సదుపాయాన్ని సృష్టించింది, ఇది వ్యక్తులకు బీమా కంపెనీలు జారీ చేసే అన్ని ఆరోగ్య బీమా పాలసీల డేటాను నిర్వహించడంతోపాటు, కొత్త బీమా సంస్థ పోర్టింగ్ పాలసీహోల్డర్ ఆరోగ్య బీమా చరిత్రపై డేటాను సజావుగా యాక్సెస్ చేసి వివరాలు పొందేందుకు వీలు కల్పిస్తుంది.

## E. ఆరోగ్య బీమా వలస ) Migration of Health Insurance)

మైగ్రేషన్ అనేది ఆరోగ్య బీమా పాలసీహోల్డర్లకి (కుటుంబ కవర్ క్రింద ఉన్న సభ్యులందరూ మరియు గ్రూప్ హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ సభ్యులతో సహా), ముందుగా ఉన్న పరిస్థితులు, కాలపరిమితి మినహాయింపుల (time bound exclusions) విషయంగా పొందిన క్రెడిట్ కి **అదే బీమా సంస్థతో బదిలీ చేయడానికి హక్కుగా IRDAI నిర్వచించింది.**

22 జులై 2020 నాటి ఆరోగ్య బీమా వ్యాపారంలో ప్రొడక్ట్ ఫైలింగ్‌పై IRDAI సమగ్ర మార్గదర్శకాలు ఆరోగ్య బీమా పాలసీల మైగ్రేషన్‌పై మార్గదర్శకాలను సవరించాయి. నష్టపరిహారం ఆధారిత వ్యక్తిగత ఆరోగ్య బీమా పాలసీ క్రింద కవర్ చేయబడిన ప్రతి వ్యక్తిగత పాలసీదారుడికీ (ఫ్యామిలీ ఫ్లోటర్ పాలసీలోని సభ్యులతో సహా) పాలసీదారు ఉపయోగించే స్పష్టమైన ఎంపిక ఆధారంగా మైగ్రేషన్ ఎంపికను సమకూర్చే హక్కుని ఇది అందిస్తుంది. గ్రూప్ పాలసీల నుండి వ్యక్తిగత పాలసీకి మైగ్రేషన్ అండర్‌రైటింగ్ కి లోబడి ఉంటుంది.

ఒక పాలసీహోల్డర్ అతడు/ ఆమెకి గల ప్రస్తుత పాలసీని మైగ్రేట్ చేయాలని కోరుకుంటే రెన్యువల్ తేదీకి కనీసం 30 రోజుల ముందు, కుటుంబ సభ్యులందరితో పాటు బీమా కంపెనీకి దరఖాస్తు చేసుకోవడానికి అనుమతించబడతారు. అయితే, బీమా సంస్థ 30 రోజుల కంటే తక్కువ పిరియడ్‌ని పరిగణనలోకి తీసుకోవడానికి సిద్ధంగా ఉంటే, బీమా కంపెనీ అలా చేయవచ్చు. బీమా కంపెనీలు మైగ్రేషన్ కోసం ప్రత్యేకంగా ఎటువంటి ఛార్జీలు విధించవు.

## F. బీమా ప్రాథమిక సూత్రాలు )Basic principles (మరియు అండర్‌రైటింగ్ కోసం సాధనాలు )tools)

1. **అండర్‌రైటింగ్‌కు సంబంధించిన ప్రాథమిక సూత్రాలు (Basic principles relevant to underwriting)**

ఏ రకమైన బీమాలోనైనా, అది జీవిత బీమా అయినా లేదా సాధారణ బీమా అయినా, రిస్కుల అంగీకారంతో పాటు పనిచేసే కొన్ని చట్టపరమైన సూత్రాలు ఉన్నాయి. ఆరోగ్య బీమా కూడా ఈ సూత్రాలచే నిర్వహించబడుతుంది, ఏవైనా సూత్రాలను ఉల్లంఘిస్తే బీమా సంస్థ తమ బాధ్యత నుండి తప్పించుకోవాలని నిర్ణయించుకోవచ్చు. (ఈ సూత్రాలు సాధారణ అధ్యాయాలలో చర్చించబడ్డాయి.)

2. ***అండర్‌రైటింగ్ కోసం సాధనాలు* (Tools for underwriting)**

ఇవి అండర్‌రైటర్‌కు సంబంధించిన సమాచార మూలాలు. వీటి ఆధారంగా అంతిమంగా రిస్క్ వర్గీకరణ చేయబడి, ప్రీమియంలు నిర్ణయించబడతాయి. అండర్‌రైటింగ్ కోసం ఈ క్రింది కీలక సాధనాలు ఉన్నాయి:

**a) ప్రపోజల్ ఫారం**

ఈ డాక్యుమెంట్ కాంట్రాక్ట్‌కి ఆధారం, ఇక్కడ ప్రపోజర్ ఆరోగ్యం, వ్యక్తిగత వివరాలకు (అంటే వయస్సు, వృత్తి, ఆకృతి, అలవాట్లు, ఆరోగ్య స్థితి, ఆదాయం, ప్రీమియం చెల్లింపు వివరాలు మొదలైనవి) సంబంధించిన కీలక సమాచారం సేకరించబడుతుంది. బీమా చేసిన వ్యక్తి ఏదైనా ఉల్లంఘన లేదా సమాచారాన్ని దాచడం చేస్తే పాలసీ చెల్లుబాటు నశిస్తుంది. (ఇది సాధారణ అధ్యాయాలలో చర్చించబడింది.)

**b) వయస్సు రుజువు (Age proof)**

బీమా చేసిన వ్యక్తి వయస్సు ఆధారంగా ప్రీమియంలు నిర్ణయించబడతాయి. అందువల్ల నమోదు (ఎన్రోల్మెంట్) సమయంలో వెల్లడించిన వయస్సు, సమర్పించబడిన వయస్సు రుజువు ద్వారా ధృవీకరించబడడం అత్యవసరం.

| ఉదాహరణ |
| --- |

భారతదేశంలో, వయస్సు రుజువుగా పరిగణించబడే అనేక పత్రాలు ఉన్నాయి కానీ అవన్నీ చట్టబద్ధంగా ఆమోదయోగ్యం కాదు. చాలా వరకు చెల్లుబాటు అయ్యే పత్రాలు రెండు విస్తృత వర్గాలుగా విభజించబడ్డాయి. అవి క్రింది విధంగా ఉన్నాయి:

a) ప్రామాణిక వయస్సు రుజువు: వీటిలో కొన్ని పాఠశాల సర్టిఫికేట్, పాస్‌పోర్ట్, నివాస ధృవీకరణ డాక్యుమెంట్, PAN కార్డ్ మొదలైనవి ఉన్నాయి.

b) ప్రామాణికం కాని (Non-standard) వయస్సు రుజువు: వీటిలో రేషన్ కార్డు, ఓటరు ID, పెద్దల డిక్లరేషన్, గ్రామ పంచాయతీ సర్టిఫికేట్ మొదలైనవి ఉన్నాయి.

**ఆర్థిక పత్రాలు (Financial documents)**

ప్రపోజర్ ఆర్థిక స్థితిని తెలుసుకోవడం, ముఖ్యంగా బెనిఫిట్ ప్రొడక్ట్స్‌కు నైతిక ప్రమాదాన్ని తగ్గించడం కోసం అవసరం. అయితే, సాధారణంగా ఆర్థిక పత్రాలు ఈ క్రింది సందర్భాలలో మాత్రమే అడగబడతాయి:

a) వ్యక్తిగత ప్రమాద కవర్లు లేదా

b) అధిక మొత్తం (High sum) అష్యూర్డ్ కవరేజ్ లేదా

c) పేర్కొన్న ఆదాయాన్నీ, వృత్తినీ, కోరిన కవరేజీతో పోలిస్తే, సరిపోకపోతే

**c) వైద్య నివేదికలు (Medical reports)**

వైద్య నివేదికల ఆవశ్యకత బీమా కంపెనీ నిబంధనలపై ఆధారపడి ఉంటుంది, సాధారణంగా బీమా చేసిన వ్యక్తి వయస్సుపై ఆధారపడి ఉంటుంది. కొన్నిసార్లు ఎంచుకున్న కవర్ మొత్తంపై ఆధారపడి ఉంటుంది. ప్రపోజల్ ఫారమ్‌లోని కొన్ని ప్రత్యుత్తరాలు మెడికల్ రిపోర్టులను అడగడానికి దారితీసే కొంత సమాచారాన్ని కూడా కలిగి ఉండవచ్చు.

**d) విక్రయ సిబ్బంది నివేదికలు (Reports of sales personnel)**

సేల్స్ సిబ్బందిని కంపెనీకి అట్టడుగు (grassroots) స్థాయి అండర్‌రైటర్లుగా కూడా చూడవచ్చు, వారి నివేదికలో వారు ఇచ్చిన సమాచారం ఒక ముఖ్యమైన అంశంగా పరిగణించబడుతుంది. అయినప్పటికీ, సేల్స్ సిబ్బందికి వ్యాపారాన్ని మరింత వృద్ధి చేయడానికి తగిన ఇన్సెంటివ్ ఉన్నందున, ఆసక్తి వైరుధ్యాన్ని (conflict of interest) గమనించవలసి ఉంటుంది.

**మీరేం నేర్చుకున్నారు 2**

అండర్‌రైటింగ్‌లో అత్యంత చిత్తశుద్ధి సూత్రాన్ని (principle of utmost good faith) ____________ ద్వారా అనుసరించాల్సిన అవసరం ఉంది.

I. **బీమా కంపెనీ**

II. **బీమా చేసినవారు**

III. **బీమా కంపెనీ, బీమా చేసినవారూ, ఇద్దరూ**

IV. **వైద్య పరీక్షకులు**

---

**మీరేం నేర్చుకున్నారు3**

బీమా చేయదగిన ఆసక్తి (Insurable interest) _____________ని సూచిస్తుంది.

I. బీమా చేయవలసిన ఆస్తిపై ఆ వ్యక్తికి ఆసక్తి

II. ఇప్పటికే బీమా చేయబడిన ఆస్తి

III. ఒకటి కంటే ఎక్కువ కంపెనీలు ఒకే నష్టాన్ని పూడ్చినప్పుడు ప్రతి బీమా సంస్థకీ వచ్చే నష్టం వాటా

IV. బీమా కంపెనీ నుండి తిరిగి రాబట్టగలిగిన నష్టం మొత్తం

---

## G. అండర్‌రైటింగ్ ప్రక్రియ (Underwriting process)

అవసరమైన సమాచారం అందుకున్న తర్వాత, అండర్‌రైటర్ పాలసీ నిబంధనలను నిర్ణయిస్తారు. ఆరోగ్య బీమా వ్యాపారాన్ని అండర్‌రైటింగ్ చేయడం కోసం ఉపయోగించే సాధారణ రూపాలు క్రింది విధంగా ఉన్నాయి:

### 1. మెడికల్ అండర్‌రైటింగ్

మెడికల్ అండర్‌రైటింగ్ అనేది ఆరోగ్య బీమా పాలసీకి దరఖాస్తు చేసే వ్యక్తి ఆరోగ్య స్థితిని గుర్తించేందుకు ప్రపోజర్ నుండి మెడికల్ రిపోర్టులను కోరే ప్రక్రియ. సేకరించిన ఆరోగ్య సమాచారాన్ని బీమా కంపెనీలు కవరేజీని అందించాలో లేదో, ఇస్తే ఏ పరిమితి వరకు, ఏ షరతులు, మినహాయింపులపై అనేది నిర్ధారించడానికి మూల్యాంకనం చేస్తారు. అందువల్ల రిస్క్‌ని అంగీకరించడం లేదా తిరస్కరించడం, మరియు కవర్ నిబంధనలను కూడా నిర్ణయిస్తుంది

**ఉదాహరణ**

రక్తపోటు, అధిక బరువు/ ఊబకాయం పెరిగిన చక్కెర స్థాయిలు వంటి వైద్య పరిస్థితులు గుండె, మూత్రపిండాలు నాడీ వ్యవస్థకు సంబంధించిన వ్యాధులకు భవిష్యత్తులో ఆసుపత్రిలో చేరే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి, రిస్క్ అంచనా వేసేటప్పుడు మెడికల్ అండర్‌రైటింగ్ ఈ పరిస్థితులను జాగ్రత్తగా పరిశీలించాలి.

---

మెడికల్ అండర్‌రైటింగ్ మార్గదర్శకాలకు అనుగుణంగా అతని/ఆమె కుటుంబ వైద్యుడు ప్రపోజర్ ఆరోగ్య స్థితిపై సంతకం చేసిన ప్రకటన కూడా అవసరం కావచ్చు.

45-50 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉండి, మొదటిసారి నమోదు చేసుకున్న వ్యక్తుల ఆరోగ్య ప్రమాద ప్రొఫైల్ ని అంచనా వేయడానికీ, వారి ప్రస్తుత ఆరోగ్య స్థితిపై సమాచారాన్ని పొందేందుకూ సాధారణంగా నిర్దిష్ట రోగనిర్ధారణ పరిశోధనలు చేయవలసి ఉంటుంది. ఇటువంటి పరిశోధనలు ముందుగా ఉన్న ఏవైనా వైద్య పరిస్థితులు లేదా వ్యాధుల గురించిన సూచనను కూడా అందిస్తాయి.

## 2. నాన్-మెడికల్ అండర్‌రైటింగ్

ఆరోగ్య బీమా కోసం దరఖాస్తు చేసుకునే చాలా మంది ప్రపోజర్లకు వైద్య పరీక్ష అవసరం లేదు.

ఒకవేళ, ప్రపోజర్ అన్ని ప్రత్యక్ష వాస్తవాలను పూర్తిగానూ నిజాయితీగానూ వెల్లడి చేసి, వాటిని ఏజెంట్ జాగ్రత్తగా చెక్ చేసినట్లయితే, వైద్య పరీక్షల అవసరం కూడా చాలా తక్కువగా ఉంటుంది.

**ఉదాహరణ**

ఒక వ్యక్తి వైద్య పరీక్షలు, వెయిటింగ్ పీరియడ్లు, ప్రాసెసింగ్ జాప్యాల వంటి సుదీర్ఘ ప్రక్రియ లేకుండా త్వరగా ఆరోగ్య బీమా కవరేజీని తీసుకోవలసి వస్తే, అతను నాన్-మెడికల్ అండర్‌రైటింగ్ పాలసీని ఎంచుకోవచ్చు. నాన్-మెడికల్ అండర్‌రైటింగ్ పాలసీలో, ప్రీమియం రేట్లు, సమ్ అష్యూర్డ్ సాధారణంగా వయస్సు, లింగం, స్మోకింగ్ క్లాస్, ఆకృతి మొదలైన వాటి ఆధారంగా కొన్ని ఆరోగ్య ప్రశ్నలకు సమాధానాల ఆధారంగా నిర్ణయించబడతాయి. ప్రక్రియ వేగంగా ఉంటుంది కానీ ప్రీమియంలు సాపేక్షంగా ఎక్కువగా ఉండవచ్చు.

## 3. న్యూమరికల్ రేటింగ్ పద్ధతి) Numerical rating method)

ఇది అండర్‌రైటింగ్‌లో వాడబడే ప్రక్రియ. ఇందులో రిస్క్‌లో ప్రతి అంశంపై సంఖ్యాపరమైన లేదా శాతపరమైన అంచనాలు చేయబడతాయి.

వయస్సు, లింగం, జాతి, వృత్తి, నివాసం, పర్యావరణం, ఆకృతి, అలవాట్లు, కుటుంబం వ్యక్తిగత చరిత్ర వంటి అంశాలు పరిశీలించబడతాయి, ముందుగా నిర్ణయించిన ప్రమాణాల ఆధారంగా సంఖ్యాపరంగా స్కోర్ చేయబడతాయి.

**4. అండర్‌రైటింగ్ నిర్ణయాలు**

స్వీకరించిన సమాచారాన్ని జాగ్రత్తగా అంచనా వేసి, తగిన రిస్క్ కేటగిరీలుగా వర్గీకరించినప్పుడు అండర్‌రైటింగ్ ప్రక్రియ పూర్తవుతుంది. పై సాధనాలు మరియు తన తీర్పు ఆధారంగా, అండర్‌రైటర్ రిస్కుని క్రింది వర్గాలుగా వర్గీకరిస్తాడు:

a) ప్రామాణిక ధరల వద్ద రిస్కుని అంగీకరించడం

b) అదనపు ప్రీమియం (లోడింగ్) వద్ద రిస్కుని అంగీకరించడం, అది కొన్నిసార్లు అన్ని కంపెనీలలోనూ ఆచరణయోగ్యంగా ఉండకపోవచ్చు

c) కవర్ ని నిర్ణీత పిరియడ్/టర్మ్ కి వాయిదా వేయడం

d) కవర్ ని తిరస్కరించడం

e) కౌంటర్ ఆఫర్ (కవర్ లో కొంత భాగాన్ని పరిమితం చేయడం లేదా తిరస్కరించడం)

f) అధిక మినహాయింపు లేదా కో-పేమెంట్ విధించడం

g) పాలసీ క్రింద శాశ్వత మినహాయింపు (లు) (permanent exclusion) విధించడం

ఏదైనా అనారోగ్యం శాశ్వతంగా మినహాయించబడినట్లయితే, అది పాలసీ సర్టిఫికెట్ లో ఎండార్స్ చేయబడుతుంది. ఇది ప్రామాణిక పాలసీ మినహాయింపు కాకుండా అదనపు మినహాయింపు అవుతుంది, ఒప్పందంలో భాగంగా ఉంటుంది.

**5. సాధారణ లేదా ప్రామాణిక మినహాయింపుల ఉపయోగం)** Use of general or standard exclusions)

మెజారిటీ పాలసీలు తమ సభ్యులందరికీ వర్తించే మినహాయింపులను విధిస్తాయి. వీటిని ప్రామాణిక మినహాయింపులు (standard exclusions) గా పిలుస్తారు లేదా కొన్నిసార్లు సాధారణ మినహాయింపులుగా సూచిస్తారు. ప్రామాణిక మినహాయింపుల అమలు ద్వారా బీమా సంస్థలు తమ ఎక్స్పోజర్ ని పరిమితం చేస్తాయి. ఇవి మునుపటి అధ్యాయంలో చర్చించబడ్డాయి.

### 6. జోన్ వారీగా ప్రీమియం

సాధారణంగా, ప్రీమియం బీమా చేయబడిన వ్యక్తి వయస్సు, ఎంచుకున్న సమ్ అష్యూర్డ్‌పై ఆధారపడి ఉంటుంది. క్లెయిమ్‌ల ఖర్చు అధికంగా ఉన్న నిర్దిష్ట జోన్లలో ప్రీమియం డిఫరెన్షియల్ ప్రవేశపెట్టబడింది ఉదా. ఢిల్లీ, ముంబైలు. కొన్ని బీమా సంస్థల కొన్ని ప్రొడక్ట్స్‌కు అత్యధిక ప్రీమియం జోన్‌లో భాగంగా ఉన్నాయి. ఉదాహరణకు, 55-65 సంవత్సరాల వయస్సు గల వ్యక్తుల వ్యక్తిగత పాలసీ, అదే వయస్సు బ్రాకెట్లో ఉన్న ఒకే రకమైన పాలసీ ఇండోర్ లేదా జమ్మూ వంటి నగరంలో కంటే మెట్రోలలోనూ, 'ఎ క్లాస్' నగరాల్లోనూ ఎక్కువగా రేట్ చేయబడుతుంది.

| మీరేం నేర్చుకున్నారు 4 |
|---|

మెడికల్ అండర్‌రైటింగ్ గురించిన ఈ క్రింది స్టేట్మెంట్లలో ఏది తప్పు?

I. మెడికల్ రిపోర్టుల్ని సేకరించడం, వాటిని అంచనా వేయవలసి రావడం అధిక ధర (high cost) కు దారితీస్తుంది.

II. ఆరోగ్య బీమా కోసం మెడికల్ అండర్‌రైటింగ్‌లో ప్రస్తుత ఆరోగ్య స్థితి, వయస్సు ప్రధాన అంశాలు.

III. ప్రపోజర్లు వారి ఆరోగ్య ప్రమాద ప్రొఫైల్ ని అంచనా వేయడానికి వైద్య రోగలక్షణ పరిశోధనలు చేయించుకోవాలి.

IV. ప్రమాదం ప్రతి అంశం శాతపరంగా అంచనా వేయబడుతుంది.

## H. గ్రూప్ స్థాయిలో ఆరోగ్య బీమా) Health Insurance at Group Level)

ఆరోగ్య బీమా కోసం ఒక గ్రూప్‌ని అంగీకరించేటప్పుడు, బీమా కంపెనీలు గ్రూప్‌లో తరచుగా తీవ్రమైన ఆరోగ్య సమస్యలను కలిగి ఉండే కొంతమంది సభ్యుల ఉనికిని పరిగణనలోకి తీసుకుంటాయి.

### 1. గ్రూప్ హెల్త్ ఇన్సూరెన్స్

గ్రూప్ హెల్త్ ఇన్సూరెన్స్ అండర్‌రైటింగ్ అనేది, బీమా సంస్థ అండర్‌రైటింగ్ మార్గదర్శకాల పరిధిలోకి వస్తుందో లేదో అంచనా వేయడానికీ, మరియు బీమా రెగ్యులేటర్ల గ్రూప్ ఇన్సూరెన్స్ కోసం నిర్దేశింపబడిన మార్గదర్శకాల పరిధిలోకి వస్తుందా అనే విషయంగా గ్రూప్ లక్షణాలను విశ్లేషించడం అవసరం.

గ్రూప్ హెల్త్ ఇన్సూరెన్స్ కోసం స్టాండర్డ్ అండర్‌రైటింగ్ ప్రక్రియకు, ప్రతిపాదిత గ్రూప్‌ని ఈ క్రింది అంశాలపై మూల్యాంకనం చేయడం అవసరం:

a) గ్రూప్ రకం

b) గ్రూప్ పరిమాణం

c) పరిశ్రమ రకం

d) కవరేజ్ కోసం అర్హులైన వ్యక్తులు

e) మొత్తం గ్రూప్ కవర్ చేయబడిందా లేదా సభ్యులు కొందరు చేరకుండా ఉండేందుకు (opt out) ఎంపిక ఉందా?

f) కవరేజ్ స్థాయి - అందరికీ ఏకరీతిగా ఉండాలా లేదా భిన్నంగా ఉండాలా

g) లింగం, వయస్సు, ఒకే చోట లేదా వేర్వేరు ప్రదేశాల్లో ఉండడం, వంటి సమూహ లక్షణాలు గ్రూప్ సభ్యుల ఆదాయ స్థాయిలు, ఉద్యోగి టర్నోవర్ రేటు, గ్రూప్ హోల్డర్ ప్రీమియం చెల్లిస్తున్నాడా లేదా సభ్యుల ద్వారా ప్రీమియం చెల్లింపులో పాల్గొనాల్సిన అవసరం ఉన్నదా?

h) వేర్వేరు ప్రదేశాల్లో విస్తరించి ఉన్నట్లయితే, భౌగోళిక ప్రాంతాల వారీగా ఆరోగ్య సంరక్షణ ఖర్చులలో వ్యత్యాసం

i) గ్రూప్ ఇన్సూరెన్స్ నిర్వహణ కోసం గ్రూప్ హోల్డర్ ప్రాధాన్యత థర్డ్ పార్టీ అడ్మినిస్ట్రేటర్ (అతని ఎంపిక లేదా బీమా సంస్థ ద్వారా ఎంపిక చేయబడినది)

j) ప్రతిపాదిత గ్రూప్ గత క్లెయిమ్‌ల చరిత్ర

**ఉదాహరణ**

గనులు లేదా కర్మాగారాల్లో పనిచేసే సభ్యుల గ్రూప్, ఎయిర్ కండిషన్డ్ కార్యాలయాల్లో పనిచేసే సభ్యుల గ్రూప్ కంటే ఎక్కువ ఆరోగ్య ప్రమాదంలో ఉంటుంది. మరియు వ్యాధుల స్వభావం (తద్వారా క్లెయిమ్‌లు) కూడా రెండు గ్రూపులకు చాలా భిన్నంగా ఉండే అవకాశం ఉంది. అందువల్ల, బీమా సంస్థ రెండు సందర్భాల్లోనూ గ్రూప్ హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీకి తగిన ధరను భిన్నంగా నిర్ణయిస్తుంది.

అదేవిధంగా ఐటీ కంపెనీల వంటి అధిక టర్నోవర్ ఉన్న గ్రూపుల విషయంలో ప్రతికూల (adverse) ఎంపికను నివారించడానికి, బీమాకు అర్హత పొందే ముందు ఉద్యోగులు తమ ప్రొబేషనరీ పీరియడ్ ని పూర్తి చేయాలని బీమా సంస్థలు ముందు జాగ్రత్త ప్రమాణాల్ని (precautionary criteria) ప్రవేశపెట్టవచ్చు.

2. ***యజమాని-ఉద్యోగి గ్రూప్‌లు కాకుండా అండర్‌రైటింగ్)*** Underwriting other than employer- employee groups)

యజమాని-ఉద్యోగి (Employer-employee) గ్రూప్‌లు సాంప్రదాయకంగా గ్రూప్ ఆరోగ్య బీమాను తీసుకునే అత్యంత సాధారణ గ్రూప్‌లు. గ్రూప్‌ని అండర్‌రైటింగ్ చేసే సమయంలో గ్రూప్ కంపోజిషన్ లక్షణం ముఖ్యమైనది.

ఉద్యోగేతర ఉద్యోగుల సమూహాలకు కూడా ఆరోగ్య బీమా అందించబడుతుంది. IRDAI వివిధ గ్రూప్‌లతో వ్యవహరించడంలో బీమా కంపెనీలు అనుసరించాల్సిన విధానాన్ని నియంత్రించే ఉద్దేశ్యంతో గ్రూప్ ఇన్సూరెన్స్ మార్గదర్శకాలను జారీ చేసింది. అటువంటి నాన్-ఎంప్లాయర్ గ్రూప్‌లలో ఇవి ఉన్నాయి:

a) యజమానుల సంక్షేమ సంఘాలు (Employer welfare associations)

b) నిర్దిష్ట కంపెనీ జారీ చేసిన క్రెడిట్ కార్డులను కలిగి ఉన్నవారు

c) ఒక నిర్దిష్ట వ్యాపారంలో బీమాని యాడ్-ఆన్ బెనిఫిట్‌గా పొందే కస్టమర్లు

d) బ్యాంక్ రుణగ్రహీతలు ప్రొఫెషనల్ అసోసియేషన్లు లేదా సొసైటీలు

## I. ఓవర్సీస్ ట్రావెల్ ఇన్సూరెన్స్ అండర్‌రైటింగ్

ఓవర్సీస్ ట్రావెల్ ఇన్సూరెన్స్ పాలసీల క్రింద ప్రధాన కవర్ హెల్త్ కవర్ అయినందున, అండర్‌రైటింగ్ సాధారణంగా ఆరోగ్య బీమా పద్ధతిని అనుసరిస్తుంది.

తమ తమ కంపెనీ మార్గదర్శకాల ప్రకారం ప్రీమియం రేటింగ్ మరియు అంగీకారం ఉంటుంది కానీ కొన్ని ముఖ్యమైన పరిగణనలు (considerations)క్రింద ఇవ్వబడ్డాయి:

1. ప్రీమియం రేటు ప్రపోజర్ వయస్సు మరియు విదేశీ ప్రయాణ పిరియడ్‌పై ఆధారపడి ఉంటుంది.
2. విదేశాల్లో వైద్య చికిత్స ఖరీదైనది కాబట్టి, దేశీయ ఆరోగ్య బీమా పాలసీలతో పోలిస్తే ప్రీమియం రేట్లు సాధారణంగా చాలా ఎక్కువగా ఉంటాయి.
3. విదేశాలలో కూడా, USA మరియు కెనడాలకు ప్రీమియం అత్యధికం.
4. విదేశాల్లో వైద్య చికిత్స తీసుకోవడానికి ప్రపోజర్ పాలసీని దుర్వినియోగం అవకాశాన్ని నియంత్రించే జాగ్రత్త తీసుకోవాలి, అందువల్ల ముందుగా ఉన్న ఏదైనా వ్యాధి ఉనికిని ప్రపోజల్ స్టేజిలో జాగ్రత్తగా పరిశీలించాలి.

## J. వ్యక్తిగత ప్రమాద )Personal Accidentబీమా అండర్‌రైటింగ (్

వ్యక్తిగత ప్రమాద పాలసీల కోసం అండర్‌రైటింగ్ పరిశీలనలు క్రింద చర్చించబడ్డాయి:

**రేటింగ్**

వ్యక్తిగత ప్రమాద బీమాలో, బీమా చేసిన వ్యక్తి చేసే వృత్తి పరిగణించబడే ప్రధాన అంశం. వృత్తి లేదా వృత్తికి సంబంధించిన నష్టాలు చేసే పని స్వభావానికి అనుగుణంగా మారుతూ ఉంటాయి. ఉదాహరణకు, భవనం నిర్మించబడుతున్న స్థలంలో పనిచేసే సివిల్ ఇంజనీర్ కంటే ఆఫీసులో పని చేసే మేనేజర్ తన పనిలో తక్కువ ప్రమాదానికి గురవుతాడు. రేటును నిర్ణయించడానికి, వృత్తులు గ్రూప్‌లుగా వర్గీకరించబడతాయి, ప్రతి గ్రూప్ కొంచెం ఎక్కువ లేదా తక్కువతో ఒకే విధమైన రిస్క్ ఎక్స్‌పోజర్‌ని ప్రతిబింబిస్తుంది.

**రిస్కు వర్గీకరణ**

వృత్తి ఆధారంగా, బీమా చేయబడిన వ్యక్తికి సంబంధించిన నష్టాలను మూడు గ్రూపులుగా వర్గీకరించవచ్చు:

- **రిస్క్ గ్రూప్ I**

అకౌంటెంట్లు, వైద్యులు, న్యాయవాదులు, ఆర్కిటెక్టులు, పరిపాలనా విధుల్లో నిమగ్నమైన వ్యక్తులు, ప్రధానంగా ఇలాంటి వృత్తులలో నిమగ్నమై ఉన్న వ్యక్తులు.

- **రిస్క్ గ్రూప్ II**

బిల్డర్లు, కాంట్రాక్టర్లు, ఇంజనీర్లు, ఇలాంటి రిస్కులు వృత్తిలో సూపరింటెండింగ్ విధుల్లో పనిచేసే వ్యక్తులు. (గ్రూప్ III క్రిందకు వచ్చేవారు తప్ప) మాన్యువల్ లేబర్, శారీరిక శ్రమ చేసే వ్యక్తులందరూ

- **రిస్క్ గ్రూప్ III**

భూగర్భ గనులలో పనిచేసే వ్యక్తులు లేదా చక్రాలపై రేసింగ్ వంటి కార్యకలాపాలలో నిమగ్నమై ఉన్న వ్యక్తులు మరియు ఇలాంటి ఇతర ప్రమాదకర వృత్తులు/ కార్యకలాపాలలో నిమగ్నమై ఉన్న వ్యక్తులు.

ఈ రిస్కు గ్రూప్ లను వరుసగా 'నార్మల్', 'మీడియం', 'హై' అని కూడా పిలుస్తారు.

**వయో పరిమితులు (Age Limits)**

పని చేసే జనాభాకు (యజమాని, ఉద్యోగి) సాధారణ వయో పరిమితులు 18-70. అయితే విద్యార్థులకు కనీస వయస్సు 5 సంవత్సరాలు కూడా ఉండవచ్చు.

కవర్ చేయడానికి రెన్యువల్ చేయడానికి కనీస గరిష్ట వయస్సు ఒక కంపెనీ నుంచి మరో కంపెనీకి మారుతూ ఉంటుంది.

**ఫ్యామిలీ ప్యాకేజీ కవర్**

వ్యక్తిగత ప్రమాద పాలసీలో కుటుంబ ప్యాకేజీ కవర్ కూడా ఉంది, ఇందులో పిల్లలు, సంపాదనలేని జీవిత భాగస్వామి మాత్రం మరణం, శాశ్వత వైకల్యం (మొత్తం లేదా పాక్షిక) కోసం మాత్రమే కవర్ చేయబడతారు.

**గ్రూప్ పాలసీలలో ప్రీమియం తగ్గింపు**

బీమా చేయబడిన సమూహం నిర్దిష్ట సంఖ్య ఉదా.100 కి మించి ఉంటే, ప్రీమియంలో గ్రూప్ డిస్కౌంట్ అనుమతించబడుతుంది, అయితే సంఖ్య తక్కువగా ఉన్నప్పుడు, ఉదా.25 మంది ఉంటే ఎటువంటి తగ్గింపు లేకుండా గ్రూప్ పాలసీ జారీ చేయబడుతుంది.

